# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 104 | ఆదివారం 13-04 -2025 | పేజీలు : 12 | వెల-6




# వైసీపీకి షాక్...

## నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసం



**నిడదవోలు మున్సిపాలిటీలో మొత్తం 28 మంది కౌన్సిలర్లు**

**వైసీపీకి 27 మంది కౌన్సిలర్లు**

**జనసేనలో చేరిన 14 మంది వైసీపీ కౌన్సిలర్లు**

ఏపీలో ఇప్పటికే పలు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు వైసీపీ చేజారాయి. తాజాగా ఆ పార్టీకి మరో షాక్ తగిలింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీని జనసేన కైవసం చేసుకుంది. నిడదవోలు మున్సిపాలిటీలో మొత్తం 28 మంది కౌన్సిలర్లు ఉండగా... వీరిలో 27 మంది వైసీపీ, ఒక టీడీపీ కౌన్సిలర్ ఉండేవారు. వైసీపీకి చెందిన కౌన్సిలర్లలో 14 మంది జనసేనలో చేరారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమయింది. నిడదవోలు మున్సిపాలిటీ కూడా చేజారి పోవడంతో వైసీపీ శ్రేణులు డీలా పడిపోయాయి.




## సిద్ధార్థలో శంకర్‌దాదాలు

2లో

**మెడికల్ కాలేజీలో మాస్ కాపీయింగ్.. సప్లిమెంటరీ పరీక్షల్లో ఇతర ప్రైవేటు కాలేజీ విద్యార్థులకు స్లిప్‌లు**

**అంతా బడా వ్యక్తుల పిల్లలే.. ఎగ్జామినేషన్ సిబ్బంది సహకారం.. ఇన్విజిలేటర్ల చేతివాటం**

**సబ్జెక్టును బట్టి రేట్లు.. ఎంబీబీఎస్ విద్యార్థుల నుంచి లక్షలు వసూలు.. పారా మెడికల్, నర్సింగ్ వారి నుంచి ఒక్కో పరీక్షకు 1000.. పరీక్ష రాసిన తర్వాత జవాబుపత్రాలూ మార్పిడి**

**ఆరోగ్య శాఖ అధికారులకు పలు ఫిర్యాదులు.. తాజా తనిఖీల్లో పట్టుబడిన ఐదుగురు విద్యార్థులు**

ఎంతో ఘన చరిత్ర ఉన్న విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీని ఇప్పుడు కొందరు అధికారులు, ఇతర ప్రైవేట్ మెడికల్ కాలేజీల విద్యార్థులు కలసి కాపీయింగ్‌కు కేరాఫ్ అడ్రసగా మార్చేశారు. విద్యార్థుల నుంచి డబ్బులు తీసుకుని సప్లమెంటరీ పరీక్షల్లో కాపీ కొట్టేందుకు ఎగ్జామినేషన్ విభాగం సిబ్బంది కొందరు సహకరిస్తున్నారు. ఎంబీబీఎస్, నర్సింగ్, పారా మెడికల్ కోర్సులు.. ఏవైనా ఇక్కడ కాపీ మాత్రం కామన్ అయిపోయింది. దీంతో కొందరు ఎంబీబీఎస్ విద్యార్థులు సిద్ధార్థ కాలేజీలోనే సప్లిమెంటరీ రాసేందుకు ఆప్షన్ పెట్టుకుంటున్నారు. రెగ్యులర్ పరీక్షల్లో పాస్ కాలేక... ఒకే పరీక్షను నాలుగైదు సార్లు రాస్తున్నవారు ఇటు మొగ్గు చూపుతున్నారు. స్థాయి, పరపతి, డబ్బు ఉన్న వారి పిల్లలు... సిద్ధార్థనే పరీక్ష కేంద్రంగా ఎంచుకుంటున్నారు. దీనిపై కొంతకాలం కిందటే ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు, వర్సిటీ అధికారులకు

# దేవినేని ఉమా కుమారుడి నిశ్చితార్థానికి హాజరైన సీఎం చంద్రబాబు



టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా కుమారుడు నిహార్, నర్మద నిశ్చితార్థ వేడుక ఇవాళ విజయవాడలో ఘనంగా జరిగింది. నగరంలోని ఏ-కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ శుభకార్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. కాబోయే దంపతులకు ఆయన పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ నిశ్చితార్థ వేడుకకు టీడీపీ నేతలు భారీగా తరలివచ్చారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు సత్తా చాటాయి: సీఎం చంద్రబాబు

**నేడు ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్**

**ఫస్టియర్ లో 70 శాతం ఉత్తీర్ణత**

**సెకండియర్ లో 83 శాతం ఉత్తీర?త**

**ప్రభుత్వ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్న సీఎం చంద్రబాబు**



ఏపీలో ఇవాళ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎంతో నిరాడంబరంగా, చెప్పిన సమయానికే ఇంటర్ ఫలితాలను వెలువరించారు. ఫస్టియర్ విద్యార్థుల్లో 70 శాతం ఉత్తీర?త నమోదు కాగా, సెకండియర్ విద్యార్థుల్లో 83 శాతం ఉత్తీర?త నమోదైంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈసారి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటర్ ఉత్తీరు?లందరికీ హార్దిక శుభాభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఉత్తీర?త శాతం పెరిగింది.

# కొమ్మా రెమ్మా కన్నీరు..



**గుండెపోటుతో వనజీవి రామయ్య కన్నుమూత**

**కోటికిపైగా మొక్కలు నాటి దేశ విదేశాల్లో ఖ్యాతి**

2లో

# అది రోడ్డు ప్రమాదమే

**పాస్టర్ ప్రవీణ్ మృతిపై పోలీసుల స్పష్టీకరణ**

**ప్రమాద సమయంలో పనిచేయని బుల్లెట్ హెడ్‌లైట్..**

**హైవే పక్కన కంకరపైకి వెళ్లడంతో స్కిడ్ అయిన బైకు**

**ఆయనపై పడిన బుల్లెట్**

**ఏ వాహనమూ ఢీ కొట్టలేదు**

**100 మందిని విచారించాం**

**400 సీసీ ఫుటేజీల పరిశీలన**

**దర్యాప్తుపై ప్రవీణ్ కుటుంబ సభ్యులకు నమ్మకం**

**ఏలూరు ఐజీ అశోక్ వెల్లడి**



2లో

పాస్టర్ ప్రవీణ్ మ ృతికి రోడ్డు ప్రమాదమే కారణమని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రమాద సమయంలో ఆయన వెళ్తున్న బుల్లెట్ హెడ్‌లైట్ పనిచేయలేదని, గంటకు 70 కిలోమీటర్ల వేగంతో పోతున్నారని అంచనా వేశామని తెలిపారు. రాజమహేంద్రవరం సమీపంలో హైవే పక్కన కంకరపైకి బండి వేగంగా వెళ్లడంతో స్కిడ్ అయి అర్ధ చంద్రాకారంలో రోడ్డు కిందకు జారి వర్షపు నీటి డ్రెయిన్‌లో పడిపోయారని ఫోరెన్సిక్ ల్యాబ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారని వెల్లడించారు. అక్కడున్న రాయి ప్రవీణ్ ముఖానికి బలంగా తగలడంతో గాయమైందని, కిందకు పడిపోయిన క్రమంలో ఆయనపై బుల్లెట్ పడిందని నివేదిక ఇచ్చారని తెలిపారు.

# సిద్ధార్థలో శంకర్‌దాదాలు

అనుమానం వచ్చింది. ఇటీవల వీడియో కానారేన్స్‌లో కూడా ఈ విషయంపై మాట్లాడారు. 'మీ కాలేజీలో ఏదో జరుగుతోంది.. పెద్ద పెద్దవాళ్ల పిల్లలు మొత్తం సప్లమెంటరీ పరీక్షలకు మీ కాలేజీనే ఆప్షన్ పెట్టుకుంటున్నారు. జాగ్రత్తగా ఉండండి' అని హెచ్చరించారు.

**ఎగ్జామినేషన్ వింగ్‌లో స్కెచ్** సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ఎగ్జామినేషన్ విభాగంలో కాపీయింగ్‌కు సంబంధించిన మొత్తం స్కెచ్ వేస్తారు. కాపీ కొట్టేందుకు ఎంబీబీఎస్ విద్యార్థులకు ఒక రేటు, నర్సింగ్ విద్యార్థులకు మరో రేటు, పారా మెడికల్ విద్యార్థులకు ఇంకో రేటు ఫిక్స్ చేస్తారు. ఎంబీబీఎస్ విద్యార్థుల నుంచి రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకూ వసూలు చేస్తారు. అది కూడా సబ్జెక్టును బట్టి రేటు నిర?యిస్తారు. నర్సింగ్, పారామెడికల్ విద్యార్థులైతే ఒక్కొక్కరి నుంచి పరీక్షకు వెయ్యి రూపాయలు వసూలు చేస్తారు. నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులకు స్పెషల్ ఆఫర్ కూడా ఉంటుంది. విద్యార్థులు ఎగ్జామ్ హాల్‌లో సరిగ్గా రాయలేకపోతే, పరీక్ష పూర్తయిన తర్వాత రెండో రోజు లేదా మూడో రోజు వారి జవాబు పత్రాలను బయటకు తీసేసి పేపర్లు మార్చే అవకాశాన్ని కూడా ఎగ్జామినేషన్ విభాగం సిబ్బంది కల్పిస్తారు. ఎగ్జామినేషన్ విభాగంలో సిబ్బందిని ప్రతి ఏటా లేదా రెండేళ్లకు ఒకసారి మార్చాలి. కానీ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ఎగ్జామినేషన్ విభాగం సిబ్బంది ఏళ్ల తరబడి పాతుకుపోయారు.

**కాపీయింగ్ ఇలా..** ఎంబీబీఎస్ విద్యార్థులు కాపీ కొట్టడం అంత ఈజీ కాదు. పరీక్షా కేంద్రాల్లో జామర్లు, సీసీ కెమెరాలు ఉంటాయి. సెల్ ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురాకుండా, తీసుకువచ్చినా సిగ్నల్స్ రాకుండా జామర్లు ఏర్పాటు చేస్తారు. అయితే సిద్ధార్థ మెడికల్ కాలేజీలో సీసీ కెమెరాలు, జామర్ల కళ్లుగప్పి మరీ కాపీ కొట్టిస్తారు. వర్సిటీ నుంచి ఆన్‌లైన్‌లో పేపర్ వచ్చినప్పటి నుంచే వ్యవహారం ప్రారంభమవుతుంది. వర్సిటీ అధికారులు ఏ పేపర్ ఓపెన్ చేయాలన్నా ప్రిన్సిపాల్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తారు. లాగిన్ ఐడీ, పిన్ కూడా ఇచ్చి, పేపర్ డౌన్‌లోడ్ చేసుకునే ఆప్షన్ ఇస్తారు. పరీక్షకు గంట ముందు ఇదంతా జరుగుతుంది. ఈ గంటలోనే సిద్ధార్థలో ఎగ్జామినేషన్ విభాగం సిబ్బంది కాపీ కొట్టేందుకు అవసరమైన స్లిప్పులు సిద్ధం చేస్తారు. వాటిని బాత్ రూమ్‌ల్లో సిద్ధంగా ఉంచుతారు. వీరితో బేరం కుదుర్చున్న విద్యార్థులకు పరీక్ష ప్రారంభమైన 45 నిమిషాల తర్వాత స్లిప్‌లు అందజేస్తారు. ఇన్విజిలేటర్లు, స్క్వాడ్‌ను మేనేజ్ చేస్తారు. కొన్నేళ్లుగా ఒక ప్లాన్ ప్రకారం ఇది జరుగుతోంది. తాజాగా బుధవారం జరిగిన పరీక్షా సమయంలో కేంద్రాల్లో ఉన్న సీసీ కెమెరాల దిశమార్చినట్టు వర్సిటీ అధికారులు గుర్తించారు.

**రట్టవుతున్న గుట్టు...** బుధవారం ఎంబీబీఎస్ చివరి ఏడాది జనరల్ మెడిసిన్, ఎంబీబీఎస్ రెండో ఏడాది ఫార్మకాలజీ సప్లమెంటరీ పరీక్షలు దాదాపు 90 మంది రాశారు. అందులో ఎక్కువ మంది బిగ్ షాట్స్ పిల్లలు ఉన్నారు. దాదాపు 15 మంది విద్యార్థులు కాపీయింగ్ చేసుకునేందుకు ఏర్పాట్లు జరిగినట్లు ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందింది. ఈ విషయాన్ని హెల్త్ వర్సిటీ అధికారులకు తెలియజేసి, పరీక్ష ప్రారంభమైన 30 నిమిషాల తర్వాత ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. దీంతో హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆ 15 మందిలో ముగ్గురు పిల్లలు కాపీ కొడుతూ పట్టుబడగా, మిగిలిన విద్యార్థులు అలర్ట్ అయ్యారు. పట్టుబడిన ముగ్గురిలో ఇద్దరు మంగళగిరిలోని ప్రముఖ మెడికల్ కాలేజీ విద్యార్థులు. మరొకరు ఇబ్రహీంపట్నంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థి. విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్, ఇతర వైద్య సిబ్బంది, ఎగ్జామినేషన్ విభాగం ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని అధికారులు భావించారు. కానీ శుక్రవారం బదిలీలతో సరిపెట్టారు. శనివారం సిద్ధార్థ కాలేజీలో జరిగిన ఎంబీబీఎస్ సప్లమెంటరీ పరీక్షల్లో కూడా ఇద్దరు విద్యార్థులు కాపీయింగ్ చేస్తూ దొరికారు. వీరిద్దరిని ఓ గదిలో కూర్చోబెట్టి పరీక్షలు రాయిస్తున్నట్టు సమాచారం. ఇద్దరు విద్యార్థులను డీ బార్ చేశారు.

**ఇన్విజిలేటర్లూ వాళ్లే...** ఇన్విజిలేటర్ల ఎంపికలో సిద్ధార్థ మెడికల్ కాలేజీ ఎగ్జామినేషన్ విభాగం సిబ్బంది హెల్త్ వర్సిటీ ఉద్యోగులను మేనేజ్ చేస్తారు. ఇన్విజిలేటర్లుగా తమతో కుమ్మక్కైయిన వైద్యులను నియమించుకుంటారు. కొన్ని పరీక్షలకు అర్హత లేని వారిని కూడా నియమిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. నర్సింగ్ పరీక్షల సమయంలో ఇన్విజిలేషన్ కోసం స్టాఫ్ నర్సులు పోటీపడతారు. కాపీ కొట్టేందుకు అవకాశం కల్పించడం వల్ల కొంత మొత్తం ఇస్తారని ఆశించడమే కారణం. పారా మెడికల్ కోర్సులకు సంబంధించిన పరీక్షలకు సంబంధించి కూడా ఇదే పరిస్థితి. సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ఏం జరుగుతోందన్న దానిపై ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా విచారణ చేయాల్సి అవసరం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు సత్తా చాటాయి: సీఎం చంద్రబాబు

ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు ఫస్టియర్ లో 47 శాతం, సెకండియర్ లో 69 శాతం ఉత్తీర?త సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఫస్టియర్ లో 11 శాతం, సెకండియర్ లో 9 శాతం పెరుగుదల నమోదైంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, కేంద్రీక ృత మూల్యాంకనం, పర్యవేక్షణ, నూతన సమయపాలన, 100 రోజుల సక్సెస్ కార్యక్రమం, తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, సంరక్షకుల వ్యవస్థ... ఇలా విద్యా రంగంలో మేము ప్రవేశపెట్టిన సంస్కరణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయి" అని చంద్రబాబు వివరించారు.

# ఖమ్మం వాసికి మారుతి స్విఫ్ట్ కారు



'ఆంధ్రజ్యోతి' కార్ అండ్ బైక్ రేస్ మెగా డ్రాలో ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రామాపురం గ్రామానికి చెందిన గుడిపూడి శ్రీనివాసరావు మారుతి స్విఫ్ట్ కారును సొంతం చేసుకున్నారు. ఆంధ్రజ్యోతి 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని 'ఆంధ్రజ్యోతి' ప్రధాన కార్యాలయంలో జరిగిన 'ఆంధ్రజ్యోతి' కార్ అండ్ బైక్ రేస్ మెగా డ్రా కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఎండీ వేమూరి రాధాక ృష? పాల్గొన్నారు. ఈ సందఠరేగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన లక్షకుపైగా కూపన్ల నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి డ్రా తీశారు. అనంతరం విజేతకు ఫోన్ చేశారు. పుట్టెడు వడ్ల లాగా కుప్పపోసిన లక్షల కూపన్లలో మీరు విజేతగా నిలవడం అద ృష్టమంటూ గుడిపూడి శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. ఈ సందఠరేగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లోని పాఠకులకు ఏటా లక్కీ డ్రా నిర్వహిస్తూ బహుమతులు అందజేస్తూ ఏబీఎన్-ఆంధ్రజ్యోతి అందరికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ తరహా బహుమతులు అందజేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న ఏబీఎన్-ఆంధ్రజ్యోతికి, సంస్థ ఎండీ రాధాక ృష?కు మనసూర్తిగా అభినందలు తెలిపారు. అదుతేమైన విధానాలతో ఇదే తరహాలో భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని పొంగులేటి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్ ఇన్‌చార్జ్ క ృష?ప్రసాద్, స్టేట్ బ్యూరో ఇన్‌చార్జ్ మురళీక ృష?, సర్క్యులేషన్ డీజీఎంలు మూర్తి, ప్రసాద్.. అడ్వర్టైజ్‌మెంట్ జీఎంలు శివప్రసాద్, శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

**కారు లేని లోటును 'ఆంధ్రజ్యోతి' తీర్చింది** మాకు కారు లేని లోటును 'ఆంధ్రజ్యోతి' తీర్చింది. నాకున్న పదెకరాల భూమితో పాటు మరో పది ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాను. మూడేళ్లుగా 'ఆంధ్రజ్యోతి' పత్రికను చదువుతున్నాను. లక్కీ డ్రాలో విజేతగా నిలవడం గొప్ప అనుభూతినిచ్చింది. మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. మాకు ఇది నిజమైన పండుగ రోజు. 'ఆంధ్రజ్యోతి' పత్రిక చదవడంతోనే ఇంత గుర్తింపు వచ్చింది.



# కొమ్మా రెమ్మా కన్నీరు..

అశోకుడు మొక్కలు నాటించాడనే సంగతి పుస్తకాలకే ఎందుకు పరిమితమవ్వాలి? ఆ చొరవను మనం ఆచరణలోనూ చూపలేమా? అనే గొప్ప సామాజిక స్ప ృహ ఆయనది! బొమ్మలతో ఆడుకునే ఐదేళ్ల ప్రాయంలో పచ్చదనం మీద ప్రేమతో మొక్కలు నాటారాయన! మొక్కలు నాటేందుకు ఖర్చుల కోసం కొంతభూమిని అమ్మేందుకూ వెనుకాడలేదాయన! పుటుక నీది.. చావు నీది బతుకంతా దేశానిది అని కాళోజీ అంటే.. బతుకంతా ప్రక ృతి సేవలోనే గడిపి.. మొక్కలు నాటడాన్ని, వాటిని పరిరక్షించడాన్నే కర్తవ్యంగా భావించి.. ఏకంగా కోటికిపైగా మొక్కలు నాటి వనజీవిగా పేరొందిన దరిపల్లి రామయ్య (79) కన్నుమూశారు. శనివారం ఉదయం గుండెపోటుతో ఆయన నిద్రలోనే మ ృతిచెందారు. ఆయన స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి. దరిపల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు 1946 జూలై 1న రామయ్య జన్మించారు. ఐదేళ్ల వయసు నుంచే మొక్కలు నాటేవారు. ముత్తగూడెంలో ప్రాథమిక విద్య పూర్తిచేశారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో పశువుల కాపరిగా మారారు. 1967లో జానమ్మను పెళ్లి చేసుకున్నారు. రామయ్య దంపతులకు కుమారులు సైదులు, సత్యనారాయణ, కనకయ్య, కూతురు సైదమ్మ ఉన్నారు. సైదులు, సత్యనారాయణ అనారోగ్యంతో మ ృతిచెందారు. రామయ్య కుటుంబానికి గతంలో ఏడెకరాల భూమి ఉండేది. మొక్కలు నాటేందుకు ఖర్చులకోసం మూడెకరాలను రామయ్య అమ్మారు. రహదారుల వెంట మొక్కలు నాటుతూ, రోడ్ల వెంట ఉన్న చెట్ల వద్ద కాయలు ఏరి వాటి నుంచి వచ్చిన గింజలను ఖాళీస్థలాలు, కొండలపై జల్లుతూ ఉండేవారు. ఎవరైనా మొక్కలు కావాలని ఆయన దగ్గరకు వెళితే ఉచితంగానే గింజలు, మొక్కలను అందించేవారు. పచ్చదనంపై విస్త ృత ప్రచారం చేయడమే కాకుండా ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటడం, 'వ ృక్షో రక్షతి రక్షితః' అంటూ నినాదాలు రాయడం చేసేవారు. ఇంట్లో గిన్నెలు, పాత్రలు, బీరువాలు, గోడలు ఎక్కడైనా ప్రక ృతికి సంబంధించిన నినాదాలే రాసేవారు. తన కుమారుడు, కూతురు పెళ్లిళ్ల శుభలేఖపై కూడా మొక్కలు నాటాలని, వాటిని పరిరక్షించాలని నినాదాలను ముద్రించారు.

**అదుతేమైన శిల్పి కూడా** "వ ృక్షో రక్షతి రక్షితః" అనేది రామయ్య నమ్మిన నినాదం.. దాన్ని ఓ ఇనుప ప్లేట్‌పై రాసి మెడలో హారంగా వేసుకుని తిరిగేవారు. రామయ్య అద్భుతమైన శిల్పి కూడా. తన ఇంటి వద్ద గ్రానైట్ రాళ్లపై శిల్పాలను చెక్కేవారు. ఆ శిల్పాలపై కూడా వ ృక్షోరక్షతి రక్షితః అంటూ నినాదాలు చెక్కేవారు. 2000లో వనజీవి సేవలను గర్తించిన నాటి సీఎం చంద్రబాబు, ఆనాటి ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల.. రామయ్యకు బైక్ బహూకరించి, దాని పెట్రోలు ఖర్చులకు నెలకు రూ.1500 మంజూరు చేశారు. నాటి టీడీపీ ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమంలోనూ రామయ్య పాలుపంచుకున్నారు. కాగా, రామయ్య క ృషిని గుర్తించిన మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతిలో రామయ్య జీవితాన్ని పాఠ్యాశంగా బోధిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘికశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశం పొందుపరిచింది. రామయ్య మొక్కలపై ఉన్న ప్రేమతో తన నలుగురు మనవరాళ్లకు కబంద పుష్పం, చందన పుష్పం, వనశ్రీ, హరితారణ్య అనే పేర్లు పెట్టి మొక్కలపై తనకున్న ప్రేమను చాటారు. అయితే కరెన్సీ నోట్లపై మొక్కల ఫొటోలను ముద్రించాలని, గ్రీన్ కరెన్సీ రావాలని రామయ్య కోరుకునేవారు. ప్రభుత్వాల పెద్దలను కలిసినప్పుడు వారికి ఈ విషయాలనే చెప్పేవారు. కాగా, రామయ్య ప్రధానమంత్రులు, పలువురు ముఖ్యమంత్రుల నుంచి ప్రశంసలు పొందారు. నాటి చంద్రబాబు నాయుడుతో పాటు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా సత్కారాలు పొందారు. 2013 ఏప్రిల్ 8న బెంగుళూరుకి చెందిన అకాడమీ ఆఫ్ యూనవర్సల్ గ్లోబల్ పీస్ అనే సంస్థ వారు వనజీవి రామయ్యకు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు, ఉమ్మడి ఏపీలో సీఎంలు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, నాటి గవర్నర్ సుశీల్‌కుమార్ షిండే చేతుల మీదుగా రామయ్య ప్రశంసలు, సన్మానాలు అందుకున్నారు. 2017లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అందుకున్నారు. 2018లో మంత్రి తుమ్మల స్వయంగా రామయ్య ఇంటిక వెళ్లి డబుల్‌బెడ్రూం ఇల్లు కట్టించి ఇచ్చారు.

**సుస్థిరత గళం వినిపించిన వ్యక్తి రామయ్య: మోదీ** లక్షల సంఖ్యలో చెట్లను నాటడానికి, వాటిని రక్షించడానికి దరిపల్లి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన అవిశ్రాంత క ృషి.. ప్రక ృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయన్నారు.సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని ఎక్స్ వేదికగా మోదీ పేర్కొన్నారు. రామయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామయ్య మ ృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు.

**సమాజానికి తీరని లోటు: సీఎం రేవంత్** రామయ్య మ ృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రక ృతి, పర్యావరణం లేనిదే మానవాళికి మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి దరిపల్లి రామయ్య అని, ఆయన మరణం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. రామయ్య మ ృతి బాధాకరమని హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పేర్కొన్నారు. వనజీవి' రామయ్య కన్నుమూశారని తెలిసి చింతించానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తెలిపారు.

**ధరిత్రి ముద్దుబిడ్డ వనజీవి రామయ్య: తుమ్మల** పర్యావరణ ప్రేమికుడిగా మొక్కలే ప్రాణంగా జీవించిన మహోన్నత వ్యక్తి, ధరిత్రి ముద్దుబిడ్డ వనజీవి రామయ్య మ ృతి దేశానికి తీరనిలోటు అని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తుమ్మల హైదరాబాద్ నుంచి ఖమ్మం వచ్చి రామయ్య మ ృతదేహంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన మ ృతిపట్ల సంతాపం వ్యక్తంచేశారు. రామ య్యా మరణం దేశానికి, రాష్ట్రానికి తీరనిలోటు అని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. రామయ్య అకాల మ ృతి ప్రక ృతి ప్రేమికులకు తీరనిలోటు అని, ఆయన పర్యావరణ పరిరక్షణలో స్ఫూర్తి నింపిన మహనీయుడు అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రామయ్య మ ృతిపట్ల టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంతాపం తెలిపారు. కొమ్మా రెమ్మా కన్నీరు..

# అది రోడ్డు ప్రమాదమే

ఏ వాహనం కూడా ఢీకొనలేదని వివరించారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో దర్యాప్తు వివరాలను వెల్లడించారు. గతనెల 24న ప్రవీణ్ హైదరాబాద్‌లో బయల్దేరినప్పటి నుంచి రాజమహేంద్రవరం సమీపంలో మ ృతి చెందిన ఘటన వరకు ముఖ్యమైన సీసీ ఫుటేజీలను ప్రదర్శించి వివరించారు.

**దారిలో ఏం జరిగిందంటే...** 'మార్చి 24 ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి ప్రవీణ్ (46) బయలుదేరారు. మార్గమధ్యంలో నాలుగుసార్లు మద్యం కొనుగోలు చేశారు. పెట్రోలు బంకులతో కలిపి ఆరు చోట్ల యూపీఐ ద్వారానే డబ్బులు చెల్లించారు. చిల్లకల్లులోని వెంకటసాయి ఫుడ్ ప్లాజా ఎదురుగా హైవేపై ఒకసారి, కీసర టోల్ గేటుకు 500 మీటర్ల దూరంలో మరోసారి, రామవరప్పాడు రింగ్‌రోడ్ వద్ద మూడోసారి కింద పడిపోయారు. ఈ మూడు ప్రమాదాల్లో ఆయనకు రాపిడి గాయాలయ్యాయి. బైక్ హెడ్‌లైట్ పగిలిపోయింది. రామవరప్పాడు రింగ్ వద్ద పడిపోయిన సమయంలో ఆటో డ్రైవరు చూసి పోలీసులకు చెప్పారు. పోలీసుల సూచనతో పక్కన పార్కులో సుమారు 2గంటలు విశ్రాంతి తీసుకున్నారు. పోలీసులకు తెలియకుండా మళ్లీ బుల్లెట్‌పై బయలుదేరారు. నయారా పెట్రోలు బంకు సమీపంలో రోడ్డు పక్కన ఏడు అడుగుల దిగువున ఉన్న ఎండిపోయిన వర్షపు నీటి డ్రెయిన్‌లో పడిపోయి మ ృతిచెందారు. ప్రమాదం 24న రాత్రి 11.42 గంటలకు జరిగింది. ప్రవీణ్ వాహనం వెంబడి వెళ్లిన వాహనాలను పరిశీలించాం. ఈ కేసులో సుమారు 100 మందిని విచారించాం. 400సీసీ ఫుటేజీలను పరిశీలించాం. దూరం నుంచి వస్తుండడం, హెడ్‌లైట్ లేకుండా కుడి వైపున సిగ్నల్ లైట్‌తో అజాగ్రత్తగా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగింది' అని ఐజీ వివరించారు.

**ఇక్కడితో కేసు ముగిస్తున్నాం** 'ప్రవీణ్ బావ శామ్యూల్ వాలెస్ ఫిర్యాదుతో అనుమానాస్పద మ ృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. కేసు తీవ్రత ద ృష్ట్యా అనుభవం గల అధికారులతో సిట్ వేసి 14 రోజుల్లో వేగంగా దర్యాప్తు చేశాం. ప్రవీణ్ కుటుంబ పరువును కాపాడాల్సిన బాధ్యత సమాజంపై కూడా ఉంది. అందువల్ల కొన్ని విషయాలు వెల్లడించలేం. వదంతులు వ్యాప్తిచేసిన 11 మందిపై కేసులు పెట్టి ఒకరిని అరెస్టు కూడా చేశాం. ఈ కేసు దర్యాప్తును ఇక్కడితో ముగిస్తున్నాం. అనుమానాలపై ఎవరి వద్దనైనా ఆధారాలు ఉంటే అందజేసి సహకరించాలని కోరాం. గురువారం వరకు గడువు ఇచ్చినా ఎవరూ ఇవ్వలేదు' అని ఐజీ తెలిపారు.

**హత్య కోణంలోనూ దర్యాప్తు చేశాం** 'ప్రవీణ్‌ను హత్య చేశారని, మ ృతదేహాన్ని తీసుకొచ్చి పడేశారని అనుమానాలు వ్యక్తం చేసిన వారెవరూ తగిన ఆధారాలు సమర్పించలేదు. ఆ కోణంలోనూ దర్యాప్తు చేశాం. దర్యాప్తుపై ప్రవీణ్ భార్య సహా కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేయలేదు. పోలీసులపై వారికి విశ్వాసం ఉంది. సామాజిక మాధ్యమాల ద్వారా ఎవరైనా ఊహాగానాలు, వదంతులు వ్యాప్తి చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు' అని ఐజీ హెచ్చరించారు.

**రూ. 2,842 మద్యం కొనుగోలు** 'పాస్టర్ ప్రవీణ్ మార్గమధ్యంలో నాలుగుసార్లు ఆగి మొత్తం రూ.2,842 విలువ చేసే మద్యం కొనుగోలు చేశారు. 24న మధ్యాహ్నం 12.24 గంటలకు హైదరాబాద్ సిటీలోని సవేరా లిక్కర్ మార్ట్‌లో రూ.950 మద్యం కొన్నారు. మధ్యాహ్నం 3.02కు కోదాడలోని శ్రీఆదిత్య వైన్స్‌లో రూ.670, సాయంత్రం 4.56కు విజయవాడ దగ్గర రూ.872, రాత్రి 10.12 గంటలకు ఏలూరులోని నిపన్స్ టానిక్ వైన్స్‌లో రూ.350మద్యం కొన్నారు' అని తెలిపారు.

**బుల్లెట్‌పై ఎందుకు వచ్చారంటే..** 'రాజమహేంద్రవరం రూరల్‌లోని నామవరంలో బైబిల్ కాలేజీ నిర్మాణానికి ప్రవీణ్ 510 గజాల స్థలం కొనుగోలు చేశారు. నిర్మాణ పనుల నిమిత్తం లాలాచెరువులోని ఒక గదిని కూడా అద్దెకు తీసుకున్నారు. కాలేజీ నిర్మాణ అవసరాలకు బుల్లెట్‌ని రాజమహేంద్రవరంలో ఉంచడానికి ఆయన హైదరాబాద్ నుంచి దానిపై బయల్దేరారు' అని ఐజీ చెప్పారు.

# పరువు ఆత్మహత్య!



కుమా ర్తె కులాంతర ప్రేమ వివాహం చేసుకుందన్న మనస్తాపంతో ఓ తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటన నల్లగొండ జిల్లా చిట్యాలలో జరిగింది. డిగ్రీ ఫస్టియర్ చదువుతున్న చిట్యాల వాసి రెముడాల గట్టయ్య (48) కుమార్తె.. అదే పట్టణవాసి ఓ దళిత యువకుడిని ప్రే మించి కుటుంబసభ్యులకు తెలియకుండా గతనెల 8న పెళ్లి చేసుకుంది. దీనిపై గట్టయ్య తన కుమార్తె అద ృశ్యమైందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతడి కుమార్తె ప్రేమవివాహం చేసుకుని జిల్లా ఎస్పీ దగ్గర సరెండర్ అయిందని, తల్లిదండ్రులను కలవనని చెప్పిందని స్థానిక ఎస్ఐ అతడికి చెప్పారు. దీంతో మనస్తాపానికి గురైన గట్టయ్య ఈ నెల 10న ఆత్మహత్యాయత్నం చేశాడు.

దీంతో ఆయన్న కుటుంబసభ్యులు చికిత్స కోసం నార్కట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి.. తర్వాత పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొం దుతూ శనివారం గట్టయ్య మ ృతి చెందాడు. గట్టయ్య మ ృతికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ అతడి బంధువులు చిట్యాల పోలీసస్టేషన్ వద్ద ధర్నా చేశారు. అయితే, గట్టయ్య ఫిర్యాదు ఇచ్చిన వెంటనే విచారణ చేపట్టేలోపే.. అతని కుమార్తె తన తల్లిదండ్రులు, బంధువులతో ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరడంతోపాటు తల్లిదండ్రులను కలవనని స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు చిట్యాల ఎస్ఐ తెలిపారు. కాగా, గట్టయ్య ఆత్మహత్య వార్తను అతడి కుమార్తెకు ఫోన్‌లో చెప్పి చివరిచూపు కోసం రావాలని బంధువులు కోరుతున్నారన్నా రానని తెగేసి చెప్పినట్లు పోలీసులు తెలిపారు

# ఇదేం ప్రభుత్వం.. సీఎం రేవంత్‌రెడ్డికి హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్

సిద్దిపేట జిల్లా: రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెబుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో సరైన సమయంలో రైతుబంధు, రైతు భీమా ఇచ్చామని గుర్తుచేశారు. ఇవాళ(శనివారం) నంగూనూర్ మండలం రాజగోపాల్ పేటలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను హరీష్‌రావు పరిశీలించారు. ఈ సందఠరేగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. గత కేసీఆర్ ప్రభుత్వం చనిపోయిన రైతులకు రైతు భీమా ఇచ్చిందని, కానీ రేవంత్ ప్రభుత్వం మాత్రం ఇవ్వడం లేదని చెప్పారు. వానకాలం పంటలకు ఉచిత విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వానికి ముందు చూపు లేక పచ్చి రొట్టె విత్తనాలను ఇవ్వడం లేదని అన్నారు. కౌలు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వడగళ్ల వర్షంతో నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని హరీష్‌రావు కోరారు. పంటల భీమా ఇస్తామని ఇంతవరకు రైతులకు పంటల భీమా ఇవ్వలేదని హరీష్‌రావు అన్నారు. గత యాసంగి పంట నష్టం 1350 ఎకరాలని ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భీమా పథకం మూడు నెలల నుంచి ఇవ్వడం లేదని అన్నారు. చనిపోయిన అన్నదాతల కుటుంబాలు రైతు భీమా కోసం ఆఫీసుల చుట్టూ తిరిగి అలసిపోతున్నాయని చెప్పారు. అసలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భీమా ప్రీమియం కట్ట లేదా అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తోందని రైతుబంధు పథకాన్ని పూర్తిగా ఇవ్వడం లేదని హరీష్‌రావు మండిపడ్డారు. రైతుబంధు పథకాన్ని వెంటనే రైతులు అందరికీ అమలు చేయాలని హరీష్‌రావు కోరారు. కేసీఆర్ హయాంలో చాలా విత్తనాలు సబ్సిడీలో ఇచ్చామని గుర్తుచేశారు. వానకాలంలో పచ్చి రొట్టె విత్తనాలు రైతులకు అందుబాటులో పెట్టాలని అన్నారు. కౌలు రైతుల కోసం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పెద్దపెద్ద మాటలు మాట్లాడారని.. ఇప్పుడు వారి గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సంపూర?ంగా అమలు చేయాలని కోరారు. కౌలు రైతులకు పంట నష్టం ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు రెండు రకాల నష్టం జరుగుతోందని.. రైతు బంధు రావడం లేదు.. పంటల భీమా కూడా రావడం లేదని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా చేస్తామని అసెంబ్లీలో బడ్జెట్ నిధులు కేటాయించి మొండి చేయి చూపిందని హరీష్‌రావు మండిపడ్డారు. భీమా చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని అన్నారు. పంటల భీమా చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వం తప్పు అని విమర్శించారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఏ రైతును అడిగిన 60శాతం రుణమాఫీ పూర్తి కాలేదని అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని ఎద్దేవా చేశారు.

# వనజీవి రామయ్య సలహాను పాటించాం: నాగబాబు

వనజీవి రామయ్య మ ృతి పట్ల జనసేన ఎమ్మెల్సీ నాగబాబు విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త తనను కలచివేసిందని అన్నారు. గతంలో హైదరాబాద్ లో అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామయ్యను సన్మానించడం జరిగిందని తెలిపారు. అప్పటికే మొక్కలు నాటే కార్యక్రమంలో తనకు అవగాహన ఉందని... ఆయన సలహాతో జీడిమెట్లలోని ప్రభుత్వ భూమిలో 10 వేలకు పైగా మొక్కలు నాటామని చెప్పారు. రామయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ తాము కొంత ఆర్థిక సాయం కూడా చేశామని నాగబాబు తెలిపారు.

# నంద్యాల మీదుగా విశాఖ నుంచి కర్నూలుకు వారాంతపు సమ్మర్ స్పెషల్ రైల్లు

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 . పల్లె వెలుగు ):నంద్యాల పార్లమెంటు మీదుగా విశాఖపట్నం నుంచి కర్నూలు సిటీ వరకు వారంతపు సమ్మర్ స్పెషల్ ట్రైన్స్ ఏప్రిల్, మే నెలలో మొత్తం 7 ట్రిప్పులు నడువనున్నాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శనివారం ఓ ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరిస్తూ నంద్యాల జిల్లా లోని డోన్, నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా ఏప్రిల్, మే నెలలో వారంతపు స్పెషల్ సమ్మర్ రైలు నెంబరు 08545 విశాఖపట్నం నుంచి కర్నూలు వరకు నంద్యాల మీదుగా స్పెషల్ రైలు ఏప్రిల్ నెలలో 15వ తేదీ నుండి మే 27 వ తేదీ వరకు నడువునున్నాయని, ప్రతి మంగళవారం రాత్రి 7 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి నంద్యాలకు ఉదయం 6:25 గంటలకు చేరుకొని కర్నూలుకు ఉదయం 9:35 గంటలకు చేరుతాయని, రైలు మరుసటి రోజు 16 ఏప్రిల్ నుండి 28 మే నెల వరకు సమ్మర్ స్పెషల్ రైలు తిరుగు ప్రయాణంలో రైలు నెంబర్ 08546 కర్నూలు నుండి విశాఖపట్నంకు ప్రతి బుధవారం బయలుదేరి కర్నూలు నుండి విశాఖపట్నం కి సాయంత్రం 4:10 గంటలకు బయలుదేరి నంద్యాలకు సాయంత్రం 6:55 గంటలకు చేరి మళ్ళీ రాత్రి 7:00 కు విశాఖపట్నంకు బయలుదేరునని, ఈ రైలు ట్రెయిన్ ఆన్ డిమాండ్ గా పరిగణించి రైల్వే అధికారులు ఈ రూట్లో ప్రయాణికుల కోసం ఈ ఏప్రిల్, మే నెలలో మొత్తం 7 ట్రిప్పులు నడుపుతారని ఈ సౌకర్యం కలిపించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ వాసులు ఈ సమ్మర్ స్పెషల్ రైలుని ఉపయోగింగించాలని ఆమె కోరారు.



# ఏప్రిల్ 14 వ తేదీ సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం..."రద్దు

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



కర్నూలు పల్లె వెలుగు. ఏప్రిల్ (సోమవారం) 14 వ తేదీన డా. బి ఆర్ అంబేద్కర్ (ప్రభుత్వ సెలవు దినం) జయంతి సంధర్బంగా " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# తులసి హిందువులు పవిత్రంగా భావించే చెట్టు.



## -తులసి చెట్టును పూజిస్తే పాపాలు తొలగిపోతాయని అపార నమ్మకం.

మంత్రాలయం ఏప్రిల్ 12పల్లె వెలుగు (ప్రతినిధి) తులసి రసం తీసుకుంటే ఎటువంటి రోగాలు ధరిచేరవని పెద్దలంటుంటారు. మన ఆలయాలలో తులసి ప్రసాదం లేనిదే పూజ జరగదు. వచ్చిన భక్తులకు సకల పాపాలు తొలగి నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా జీవించాలని ఈ తీర్థాన్ని అందిస్తారు. అన్ని చెట్లు, వ ృక్షాలు కార్బన్ డయాక్సైడ్ను విడుదలచేస్తే ఒక్క తులసి చెట్టు మాత్రం రోజుకి 22 గంటలూ ప్రాణ వాయువును విడుదల చేస్తుంది. హిందువులు పవిత్రంగా భావించే తులసి చెట్టు ప్రతిఇంటి ఆవరణలో ఉంటుంది. మన ఇంటి ఆవరణలో ఉన్న తులసి మొక్క గురించి మనం తెలుసుకోవాల్సిన కొన్ని సంగతులు. పురాణాల కథ ప్రకారం శివుడిని తులసి ఆకులతో పూజించరాదు. రాక్షస రాజైన శంఖచూడుడు చేసిన తప్పులకు శివుడు శంఖచూడుడుని శూలంతో సంహరిస్తాడు. శంఖచూడుడి భార్య తులసి వ ృక్షంగా మారిపోతుంది. ఆ రాక్షస రాజును చంపిన కారణంగా శివుడిని తులసి ఆకులతో పూజించరు. పవిత్రమైన తులసి ఆకులను ఆదివారం, మంగళవారం, శుక్రవారం, ద్వాదశి, ఏకాదశి, పూరి?మ తిథులలోనూ, రాత్రి పూట కోయరాదు, ముట్టుకోకూడదు. తులసి చెట్టును ఉదయం, సాయంత్రం సమయాలలో భక్తిశ్రద్ధలతో పూజించడం వలన సాక్ష్యాత్తు ఆలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని, మనఇంట్లో సుఖశాంతులు ఉంటాయని విశ్వాసం. ప్రతి ఇంట్లో ఒక తులసిచెట్టు ఉంటే ఎటువంటి రోగాలు మన దరికి చేరవు. అనారోగ్యసమస్యలతో బాధపడేవారు తులసి ఆకులను, తులసి ఆకుల రసాన్ని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే మన ఇంట్లో తులసి చెట్టు ఉంటే ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వవు. తులసిని ప్రత్యేక ఔషధంగా ప్రతి ఒక్క ఆయుర్వేదంలోను వాడతారు. తులసి విషు?మూర్తికి ప్రీతిప్రాతం. తులసి చెట్టు చుట్టూ దీపారాధన చేస్తే సకల పాపాలు తొలగి, ఆయురోగ్యాలతో సుఖంగా ఉంటారు. మన ఇంటి ఆవరణలో ఒక తులసిచెట్టు ఉండడం వలన జరిగే మంచి ఇక దేనివల్ల జరగదు. పరిశోధనలు జరిపే శాస్త్ర వేత్తలు, వైద్యనిపుణులు తులసిలో ఉన్న మంచి గుణాలను గుర్తించారు.

# ఆస్తి పన్ను వసూళ్లు రూ.5.5 కోట్లు వసూళ్లు

## సెలవు దినాల్లో సైతం కొనసాగుతున్న వసూళ్లు

## పన్ను వసూళ్లు కేంద్రాన్ని పరిశీలించిన మేనేజర్ యన్.చిన్నరాముడు





కర్నూలు పల్లె వెలుగు.... నూతన ఆర్థిక సంవత్సర ఆరంభ నెల ఏప్రిల్‌లో ఇప్పటికి ఆస్తి పన్నులు రూ.5.5 కోట్లు వసూలు అయినట్లు నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు తెలిపారు. శనివారం ఆయన పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆస్తి పన్ను బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం 50% వడ్డీ రాయితీ, 2025-26వ ఆర్థిక సంవత్సర ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 5% రాయితీ కల్పిస్తుందన్నారు. ఏప్రిల్ 30 తేదీ వరకే ఈ అవకాశం ఉంటుందని, సెలవు దినాల్లో సైతం ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు పన్నులు చెల్లించవచ్చని, పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామక్రిష?, ఆర్ఐలు భార్గవ్, తిప్పన్న పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గౌరు చరిత రెడ్డి



కర్నూలు పల్లె వెలుగు..శనివారం ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ,కొమ్మచెరువు సర్కిల్ జాతీయ రహదారి పై రెండు బైకులు డీ కొని మహిళ,యువకుడు ప్రమాదం లో గాయపడడం తో అటువైపు వెళుతున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కాన్వాయ్ హ్యాపీ వారిని పరామర్శించి అంబులెన్స్ నీ పిలిపించి దగ్గర ఉండి చికిత్స కోసం హాస్పిటల్ కి పంపించిన పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిడిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ ఉన్నారు.

# కోడి గుడ్డు శాకాహారం

మంత్రాలయం ఏప్రిల్12 పల్లె వెలుగు (ప్రతినిధి) కోడిగుడ్డు శాఖాహారం అనడంలో ఒక గొప్ప మార్కెటింగ్ వ్యూహం ఉందంటారని పిస్తోంది. భారతదేశంలో వారం పొడవునా అందరూ గుడ్లను తినేలా ప్రోత్సాహించడానికి ఇలా చెప్తున్నారని చెప్పవచ్చు ఎందుకంటే, ప్రపంచవ్యాప్తంగా చూస్తే మన దేశంలోనే అత్యధికంగా 38% శాతం మంది శాకాహారులు వున్నారు. వీళ్ళలో మళ్లా రెండు రకాలున్నారు. పూర్తి శాకాహారులు. పాక్షిక శాకాహారులు. పూర్తి శాకాహారులతో మనకి పని లేదుగానీ, ఈపాక్షిక శాకాహారుల విషయానికి వస్తే, వాళ్ళలో ఒక్కో ప్రాంతంవారూ ఒక్కొక్క రకమైన సెంటిమెంట్ కలిగి వుంటారు.ఉదాహరణకు కొందరు శివుడికి మొక్కుకొని సోమవారం మాత్రం నాన్ వెజ్ తినకపోతే కొందరు శనివారం వెంకన్నస్వామికి దండం పెట్టుకుని మాంసం ముట్టరు. ఇలా ఎవరికి తోచినట్లుగా వారు వారంలో రోజులని పంచుకుని ఆరోజులలో శాకాహారులుగా బ్రతికేస్తూ మాంసాహారం తినేరోజు ఎప్పుడొస్తుందా అని ఆశగా ఎదురుచూస్తూ వుంటారు. చాలామందికి ఆదివారం అంటే భలే ఇష్టం. సెలవు దినం కావడంతో ఆరోజున చికెన్, మటన్, బీఫ్, పోర్క్ షాపుల ముందు మామూలు జాతర వుండదు. ప్రజలు మాంసాహారాన్ని తినకుండా ఇన్ని రకాల ఆంక్షలు పెట్టుకుంటే సేల్స్ పడిపోతాయి కదా! గుడ్డు పెట్టే కోడికి నొప్పి తెలుస్తుందో లేదోగానీ ఆ గుడ్డుని కొనేవాడు లేకపోతే అమ్మేవాడికి బాగా నొప్పి పెడుతుంది. మరో కోణంలో చూస్తే, కోడి గుడ్డులో చాలా పోషకాలు ఉంటాయి. చాలా తక్కువ ఖర్చుతో ఎన్నో రకాల ప్రోటీన్లను, విటమిన్లను శరీరానికి అందిస్తుంది. గుడ్డు ద్వారా మనకందే పోషకాలను వివరంగా చూస్తే క్యాలరీలు: 70-80, ప్రోటీన్లు. 6గ్రాములు, క్రొవ్వులు: 5గ్రాములు, కొలెస్టిరాల్: 190గ్రాములు, నీరు: 87%, గుడ్డులో పలురకాల లవణాలు, అరుదైన లవణాలతో పాటు ఫాస్పరస్, అయోడిన్, సెలీనియం, ఐరన్, జింక్‌లు ఉన్నాయి. ఇవన్నీ శరీరానికి మేలుచేసేవే.

అలాగే, కోడిగుడ్డుని తినడం వలన కలిగే ఉపయోగాలను చూద్దాం కోడి గుడ్డు తింటే దృష్టికి ఎంతో మేలు కలుగుతుంది. రోజు గుడ్డు తినేవారికి శుక్లాలు వచ్చే అవకాశం బాగా తగ్గుతుంది. గుడ్డు తక్కువ క్యాలరీలు శక్తిని ఇస్తుంది సాధారణ సైజు గుడ్డు 80 క్యాలరీలు శక్తిని అందిస్తుంది కాబట్టి డైటింగ్‌లో ఉన్నవారు కూడా గుడ్డును తీసుకోవచ్చు. బరువు తగ్గేందుకు గుడ్డు పనికొస్తుంది. అందులో ఉన్న నాణ్యమైన ప్రోటీన్లవల్ల గుడ్డు తీసుకోగానే కడుపు నిండినట్టుగా అవుతుంది. ఎక్కువ ఆహారం తీసుకోనివ్వదు.అందువల్ల పరిమిత ఆహారం తీసుకొని బరువును నియంత్రించు కోగలుగుతారు. గుడ్డుతినటం వల్ల గుండె జబ్బులు పెరుగు తాయన్నది అపోహ మాత్రమే అని ఒక అధ్యయనం వల్ల వెల్లడయ్యింది. వాస్తవంగా గుడ్డు తినేవారిలో రక్తనాళాలు మూసుకుపోవటం లేదా గుడెజబ్బులు రావటం బాగా తక్కువగా ఉంటుంది అంటున్నారు నిపుణులు. మెదడుకు ఆరోగ్యాన్నిచ్చే పదార్థాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డుసొనలో 300 మైక్రోగ్రాములు కోలిన్ అనే పోషక పదార్థం ఉంది. ఇది మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మెదడులో సమాచార రవాణాన్ని మెరుగుపరుస్తుంది, మెదడు నుండి సంకేతాలు వేగంగా చేరవేయడంలో కూడా కోలిన్ ప్రాత్ర వహిస్తుంది. గుడ్డులో ఉన్న ఐరన్ శరీరం చాలా సులభంగా గ్రహిస్తుంది. అలా గ్రహించే రూపంలో ఐరన్ ఉన్నందున గుడ్డు గరిణీ స్త్రీలకు, బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. గుడ్డును ఆహారంగా తీసుకోవటానికి, కొలెస్టరాల్‌కి ఎటువంటి సంబంధం లేదు. ప్రతి రోజూ రెండు కోడి గుడ్లు తీసుకునే వారికి లైపిడ్సులో ఎటువంటి మార్పు లేకపోవడం గమనించారు. పైగా గుడ్డు వలన శరీరానికి మేలు చేసే కొలెస్టరాల్ పెరుగుతుందని తేలింది. స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడే శక్తి గుడ్డుకి ఉందని పరిశోధనల్లో తేలింది. ఒక అధ్యయనంలో. వారంలో 6 రోజులు గుడ్డు ఆహారంగా స్త్రీలకు ఇచ్చారు. అప్పుడు వారిలో రొమ్ము క్యాన్సర్ బారిన పడే అవకాశం 44 శాతం తగ్గినట్లు తేలినది. గుడ్డు వలన శిరోజాల ఆరోగ్యం పెరుగుతాయి. గుడ్డులో ఉన్న సలార్, పలురకాల విటమిన్లు, లవణాల వల్ల శిరోజాలకు మంచి పోషణ లభిస్తుంది. మనుషుల గోళ్ళకు మంచి ఆరోగ్యాన్ని గుడ్డు అందిస్తుంది. గుడ్డులోని ప్రోటీన్ల వల్ల యవ్వనంలో కండరాలకు బలం, చక్కని రూపం ఏర్పడుతుంది. ఎదిగే పిల్లలకి గుడ్డు మంచి పౌష్టికాహారం. దీరికాలిక వ్యాధుల వలన త్వరగా శరీరం అలసిపోకుండా త్వరగా బలం చేకూరడానికి ప్రతి రోజూ గుడ్డుని తినమని డాక్టర్లు చెబుతారు. ఐతే, పాక్షిక శాకాహారులు వారాలు పాటిస్తూ రోజూ గుడ్డుని తినిపించకపోతే అది పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని భావించి కోడిగుడ్డు శాకాహారం రోజుకో గుడ్డు వెరీగుడ్డు అనే నినాదాలను ముందుకు తీసుకొచ్చారు మరి.

# ఈనెల 14 వ తేదీ సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు పల్లె వెలుగు....ఈ నెల 14 వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి (ప్రభుత్వ సెలవు దినం) సందర్భంగా జిల్లాలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం రద్దు అయిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రానికి రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# శక్తికొద్దీ మానవసేవ ఆవ్యక్తిది

మంత్రాలయం ఏప్రిల్ 12పల్లె వెలుగు (ప్రతినిధి) వేసవిలో ప్రధాన చౌరస్తాలలో, కాలనీ రోడ్లపై, బస్టాండ్, రైల్వే స్టేషన్ల వద్ద చలివేంద్రాలను మనం చూస్తూనే ఉంటాం. బాటసారుల దాహార్తిని తీర్చేవారి సేవా నిరతి అభినంద నీయం. అయితే ఫుట్పాత్లపై నడవలేని వారు, కళ్లులేని వారు మనకు కనిపిస్తూనే ఉంటారు. అలాంటి వారు అక్కడెక్కడో చౌరస్తా దగ్గర లేదా కాలనీ ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన చలివేంద్రానికి వెళ్లలేరు కదా. మరి అలాంటి వారి పరిస్థితి ఏమిటి? సమాజం పట్ల ప్రేమ ఉన్న ఓవ్యక్తి చలివేంద్రాన్నే వారి వద్దకు తీసుకు వెళు తున్నాడు. అదెలా అనే సందేహం కలుగుతుంది కదా. ఎలాగో చూద్దాం. ఓరోజు ఫుట్పాత్పై ఖాళీ వాటర్ బాటిల్ తో ఓ నడవలేని భిక్షగాడు బాటిల్ లో నీళ్లు నింపి ఇవ్వండి అంటూ. అటుగా వెళ్లే బాటసారులను బతిమాలు తున్నాడు. ఇదంతా ఆటో నడుపుకుంటూ వెళ్తున్న ఓవ్యక్తి గమనించాడు. ఆటో నడుపుతున్నా తన మనసులో మాత్రం ఆరోజు మధ్యాహ్నం చూసిన సంఘటన మెదలు తూనే ఉంది. ఏదో చేయాలనే తపన ఆవ్యక్తిలో మొదలయ్యింది. ఆతపనే ఆవ్యక్తిలో మంచి ఆలోచనకు శ్రీకారం చుట్టింది.

ఆరోజంతా తనలో జరిగిన అంతర్మథనానికి వచ్చిన ఆలోచనకు ఆచరణ రూపం తీసుకొచ్చాడతను. రోజు మాదిరిగా ఆరోజు ఉదయం ఆటోని తీసుకుని బయల్దేరాడు. వెళ్తూవెళ్తూ ఓథర్మాకోల్ డబ్బా కొని అందులో ఒక పెద్ద ఐస్ ముక్కను పెట్టి, దానిపైన వాటర్ ప్యాకెట్లతో నింపేశాడు. ఫుట్పాత్లపై ఉన్న వారికి ఆవాటర్ ప్యాకెట్లను ఇచ్చుకుంటూ తనసవారితో బిజీబిజీగా ఉన్నాడు. ఆరోజు సాయంత్రం తనను కదిలించిన సంఘటన ప్రాంతం నుంచే సవారీతో వెళ్తున్నాడు. అక్కడకి రాగానే వెంటనే తన ఆటోలో ఏర్పాటు చేసుకున్న డబ్బా నుంచి చల్లటి వాటర్ ప్యాకెట్లను తీసుకుని ఆ ఫుట్పాత్ పై ఉన్న వ్యక్తికి ఇచ్చాడు. వాటర్ ప్యాకెట్లు తీసుకున్న వ్యక్తి నీ కడుపు సల్లగుండా అని దీవించాడు.ఇంతకీ, ఇదంతా చేస్తున్న వ్యక్తి గురించి చెప్పలేదు కదూ. హైదరాబాద్ లోని అంబర్ పేట్ లో నివసించే ఇరుగు శంకరన్న ఇరవై ఏళ్లుగా ఆటో నడుపు కుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత మూడేళ్లుగా అతను 'శక్తి కొద్ది సేవ' పేరుతో అభాగ్యులకు, భిక్షగాళ్లకు తాగు నీరు అందిస్తున్నాడు. వ ృద్ధులు, వికలాంగులకు ఉచిత సేవ చేస్తూ ఇతరు లకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. శంకరన్న. సమాజానికి తన వంతుగా ఏదో చేయాలనే తపనతో ఉన్నదానిలోనే అలా ఖర్చు పెడుతూ సమాజం పట్ల తన ప్రేమను చాటుకుంటూ ఉన్నాడు. కేవలం పదో తరగతి వరకే చదువుకున్న శంకరన్న సమాజాన్ని మేల్కొలిపే పాటలు రాయడం విశేషం. తన సొంతంగా పాటలు రాస్తూ.. పాడుతూ.. పెద్దల మన్ననలు పొందాడు. ఉప్పల్ లో



జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పారిశుధ్యంపై పాడిన పాటకు జీహెచ్ఎంసీ కమిషనర్, అక్కడే ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల నుంచి మన్ననలు పొందాడు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పై శంకరన్న రాసిన పాట ఓ పత్రికలో ప్రచురితం అయింది. మందు బాబులకు మత్తు వదిలేలా ఉన్న ఆపాటకు అభినందనలు వెల్లువెత్తాయి. కాని ఆపాటతో సహా ఎన్నో పాటలు తన వద్ద ఉన్నాయి.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో విజ్ఞాన్ జూనియర్ బాలికల కాలేజ్ అద్భుతం

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 12 ప్రొద్దుటూరు సాయి కుటి రోడ్ వైఎంఆర్ కాలనీ విజ్ఞాన్ బాలికల జూనియర్ కళాశాల ప్రతిభ ఇంటర్మీడియట్ ఫలితాలలో విజ్ఞాన్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు అదుతే ప్రతిభ చూపించి మంచి ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం %వీ.ూ. జ% విభాగంలో (1) %వీ% ముని స్పందన 470 కీ 466, (2) %ూ% అయేషా ఖాన్ 464, బైపీసీ విభాగంలో (1) %ూ దీ% రాలియా బసి? 440 కీ 426, (2) %ూ% అర్షియా 422, సీఈసీ విభాగంలో %ూ% ఫౌజియా 500 కీ 474

ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో %ూ% సాదియా 1000 కీ 990, బైపీసీ విభాగంలో (1) అయేషా 1000 కీ 984, (2) చాను 976, సీఈసీ విభాగంలో (1)వసిమా సుల్తానా 1000 కీ 948, (2)కరిష్మా 941 మంచి మార్కులు సాధించారని కళాశాల విద్యార్థినిలకు కరస్పాండెంట్ ఆలీ అక్బర్, డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపల్ ఖాజా మొయినుద్దీన్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



# కాలినడకన తిరుమల శ్రీవారి దర్శనానికి

## బయలుదేరిన 25 మంది దొర్నిపాడు భక్తులు


దొర్నిపాడు ఏప్రిల్ 12పల్లె వెలుగు మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామానికి చెందిన 25 మంది భక్తులు తిరుపతి తిరుమల కొండల్లో కొలువైనకలియుగదైవంశ్రీ వెంకటేశ్వర స్వామి వారి మొక్కులు తీర్చుకునేందుకు కాలినడకన స్వామివారి దర్శనానికిబయలుదేరారు ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ కలియుగదేమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి కాలినడకన వెళుతున్న ఎలాంటి ఇబ్బందులను లేకుండా స్వామివారి ఆశీర్వాదం అనుగ్రహం మాకు దక్కిందని వారన్నారు ,సనాతన హిందూ ధర్మ ఆచారాలను పాటిస్తూ గతంలో మాపూర్వీకులు స్వామివారిని దర్శించుకునే వారని వారన్నారు, అలాంటి సంప్రదాయాలను మరలకొనసాగిస్తున్నామని వారన్నారు, ఎనిమిది రోజులకు స్వామివారి చెంతకు చేరుకొని స్వామివారిని దర్శించుకుంటామని వారు తెలిపారు,

# వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉంటుంది

**-చంద్రబాబు సూచనతోనే వక్ఫ్ బిల్లు జేపిసికి**
**-టిడిపి సూచించిన సవరణలకు ఆమోదం మా విజయమే**
**-రెండు నాలుకల ధోరణి వైసీపీదే**
**-లోక్ సభలో వ్యతిరేకించి రాజ్యసభలో ఓకే చెప్పిన వైసిపి ఎంపీలు**
**-కూటమి ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు హాస్యాస్పదం**
**-టిడిపి చేపట్టిన విప్లవాత్మకమైన సంస్కరణలతోనే మైనారిటీలకు మేలు**
**-2025-2026 కు రూ.5434 కోట్ల బడ్జెట్ తో మైనారిటీల సంక్షేమానికి భారీ బడ్జెట్**
**-వైసిసి చేస్తున్న విమర్శలపై నిప్పులు చెరిగిన మంత్రి ఫరూక్**
**-మైనార్టీల సంక్షేమానికి అమలు చేస్తున్న విధానాలను వివరించిన మైనారిటీ మంత్రి**
**-అంశాల వారి ప్రశ్నలకు సవివరంగా సమాధానాలు పేర్కొన్న మంత్రి ఫరూక్**



అమరావతి ఏప్రిల్ 12.పల్లె వెలుగు రెండు నాలుకల ధోరణి తెలుగుదేశం పార్టీ రక్తంలోనే లేదని, టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ హయాం నుండి, నేటి దార్శనిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం కోసం స్పష్టమైన విధానాలను తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయడం జరుగుతున్నదని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.వక్ఫ్ సవరణ చట్టం ఆమోదం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతోనే బిల్లు ను కేంద్ర ప్రభుత్వం జేపిసి కి పంపడం జరిగిందని, టిడిపి సూచించిన సవరణలలో నాలుగింటిని ఆమోదించడం, ముస్లిం మైనార్టీల పక్షాన టిడిపి స్పష్టమైన పోరాట నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. రెండు నాలుకల ధోరణితో వక్ఫ్ బిల్లుకు లోక్ సభలో వ్యతిరేకించి, రాజ్యసభలో మద్దతుగా ఓటేసిన వైసిపి, ఆ పార్టీ నాయకులు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తుండడం హాస్యాస్పదంగా ఉందని ఫరూక్ ఎద్దేవా చేశారు.వక్ఫ్ బిల్లు విషయంలో తెలుగుదేశం పార్టీ అనుసరించిన విధానాలు, రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి చంద్రబాబు సారథ్యంలో ఇస్తున్న అత్యంత ప్రాధాన్యత, దేశంలోనే మైనార్టీల సంక్షేమానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందడానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పష్టమైన విధానాలను మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విశదీకరించారు. అంశాల వారీగా పలు ప్రశ్నలకు స్పష్టత తో కూడిన సమాధానాలను మంత్రి వెల్లడిస్తూ, టిడిపి పై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.లి

అంశాల వారిగా మంత్రి ఫరూక్ సమాధానాలు

1.ఇటీవల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి సవరణలు చేసింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ కూడా కొన్ని అభ్యంతరాలు లేవదీసిందంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి ?లి

**మంత్రి జవాబు :** ఈ సవరణలలో కొన్ని అవసరమైనవి ఉన్నాయి కొన్ని అనవసరమైనవి, కొన్ని మార్చ వలసినవి ఉన్నాయి. అందువల్లనే మా తెలుగుదేశం పార్టీ కొన్ని అభ్యంతరాలను లేవదీసి, వక్ఫ్ అమెండ్ మెంట్ బిల్లును జేపీసి కి రెఫర్ చేయవలసిందిగా కోరింది. మా పార్టీ కోరిక మేరకు బిల్లును జేపీసి కి రెఫర్ చేయడం జరిగింది. లేకపోతే ఆనాడే అన్ని సవరణలతో బిల్లు చట్టం అయిపోయి ఉండేది.లి

2.జేపిసి ముందు మీ అభిప్రాయాలు వ్యక్తం చేశారా?లి

మంత్రి జవాబు : ప్రజా ప్రతినిధులు, అధికారులు, న్యాయవాదులు, ఇస్లామిక్ స్కాలర్లు, మేధావులు తో కూడిన బృందాన్ని హైదరాబాదులో జరిగిన జేపీసి సమావేశానికి మా ప్రభుత్వం పంపడం జరిగింది. మా బృందం వారి వాదనలను ధీటుగా జేపీసి కి విన్నవించడం జరిగింది.లి 3. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వారితో మరియు వివిధ జమాత్ ల పెద్దల తో కూడా ఈ సవరణలపై మీ ప్రభుత్వం చర్చించినట్లుగా తెలిసింది. ఇది వాస్తవమేనా ?

**మంత్రి జవాబు :** అవును వాస్తవమే. ఆల్ ఇండియా పర్సనల్ లో బోర్డు వారు వివిధ జమాత్ ల పెద్దలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, మైనార్టీ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి వక్ఫ్ బిల్లు పై వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాల్సిందిగా కోరగా నేను ముఖ్యమంత్రి ని వారి విజ్ఞప్తి గురించి తెలపగా వెంటనే అంగీకరించి వారితో సమావేశమై వారి అభిప్రాయాలను చంద్రబాబు తెలుసుకోవడం కూడా జరిగింది.లి

4.జేపీసి వారు మీ పార్టీ అభిప్రాయాలను, అభ్యంతరాలలో కొన్నింటికి అంగీకరించి సవరణలను సవరించినట్లుగా తెలిసింది. వాటిని వివరిస్తారా ?లి

**మంత్రి జవాబు :** కూటమి ప్రభుత్వం తరఫున సవరణలు సూచించాము. సవరణలకు ఆమోదం పడింది. "వక్ఫ్ బై యూజర్" అనే ప్రొవిజన్ ను, వెనుకటి కాలానికి కూడా వర్తించే విధంగా (%=వ్ఫీశీంజూవఖ్ఒజవశ్రీ.ఎ%) పూర్తిగా తొలగించాలని సిఫారసు చేసింది. దీనికి మేము అభ్యంతరం తెలిపాము. వక్ఫ్ బై యూజర్ అనగా మతపరమైన, లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం ఒక ఆస్తిని దీర్ఘకాలంనుండి ఉపయోగిస్తున్నప్పుడు, అధికార పత్రాలు లేకున్నా ఆ ఆస్తిని వక్ఫ్ గా గుర్తించడం. (ఉదాహరణకు చాలా కాలం నుండి మసీదులు, ఈద్గాలు, దర్గాలు, ముసాఫిర్ ఖానాలు, ఖబరస్తాన్ లు, పీర్ల చావిడీలు, గ్రామనత్తంలోగాని, ఇతర ప్రభుత్వ భూములలో గాని, దేవాలయాలు, కోనేర్లు, చర్చిలు, శ్మశాన వాటికలతోపాటు ఉండడం మీరు చూసే ఉంటారు. అక్కడున్న ప్రజల మతపరమైన అవసరాలు తీర్చడం కోసం పాలకులు ఇవన్నీ ఏర్పాటు చేసేవారు లేక ఏర్పాటుకు వీలు కల్పించేవారు. ఇప్పుడు కూడా ప్రభుత్వాలు ఈ పనులు చేస్తున్నాయి). ఈ విధంగా వినియోగంలో ఉన్న వాటికి "వక్ఫ్ బై యూజర్" అనే ప్రొవిజన్ ను %=వర్తీశీంజూవఖ్ఒజవశ్రీ.ఎ% తొలగించినట్లయితే విపరీతమైన సమస్యలు, వ్యతిరేకతలు, నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ఈ సవరణలను ఉపసంహరించుకోవాలని మా పార్టీ కోరగా, జేపీసి మరియు కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకొని ఇదివరకే ఉన్న ఇటువంటి ఆస్థులు ఈ వక్ఫ్ సవరణల చట్టం 2025 అమలులోకి వచ్చేనాటికి రిజిష్టరైనచో, వివాదంలో లేని ఇటువంటి ఆస్థులన్నీ వక్ఫ్ ఆస్థిగానే ఉంటాయని సవరించడం జరిగింది. దీనివలన పెద్ద విపత్తు తొలగిపోయినది. ఇది మా పార్టీ మరియు ప్రభుత్వం సాధించిన ఘన విజయం. వక్ఫ్ భూముల సర్వే ఇప్పటిదాకా వక్ఫ్ సర్వే కమిషనర్ నిర్వహించేవారు. ఇప్పుడు ఈ బాధ్యతలను సర్వే కమిషనర్ కు బదులుగా కలెక్టర్లు రెవెన్యూ చట్టాలను అనుసరించి నిర్వహించాలని సవరించడం జరిగింది. అయితే ఫలానా ఆస్థి వక్ఫ్ లేక ప్రభుత్వ భూమియా అనే సందిగ్ధత కలిగినప్పుడు రెవెన్యూ శాఖకు చెందిన కలెక్టర్ పై పక్షపాత ఆరోపణలు తలెత్తే అవకాశం ఉన్నందున, ఇటువంటి కేసులను కలెక్టర్ కంటే ఉన్నత హోదా గల డిజిగ్నేటెడ్ అధికారికి అప్పగిస్తే బాగుంటుందని మా పార్టీ సూచించగా, మా ఈ సూచనను జేపీసి మరియు కేంద్రం కూడా పరిగణలోకి తీసుకొని ఆ విధంగా మార్పు చేసింది. ఈ విధంగా నిష్పాక్షిక నిర్ధారణ జరిగేలా మా పార్టీ కృషి చేసింది. ఇప్పటివరకు రిజిస్టరైన భూములన్నింటి వివరాలను ఈ కొత్త సవరణల చట్టం అమలులోకి వచ్చిన తరువాతి 6 నెలల లోపల సెంట్రల్ ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలనే కొత్త నిబంధనను బిల్లు తీసుకొని వచ్చింది. అయితే ఇంత తక్కువ సమయంలో కొన్ని కారణాలవల్ల నమోదు చేయడం వీలు కాకపోవచ్చని, సమయాన్ని పెంచాల్సిందిగా మా పార్టీ చేసిన సిఫారసు మేరకు జేపీసీ, మరియు కేంద్రం సానుకూలంగా స్పందించి తగిన కారణముంటే మరో 6 నెలలు వరకు గడువు పొడిగించడానికి వీలు కల్పించింది. వక్ఫ్ ట్రిబ్యునల్ సభ్యుల సంఖ్య ప్రస్తుతం 3 అయితే, మూడవ సభ్యుడిగా ఉండాల్సిన ముస్లిం లా మరియు జురిస్ప్రుడెన్స్ పై మంచి అవగాహన ఉన్న వ్యక్తిని తొలగిస్తూ ఇద్దరు సభ్యులు చాలు అని బిల్లులో సవరణ ప్రతిపాదించారు. అయితే ఇది మతపరమైన అంశాలకు చెందినదని అందువల్ల ఈ 3 వ సభ్యుడి అవసరం ఎంతైనా ఉందని మా పార్టీ నొక్కి వక్కాణించడంతో జేపీసీ, మరియు కేంద్ర ప్రభుత్వం దీనికి సమ్మతించి సభ్యుల సంఖ్య 3 ను యథాతథంగా ఉంచింది. ప్రతిపాదిత సవరణల పై మా పార్టీ లేవనెత్తిన అభ్యంతరాల వల్లే వక్ఫ్ సంరక్షణకు అనుకూలంగా పై మార్పులు కొత్త చట్టంలో పొందుపరచబడ్డాయని, దానివల్ల నష్ట నివారణ జరిగి ఎంతో మేలు కలిగిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.లి

5. సవరణలలో కొన్ని అనవసరమైనవని అన్నారు. ఏమిటవి ? మంత్రి జవాబు : కొన్ని ఉన్నాయి. ప్రధానమైనది ఏమిటంటే సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ లో కానీ, వక్ఫ్ బోర్డుల్లో కానీ, అధికారులను మినహాయించి, మిగతా సభ్యులలో కనీసం ఇద్దరు నాన్ - ముస్లిం సభ్యులు ఉండాలన్న నిబంధన. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు మా పార్టీ పాలసీ అయిన "ఒక మతానికి సంబందించిన మతపర విషయాలలో మరో మతం వారి జోక్యం తగదు" అనే పాలసీకి విరుద్ధం. దీనిపైన మేం చేసిన అభ్యంతరాలను ఎందుకో పరిగణలోకి తీసుకోలేదు. బహుశా ఇతర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అభ్యంతరాలు లేకపోవచ్చు. ఏది ఏమైనా వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉండేటట్లు మా ముఖ్యమంత్రి గారు చూస్తారనే పూర్తి విశ్వాసం నాకుంది. 6.సవరణలలో కొన్ని మంచివి ఉన్నాయని అన్నారు ఏమిటవి ?

**మంత్రి జవాబు :**ి.వక్ఫ్ వివరాలనన్నింటిని కొత్త చట్టం అమలులోని వచ్చిన తరువాతి 6 నెలల లోపల ఖచ్చితంగా, సమగ్రంగా సెంట్రల్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని గడువు విధించారు. (సరైన కారణముంటే మరికొంత గడువు దొరుకుతుందనుకోండి). దీనివలన పారదర్శకత, ప్రజా సమాచారం మరియు జవాబుదారీతనం పెరిగి వక్ఫ్ ఆస్థుల నిర్వహణలో విశ్వాసం పెరుగుతుందిీ.ఆగాఖాన్ వక్ఫ్, బోహ్రా వక్ఫ్ లు ఉన్న రాష్ట్రాలలో వారికోసం ప్రత్యేక వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయడానికి లేక వక్ఫ్ బోర్డులో వారికీ ప్రాతినిధ్యం కల్పించడానికి ఈ సవరణలు దోహదం చేస్తాయిీ. వక్ఫ్ బోర్డులో ఉండాల్సిన ముస్లిం సభ్యులలో కనీసం ఒక ముస్లిం వెనుక బడిన వర్గాలకు చెందిన వాడై ఉండాలనే స్పష్టమైన నిబంధన బాగుంది. పాత చట్టంలో కూడా వెనుక బడిన వర్గాలకు చెందిన ముస్లింని తీసుకోవడానికి అవకాశం ఉన్నా, స్పష్ంగా పేర్కొనబడలేదు.లి7.వక్ఫ్ బోర్డుల్లో కనీసం ఇద్దరు మహిళా సభ్యులుండాలని నిబంధన ఉన్నందువల్ల మహిళలకు ప్రాతినిధ్యం కలిగి మహిళా సంక్షేమానికి దోహదపడుతుందని అంటున్నారు. ఇది సమంజసమే కదా!లిమంత్రి జవాబు : ఇది కొత్తదేమీ కాదు. ఈ అంశం చట్టంలో ఇదివరకే ఉంది. ప్రస్తుత మన రాష్ట్ర వక్ఫ్ బోర్డు లో కూడా ఇద్దరు మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఉండడం మంచిదే.లి8.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో మీ పార్టీ, మీ ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాల వల్ల వక్ఫ్ ఆస్థులకు ఎక్కువగా నష్టం జరగకుండా నివారించగలిగారు. ఇది గాక మైనార్టీల సంక్షేమానికి మీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?లిమంత్రి జవాబు : టీడీపీ ఆవిరావం నుండి మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. 1985 లో స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థాపించాం. 1996 లో మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనరేట్ ని ఏర్పాటు చేశాం. అదే సంవత్సరం ఉర్దూను రెండో అధికార భాష గా చేశాం. 1999 లో వక్ఫ్ సర్వే కమిషనరేట్ ఏర్పాటు చేశాం. హజ్ కమిటీ అక్ట్ 2002 ననుసరించి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర హజ్ కమిటీని ఏర్పాటు చేశాం. అన్ని సదుపాయాలతో దేశంలోనే తలమానికంగా నిలిచిన హజ్ హౌస్ ని హైదరాబాదులో నిర్మించాం. కడపలో కూడా హజ్ హౌస్ నిర్మించాం. ఆంధ్ర ప్రదేశ్ నూర్ బాష/దూదేకుల కో ఆపరేటివ్ ఫెడరేషన్ ని త్వరలో 100 కోట్ల కార్పస్ ఫండ్ తో కార్పొరేషన్ గా మార్చే ప్రక్రియ తుది దశలో ఉంది. 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి మైనారిటీల కోసం రూ. 5434.43 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించాం. మా పార్టీ, మా నాయకులు స్వర్గీయ ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మతసామరస్యానికి, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసి మైనారిటీలు ఎటువంటి శాంతి భద్రతల సమస్య లేకుండా సుఖ శాంతులతో జీవించడానికి మార్గం సుగమం చేసారు.లి

9.రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం మీ కార్యచరణ ఏమిటి..?లి

మంత్రి జవాబు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి నేటి వరకు రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే. ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలతో కూడిన కార్యాచరణ అమలు చేయడంతోనే ఇది సాధ్యమైంది.వక్ఫ్ రాబడి పెంచడం కోసం, వక్ఫ్ భూములను రక్షించడం కోసం వక్ఫ్ భూములను లీజుకివ్వడమేకాకుండా ఎన్నో షాపింగ్ కాంప్లెక్సు, ముసాఫిర?నాలు/ శాదిఖానాలు నియోజక వర్గ స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలో, ప్రధాన పంచాయతీల స్థాయిలో కూడా వేల కోట్లు వెచ్చించి నిర్మించాం.కర్నూలు,కడప, అనంతపురం, హిందూపురం, నరసరావు పేట , అమలాపురం, కావలి, జగ్గయ్యపేట, గుంటూరు, మదనపల్లిలో భారీ షాపింగ్ కాంప్లెక్స్ మీరు చూడవచ్చు. అలాగే 16 కోట్ల రూపాయలతో మూసఫిరా?న విజయవాడ లో నిర్మించాం. పైగా లెక్కలేనన్ని మసీదులు నిర్మించాం. ఎన్నో ఈద్గాలు, దర్గాలు, ఖబరస్తాన్లు, అభివృద్ధిపరిచాం. అవసరమైన చోట వాటికి ప్రభుత్వభూములు కేటాయించాము. వక్ఫ్ 2వ సర్వే చేపట్టి మొదటి సర్వే తరువాత ఆవిర్భవించిన కొత్త వక్ఫ్ ఇన్స్టిట్యూషన్స్, ఆస్తులను చట్టం మేరకు వక్ఫ్ గా ప్రకటించి అదనంగా 1696.03 ఎకరాల వక్ఫ్ ఆస్తులను పెంపొందించడం జరిగింది. వక్ఫ్ బోర్డుకు గ్రాంట్ల రూపంలో వేల కోట్లు ఇచ్చాం. ఈ విధంగా వక్ఫ్ ను అభివృద్ధిపరచడమే కాదు పెంపొందించడం కూడా జరిగింది. పేద మైనారిటీల ఆర్థిక స్వావలంబనకోసం వేలాది కోట్ల సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేశాం. నైపుణ్యాభివృద్ధి శిక్షణలు వేలకొద్దీ నిర్వహించాం. మైనారిటీల విద్యాభివృద్ధికి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేశాం. స్కాలర్షిపులు ఇస్తున్నాం, ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తున్నాం . విదేశీ విద్యా పథకం ద్వారా వేలాది మంది విద్యార్థులు విదేశాల్లో డిగ్రీ/పీజీ కోర్సులు చదివేందుకు అవకాశం కల్పించాం.ఐఏఎస్, ఐపీఎస్ లాంటి పోస్టుల కోసం నిర్వహించే ప్రఖ్యాత సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ కి పోటీ పడేందుకు వేలాదిమంది పేద అభ్యర్థులకు బెస్ట్ కోచింగ్ ఇన్స్టిట్యూషన్లలో శిక్షణ ఇప్పించాం. వేలాది ముస్లిమ్ అవివాహిత యువతుల వివాహాలకు దుల్హన్ పథకం కింద ఆర్థిక సహాయం చేశాం. ఆదాయం లేని మసీదుల ఇమాం, మౌజన్లకు నెలవారీ గౌరవవేతనాలిచ్చే పథకాన్ని కూడా మేమే ప్రవేశ పెట్టాం. అర్హులైన ఇమామ్లను ఖాజీలుగా కూడా నియమిస్తున్నాం. అదేవిధంగా క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి పాటుపడినాం. గుంటూరులో క్రిస్టియన్ భవనం కోసం 16 కోట్లు మంజూరు చేసి 10 కోట్లు విడుదల చేశాం. గత మా ప్రభుత్వ పథకాలన్నీ పునః ప్రారంభిస్తాం. ఎన్ టి ఆర్, చంద్రబాబు నాయుడు ల నేతృత్వంలో మైనారిటీలకోసం రాష్ట్రంలో చేసినంత అభివృద్ధి ఈ దేశంలో వేరే ఏ నాయకుడు చేయలేదని నేను ఘంటాపథంగా చెబుతున్నాను.లి

10. కూటమి ప్రభుత్వం పై వైసీపీ చేస్తున్న విమర్శలు మాటేమిటి..?లి

మంత్రి జవాబు: గత ఐదేండ్లలో ఐదు పైసలు కూడా మైనారిటీల అభివృద్ధికి విదల్చని వైసీపీ ప్రభుత్వం అసత్యపు మాటలతో మా మీద అక్కసు వెళ్లగక్కడం విడ్డూరంగా ఉంది. మేమేమి చేసామో ప్రజలకు బాగా తెలుసు. వైసీపీ అరాచక పాలనపై రాష్ట్ర ప్రజలంతా విరక్తితో గత ఏడాదిలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి ప్రజలంతా పట్టం కట్టారు. అధికారంలోకొచ్చిన నాటినుండి రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలంతా అభినందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీరి?ంచుకోలేక, కళ్ళున్న కబోదిలా వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయి. వైసీపీ రక్తంలోనే రెండు నాలుకల ధోరణి ఉంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో చేసిన అరాచకం ఇంకా చాలదన్నట్లు, మళ్లీ అధికారంలోకి వస్తామని వైసిపి పగటి కలల ప్రగల్భాలు చూసి జనం కూడా నవ్వుకుంటున్నారు.వక్ఫ్ ఆస్తులు ముమ్మాటికీ ముస్లింల చేతుల్లోనే ఉంటాయి. ముస్లిం సమాజం ఈ విషయంలో ఎలాంటి అపోహలకు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.ఏ నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారో.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 . పల్లె వెలుగు):ఈ నెల 14 తేదీ రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ సెలవు దినమైన సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## యువతను మంచి మార్గంలో నడిపేది క్రీడలే



కొత్తపల్లి - పల్లె వెలుగు ప్రస్తుత సమాజంలో ఉన్న యువత చెడు మార్గాల నుంచి మంచి మార్గంలో నడిపేది క్రీడలే అని కొత్తపల్లి సి ఎస్ ఐ సంఘం పాస్ట్రేట్ చైర్మన్ రెవ.బి భరత్ దివాకర్ బాబు టిడిపి క్లస్టర్ కోఆర్డినేటర్ లింగ స్వామి గౌడ్ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ తెలిపారు. శనివారం మండలంలోని శివపురం గ్రామంలో దళిత కాలనీ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉన్న యువత చెడు మార్గాల నుంచి మంచి మార్గంలో నడిపేది క్రీడలే అన్నారు. ప్రతి యువకుడు చెడు వ్యసనాలకు బానిసలు కారాదు అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న యువత క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలి అన్నారు. యువకులు చదువుతోపాటు క్రీడలు ఆడాలన్నారు. క్రీడలు ఆడడం వల్ల చదువులో రాణించేందుకు దోహదపడతాయన్నారు. శివపురం గ్రామంలో ఈస్టర్ పండగ సందర్భంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాగార్జున దళిత కాలనీ పెద్దలు ఏసన్న వెంకటేశులు విజయ్ కుమార్ యువకులు ప్రవీణ్ రాజేష్ సురేష్ ఓబులేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## 21 వ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దాసి రమేష్



జూపాడుబంగ్లా మార్చి 12 పల్లె వెలుగు మండల కేంద్రంలోని ఏపీఆదర్శ పాఠశాలలో2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి లో ప్రవేశ పరీక్ష ఈనెల 21న సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ దాసి రమేష్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం పది గంటల నుండి 12గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఆదర్శ పాఠశాలలో బోధన మధ్యమం ఆంగ్లంలో ఉం డును, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష సమయం కంటే 30 నిమిషాల ముందు పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకుని రావాలని కోరారు.

## ఎస్.ఆర్.ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు


### అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు..



మర్రిపాడు ఏప్రిల్ 12 పల్లె వెలుగు : మర్రిపాడు మండల కేంద్రంలోని ఎస్. ఆర్.ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం నాడు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, మాజీ ప్రిన్సిపల్ హనుమంత రాజు, ఎం ఆర్ జి రాజేంద్రకుమార్, అక్షర పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రఫీ విచ్చేయడం జరిగింది. వార్షికోత్సవ వేడుకలు భాగంగా చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో తల్లిదండ్రులను, చూపరును ఆకట్టుకునే విధంగా కన్నుల పండుగల వాతావరణం నడుమ కోలాహలంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థుల కు ఇటీవల ఆటల పోటీలో కార్యక్రమాలు నిర్వహించి వాటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు మరియు ప్రస్తుత సంవత్సరముకు గాను తమ పాఠశాలనందు విద్యలో మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికలను అందించడం.ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మహబూబ్ బాషా మరియు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.



## ఇంటర్మీడియట్ ఫలితాలలో నందవరం మోడల్ స్కూల్ నందు 86 శాతం ఉత్తీర్ణత







మర్రిపాడు ఏప్రిల్ 12పల్లె వెలుగు: శనివారం నాడు వెలువడిన ఇంటర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు 86 శాతం ఉత్తీర?త సాధించినట్లు నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి. లక్ష్మీ నారాయణ తెలిపారు.సీనియర్ ఎంపీసీలో చైతన్య 912మార్కులు,మహిత 909 మార్కులు,తులసి 904 మార్కులు,బైపీసీలో సమీర 809మార్కులు,జూనియర్ ఎంపీసీలో జ్ఞాపిక 397 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు.

# జాతీయ మూర్చ వ్యాధి దినోత్సవ ఉచిత వైద్య శిబిరం



**-సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్, హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సంయుక్త నిర్వహణ**

**-వైద్య సేవలు అందించిన ప్రముఖ నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటస్వామి**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 . పల్లె వెలుగు ):శనివారం జాతీయ మూర్ఛ్వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ సహకారంతో స్థానిక డేనియల్ పురం గేట్ దగ్గర ఉన్న సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్, హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సంయుక్త నిర్వహణలో ఉచిత మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ పనీల్, సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు డాక్టర్ హరినాధ రెడ్డి, యశోద ఆసుపత్రి నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి క ృష?, డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ నంధ్యాలలో పలువురు వైద్యులు వివిధ సందరాలు పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా దివ్యాంగులకు, వ ృద్ధాశ్రమాలలో ఉన్న వ ృద్ధులకు, దేశ రక్షణలో సైన్యం,వాయుసేన, నేవీలలో పనిచేస్తున్న సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు నంద్యాల ఐఎంఏ తరపున నంద్యాల పట్టణ వైద్యులు ఉచిత ఓపిడి సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. డాక్టర్ వెంకటస్వామి మాట్లాడుతూ మూర్ఛ లక్షణాలు కనిపించినప్పుడు సరైన పరీక్షలు చేయించుకుని వ్యాధి స్థాయిని నిర్ధారించి సరైన మందులు క్రమం తప్పకుండా



వేసుకోవడం ద్వారా మూర్ఛ వ్యాధి నుండి వచ్చే సమస్యలను నివారించవచ్చున్నారు. డాక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రి తరపున వైద్య శిబిరాలు భవిష్యత్తులో కూడా నిర్వహించి పేదలకు సేవలు అందిస్తామని అన్నారు. డాక్టర్ వెంకటస్వామి దాదాపు 150 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెదడు గ్రాఫ్ పరీక్షను(ఈ ఈ జి) ఉచితంగా నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరం నిర్వహణలో బాలజీ నర్సింగ్ హెూమ్ సిబ్బంది మధు, ఖాదర్, యశోద ఆసుపత్రి బాబయ్య పాల్గొన్నారు.

# ఇంటర్ లో బాలికల హవా





జూపాడుబంగ్లా మార్చి12 పల్లె వెలుగు
జూపాడు బంగ్లా మండలం లోని మోడల్ స్కూల్లో ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మొదటి స్థానాలను గెలుచుకోవడం విశేషం ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాలలో మోడల్ స్కూల్ కాలేజీకి చెందిన ఏ. పూజిత (బైపిసి )1000 మార్కులకు గాను 955 మండలంలోని ప్రథమ స్థానము నిలిచింది. కే. ప్రణతి1000 మార్కులకు గాను947 రెండవ స్థానంలో నిలిచింది. ఎం. అనిత (ఎంపీసీ )1000 మార్కులకు గాను 831 మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానాన్ని పొందింది. చేయడం జరుగుతుంది. ఏ.అశ్విని (ఎంపీసీ )382/470 ప్రణీత్ కుమార్ (బైపిసి)373/440 మార్కులు సాధించే మండలంలోని ప్రథమ స్థానాలను సాధించారు. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ లెక్చరర్లు మార్కులు సాధించినందుకు తదితరులు అభినందనలు తెలిపారు.

# ఐఐఐటీ లో స్పోర్ట్స్ కోట విద్యార్థులకు అన్యాయం



**0.5 రిజర్వేషన్ అమలు అన్యాయం.**

**74 జీవో అమలు చేయాలి....**

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్....**

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 12
ప్రొద్దుటూరు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రభుత్వ హాస్టల్ నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా యూత్ అడ్వాన్స్మెంట్ టూరిజం కల్చర్ క్రీడలు శాఖ 9-8-2012 74 జీవో ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం శాఖలు,విద్యాసంస్థలు ,స్థానిక సంస్థలు, కార్పొరేషన్ బోర్డులు, అధికారులు, గ్రంథాలయ సంస్థలు, మార్కెట్ కమిటీలు మరియు ఇతర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేయబడి అన్ని స్థాయిలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రెండు శాతం 2% స్పోర్ట్స్ కోట రిజర్వేషన్ ఉంటుందని ప్రభుత్వం తెలియజేసింది, అయితే ఈరోజు రాయలసీమ వ్యాప్తంగా ఉన్న ఒకే ఒక్క ట్రిబుల్ ఐటీ లో 0.5% స్పోర్ట్స్ క్రీడాకారులకు రిజర్వేషన్ అమలు అవుతుందని 200 విద్యార్థులలో ఒక్క సీటు మాత్రమే వర్తిస్తుందని అయితే 74 జీవో అమలు అయితే 100కు 20 సీట్లు అమలు అవుతాయని స్పోర్ట్స్ కోటా విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా వారు విమర్శించారు, స్పోర్ట్స్ కోట విద్యార్థులకు న్యాయం జరగకుండా, ట్రిబుల్ ఐటీ లో ఇవన్నీ జరగకుండా,చెవుడు, హ్యాండీక్యాప్ ఇటువంటివి లేకపోయినా సంబంధిత డాక్టర్ల దగ్గర సదరం సర్టిఫికెట్లు తెచ్చుకొని దొంగ దారిలో సర్టిఫికెట్లు తెచ్చుకొని కొంతమంది విద్యార్థులు సీట్లు పొందుతున్న వారికే ప్రిఫరెన్స్ ఇస్తున్నారని వారు తెలియజేశారు, కూటమి రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ కోట విద్యార్థులకు క్రీడాకారుల అభ్యున్నతి క ృషి చేస్తామని 3% రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు జీవో అమలు కాని పరిస్థితి ఉన్న జీవోలను ఇంప్లిమెంట్ చేయలేని ప్రభుత్వాలు 3% పర్సెంట్ ఏ విధంగా అమలు చేస్తారని వారు విమర్శించారు, తక్షణమే కూటమి రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లా ట్రిబుల్ ఐటీ కళాశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి స్పోర్ట్స్ కోట విద్యార్థులకు 74 జీవో ప్రకారం 2% రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని అదేవిధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రీడాకారులకు 3% రిజర్వేషన్ ఇస్తామని ఇంతవరకు జీవో వదల్లేదు తక్షణమే దీనిని కూడా ఇంప్లిమెంట్ చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి విద్యాశాఖ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# హుస్సేన్ బాష కు ఘన సన్మానం

**-ఆల్ మాదద్ ఫౌండేషన్**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 .పల్లె వెలుగు ):నంద్యాల బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికలలో అధ్యక్షులు గా ఎన్నికైన సీనియర్ న్యాయవాది హుస్సేన్ బాష ని ఆల్ మాదద్ ఫౌండేషన్ ఛైర్మెన్ ఆకుమల్ల రహీమ్ మరియు వారి మిత్ర బ ృందం ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భముగా ఆల్ మాదద్ ఫౌండేషన్ ఛైర్మన్ ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ ముస్లిం సామాజిక వర్గం లో న్యాయవాది వృత్తిలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించి, వివాదా రహితుడుగా మంచి పేరు సంపాదించుకున్నారని, గతములో %ఘుఎట% బోర్డ్ డైరెక్టర్ గా కూడా సేవాలాందించారని, మంచి సేవా గుణం కల్గిన వ్యక్తి మన హుస్సేన్ బాష సార్ అని, అలాంటి మంచి భావజాలం కల్గిన వ్యక్తిని నంద్యాల న్యాయవాదులు బార్ అసోసియేషన్ కు అధ్యక్షులు గా ఎన్నుకోవడము. మంచి పరిణామము. నంద్యాల బార్ అసోసియేషన్ చరిత్రలో మొట్టమొదటి ఒక ముస్లిం మైనార్టీ అభ్యర్థి అధ్యక్షులు గా ఎన్నిక కావడం ముస్లిం సమాజానికే గర్వకారణం అని, వీరి గెలుపు కు సహకరించిన ప్రతి న్యాయవాదికి మా ఆల్ మాదద్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక క ృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆకుమల్ల రహీమ్ తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్ బాష మాట్లాడుతూ నన్ను అభినండిచాడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలుపుతూ, నా మీద నమ్మకముతో అధ్యక్షులు గా ఎన్నుకున్న న్యాయవాదిలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిజాయతి తొ సేవాలాందించి నంద్యాలకు ప్రత్యేక పేరు తెచ్చేవిధముగా క ృషి చేస్తానని తెలుపుతో ఆల్ మాదద్ ఫౌండేషన్ సభ్యులందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆల్ మాదద్ ఫౌండేషన్ సభ్యులు నబి రసూల్, రహంతుల్లా, మౌలాలి, అబ్దుల్ మస్జీద్, మరియు చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రాచమల్లు సంచలన కామెంట్స్







ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 12
ప్రొద్దుటూరు లొ ద ృతరాష్ట్రుడి పాలన ?ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి పాలన లో పొద్దుటూరు ప్రజలు అవస్థలు ?కొడుకు కొండారెడ్డి కి 1000 కోట్ల దోచి పెట్టాలనే ఎమ్మెల్యే వరద పనులన్నీ బట్టబయలు చేసిన కొండారెడ్డి శివచంద్రారెడ్డి ల చీకటి ఒప్పందం ..?అడుగుకు లక్ష ఇస్తే నీ స్థలం సేఫ్...?అది డికేటీ అయినా, పట్టాభూమి అయినా సరే..... అదే డబ్బులు ఇవ్వకుంటే పట్టా భూమినైనా పడగొట్టి తీరుతారు. ఉదాహరణకు సావిత్రి అక్కడి...... అదే బస్టాండ్ ఆవరణలో ఉన్న శివచంద్ర రెడ్డి కాంప్లెక్స్ మటుకు మార్కింగ్ ఇచ్చి మరి నిలుపుదల....

ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని బస్టాండ్ వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి మార్కింగ్ ఇచ్చి ఉన్న శివచంద్ర రెడ్డి గారి కాంప్లెక్స్ నిలుపుదల చేయడం , ఎవరైతే అడుగుకు లక్ష ఇస్తారో వారి స్థలాలు తగలకపోవడం ,అలాగే పట్టా భూమి మీద నిరుపేదలు ఇల్లు కూలిచి చేయడం వంటి పరిణామాలను ఆయన స్వయంగా పర్యటించి తెలుసుకున్నంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ మూలకంగా స్పందిస్తూ అధికారులపై న్యాయపరంగా చర్యలు తీసుకొని సావిత్రమ్మకు న్యాయం చేయకపోతే ఆమరణ నిరాహారదీక్ష పూనుకునేందుకు సిద్ధమని ఆయన తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి గారితో పాటు పలువురు కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ విభాగ అధ్యక్షులు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ప్రజాస్వామ్యానికి పట్టం కట్టినది శ్రీమద్రామాయణం

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 . పల్లె వెలుగు ):ప్రజల అభిమతం మేరకే దశరధుడు శ్రీరాముడిని రాజుగా ప్రకటించాడని, అలాగే సగర చక్రవర్తి కుమారుడైన అసమంజుడు రాజు కావడాన్ని ప్రజలు అంగీకరించని పక్షంలో ప్రజాభిప్రాయానికి విలువనిచ్చి తండ్రి అయిన సగరుడు తన కుమారుడిని రాజ్యం నుండే తరిమి వేశాడని, ప్రజాస్వామ్యం యొక్క విలువను చాటిన సద్గ్రంధం శ్రీమద్రామాయణం అని, అందుకే యుగాలు మారినా తరాలు మారినా శ్రీమద్రామాయణానికి అంతటి ఆదరణ అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం, వీరాయిపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్క ృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శ్రీమద్రామాయణంపై వివరించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై జి.భానోజీరావు చేసిన ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకులు చంద్రశేఖర్, పురోహితులు యంబాయి పవనయ్య, పూజారి తిరుమలేశ్వర రెడ్డి, భజన మండలి సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుంకన్న, యం. శ్రీనివాసులు రెడ్డి, హనుమంతు రెడ్డి, యు.శ్రీనివాసులు రెడ్డి, రాఘవరెడ్డి, క ృషా?రెడ్డి, యం. చిన్నస్వామి రెడ్డి, యం. రామేశ్వర రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో మాత ృమూర్తులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ దేవస్థానం పునః నిర్మాణం కోసం సహాయం అందించిన మిత్ర బృందం






నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 . పల్లె వెలుగు ):నంద్యాల : చామకాల్వ దెగ్గర గాల శ్రీ లక్ష్మి నరసింహ దేవస్థానం పునః నిర్మాణం దాతలు లేక మధ్యలో ఆగిపోవడంతో కూరకు రాజపవన్ ని సంప్రదించిగా వారి మిత్ర బ ృందం అయిన లయన్స్ క్లబ్ యువజన విభాగం,శ్రీ లక్ష్మి గణేష్ యూత్ మరియు మిత్రుల సహాయం తో సుమారు 26,000/- విలువ చేసే 100 బస్తాల సిమెంట్ దేవస్థానంకు అందించారు. ఈ సందర్భంగా మిత్ర బ ృందం మాట్లాడు దేవస్థానంకు నిర్మాణంకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయవలిసిందిగా కోరారు అలాగే సహాయం అందించిన మిత్రులకు పేరు పేరున ధన్యవాదములు తెలిపిన రాజ్ పవన్. ఈ కార్యక్రమంలో ప్రసాద్,డాక్టర్ బద్రిష్,రత్న కుమార్, వంకదార భరత్,పవన్, హర్ష, సందీప్ మరియు మిత్రులు పాలుగోన్నారు.

# ఉపాధి కూలీలకు ఎర్రజెండా అండ



జూపాడుబంగ్లా మార్చి12 పల్లె వెలుగు) ఉపాధి కూలీలకు పేదలకు నిరంతరం ఎర్రజెండా అండగా ఉంటుందని ఎర్రజెండా ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వాటిని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘంరాష్ట్ర నాయకురాలు శివ నాగరాణి, జిల్లా అధ్యక్షులు ఎం. నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి రామ్ మండల కార్యదర్శి కర?, పి.పకీర్ సాహెబ్,అన్నారు. మండలంలోని శనివారం 80 బన్నూరు,బంగ్లా, తంగెడంత, మండ్లేము, భాస్కరాపురం, జీపు జాత నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రజెండా వామపక్షాలు ఆధ్వర్యంలో పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన ఫలితంగా పార్లమెంటులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయడం జరిగినదని వాటిని పేదలకు దూరం చేయడానికి ఉపాధి హామీ పనిచేసే నెలలు గడిచినప్పటికీ వేతనాలు ఇవ్వకుండా పనుల దగ్గర వసతులు కల్పించకుండా పనిముట్లు ఇవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని ఉపాధి కూలీలను పెద్ద ఎత్తున సమీకరించి ఈ నెల 15వ తారీఖున నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించటం జరుగుతుందని . ప్రతి జాబు కార్డు ఉన్నవారికి రెండు వందల రోజు పని దినాలు కల్పించాలి, రోజు వేతనం 600 పని దగ్గర వసతులు కల్పించాలి ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబానికి 25 లక్షల ఎక్స్రేషన్ చెల్లించాలని మన హక్కులు సాధించుకోవడానికి ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మహేష్ గౌడు, దేవరాజు, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# కడప నగరంలో నిర్మిస్తున్న కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నమూనా



కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 12 కడప నగరంలో నిర్మిస్తున్న కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నమూనా చిత్రాలను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. పార్టీ భవిష్యత్ తరాలకు సేవలందించే విధంగా భవన నిర్మాణ శైలిని రూపొందించినందుకు చంద్రబాబు నాయుడు గారు అభినందించారు. అలాగే కడప నగరంలో మే 27, 28, 29వ తేదీల్లో జరగనున్న తెలుగుదేశం మహానాడు కార్యక్రమానికి సంబంధించిన పనులపై కార్యాచరణ పై జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులతో చర్చించడం జరిగింది. ఈసారి జరిగే మహానాడు అత్యదుతేంగా జరగాలని దానికి కావాల్సిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత , పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి గారు, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి , మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ , కమలాపురం ఎమ్మెల్యే కృష? చైతన్య , ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి , ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి , జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి , బద్వేల్ ఇంచార్జ్ రితేష్ రెడ్డి , టిడిపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షుడిగా బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లాకు చెందిన ఆర్యవైశ్య కుల పెద్దల సమక్షంలో స్థానిక పొట్టిశ్రీరాములు వీధి లోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో వైభవంగా నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త ప్రమాణ స్వీకార మహోత్సవ%శీ% ఎలక్షన్ ఆఫీసర్ ఉమ్మడిజిల్లాల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు వీరబొమ్మ నాగ సత్యనారాయణ నూతన అధ్యక్షుడిగా బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్త చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ , అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు కండె శ్యాంసుందర్ లాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పువ్వాడి భాస్కర్,నంద్యాల జిల్లా వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బొగ్గరపు ధనుంజయ,జిల్లా మాజీ అధ్యక్షులు భవనాశి మహేష్ మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ శేఖర్, బాలాజీ కాంప్లెక్స్ సొసైటీ అధ్యక్షుడు బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి రామ శేషు, కోశాధికారి మధు,నెరవాటి సత్యనారాయణ, ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షుడు శీనయ్య,, కండె ఆనంద్,బనగానపల్లె,ఆత్మకూరు,నందికొట్కూరు, సిరివెళ్ళ,వెలుగోడు, బేతంచర్ల ,కొలనుభారతి, ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు ,ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గుప్త మంచి సేవా భావం కలవాడు అని అందరికీ ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చెయ్యాలని ఆయనకు ఎటువంటి సహాయ సహకారాలు అయిన నేను అందిస్తానని, పేద ఆర్యవైశ్యులకు వ్యాపారానికి రుణ సదుపాయం కార్పొరేషన్ ద్వారా అందేట్లు చూస్తానని, జిల్లా



కార్యాలయానికి స్థలం ఇచ్చేదానికి కూడా ప్రయత్నం చేస్తానని తెలిపారు. నూతన అధ్యక్షుడు బింగుమళ్ల శ్యా%శీ% సుందర్ గుప్త మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు విద్య, వైద్యం ప్రధాన అంశం గా తీసుకుంటానని,వ్యాపారస్తులకు అధికారులతో సమస్య వస్తె మంత్రి సహకారంతో వాటిని పరిష్కరిస్తానని, చిన్న పెద్ద తేడా లేకుండా ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని తెలిపారు. పేద ఆర్యవైశ్యుల కోసం ప్రభుత్వం తరుపున ఇచ్చే స్థలాలు కానీ, లేదంటే టిడ్కో గృహాలలో కానీ మాకు ప్రత్యేక విభాగం కేటాయించాలని మంత్రి ని కోరారు. అతిథులందరూ వారి వారి సందేశాలను ప్రసంగించారు.

# ఇంటర్ ఫలితాల్లో అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థినుల ప్రతిభ

### రెండవ సంవత్సరంలో 98 శాతం

### మొదటి సంవత్సరంలో 86శాతం విద్యార్థినుల ఉత్తీర్ణత

బనగానపల్లె ఏప్రిల్ 12పల్లె వెలుగు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కోవెలకుంట్లలోని అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరిచి రెండవ సంవత్సరంలో 98 శాతం ఉత్తీర?త సాధించినట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఉమాదేవి తెలిపారు. శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రెండవ సంవత్సరంలో ఎంపీసీలో దీనా కుమారి 1000 కి 959 మార్కులు సాధించగా బైపీసీలో హర్షిత భాయ్ అనే విద్యార్థిని 1000 కి 970 మార్కులు సాధించి కళాశాలలో టాపర్లుగా నిలిచారని అదేవిధంగా మొదటి సంవత్సరం పరీక్షలలో బైపీసీ ఎంపీసీ తరగతులలో 86 శాతం ఉత్తీర?త సాధించారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులను, కళాశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థినులను ఆమె అభినందించారు.

# ఇంటర్ ఫలితాలలో నలంద విజయభేరి



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 . (నంది పత్రిక ):నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాల యందు నంద్యాల జిల్లా నంద్యాల పట్టణం నందలి ఎన్జీవో ఎస్ కాలనీ ఎందు గల విజయవాడ నలంద జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయి మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు . ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ని నలంద కళాశాల యాజమాన్యం మరియు మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ ఎంపీసీ విభాగం నందు ఏ. సాయి వర్షిని 989/1000 , జూనియర్ ఎంపీసీ విభాగం నందు కె.నాగ సునీత 465/470 మార్కులతో జిల్లాల ప్రథమ స్థానం సాధించారు . అంతేకాక సీనియర్ బైపిసి సానియా బేగం 974/1000 , జూని యర్ బైపిసి షారున్ 427/440 , సీనియర్ సిఈసి సానియా 919 , జూనియర్ సీఈసీ కె. పునీత్ 465/500 మార్కులు సాధించి నలంద కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.ఇందుకు కృషి చేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపకులు బృందానికి కళాశాల డైరెక్టర్స్ రామ సుబ్బయ్య ,మహేశ్వర్ రెడ్డి ,రామ మోహన్ రెడ్డి , భీమ లింగేశ్వర్ రెడ్డి లు అభినందనలు తెలి పారు.

# న్యూక్లియస్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు.




**అధ్యాపకులకు,తల్లిదండ్రులకు రుణపడి ఉంటాము**
**-విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించాలి**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 .పల్లె వెలుగు ):నంద్యాల పద్మావతీ నగర్ లోని న్యూక్లియస్ కళాశాలలో ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం జె.ఈ.ఈ., ఐ.పి.ఈ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎన్.వి.వాసుదేవరెడ్డి,ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఏటా న్యూక్లియస్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తూ కళాశాలకు మంచిపేరు తెస్తున్నారని అన్నారు.విద్యార్థులకు మంచి చదువు చెపుతున్న అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇష్టపడి మంచి చదువులు చదివితే కళాశాలకు,దేశానికి,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని అన్నారు.విద్యార్థులు కు ఫ్లాట్ ఫామ్ ఇంటర్ మీడియట్ అన్నారు.ఇక్కడినుంచి విద్యార్థులు తమకు ఇష్టమైన డిగ్రీ కానీ ,బి టెక్,కోర్సులలో ఇష్టమైన బ్రాంచ్ లు ఎన్నుకొని మంచి ఉద్యోగం సంపాదించాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు.విద్యార్థుల తల్లిదండ్రులు మాపై నమ్మకం పెట్టుకొని చూపించినందుకు మంచి విద్యతోపాటు మంచి ర్యాంకులు సాధించేందుకు మా వంతు కృషి చేశామని అన్నారు.న్యూక్లియస్ కళాశాలను ఆదరిస్తున్న నంద్యాల ప్రజలకు పేరు,పేరు న కృతజ్ఞతలు తెలిపారు.ఇంటర్ పరీక్షల ఫలితాలు వెలువడడంతో కళాశాల ఆవరణలో టపాకాయలు పేల్చి,విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థుల ఆనందానికి హద్దు లేకుండా పోయింది.మంచి అధ్యాపకులు,క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించవచ్చని న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు నిరూపించారు.

# రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించిన థెరిసా కళాశాల విద్యార్థులు.



## తాలూకా మొదటి స్థానంలో నిలిచిన కళాశాల,

ఆత్మకూరుఏప్రిల్ 12 పల్లె వెలుగు ఆత్మకూరుపట్టణంలోని థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించిన ఘనత దక్కింది. అలాగే తాలూకాలో మొదటి స్థానంలో నిలిచి విజయంక మోగించారు. శనివారం ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో కళాశాల విద్యార్థులు విజయందుంధుభి మోగించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్ సాయి ప్రణీత్ మాట్లాడుతూ రెండవ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ భాగంలో పి అసిఫ్ హుస్సేన్ 984/1000, మార్కులతో తాలుక మొదటి స్థానంలో నిలిచారు, సి కార్తీక్ రెడ్డి 981, పిస్ స్పందన 978 మార్కులు సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఏ వెంకట గౌరీ 462/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు సాధించిందని వెంకట మణిదీప్ 452, పి చరణ్ 452, ఎస్ మహమ్మద్ సమీర్ 448 మార్కులు సాధించగా, బైపిసి విభాగంలో పి రామ్ చరణ్ సాయి 431/440 బి సుప్రజ 430, జీ హరినాథ్ రెడ్డి 420 మార్కులు సాధించారని అంతేగాక సిఇసి విభాగంలో ఎస్ రఫ్ సాన 475/500, బి



సుశీలమ్మ 442, ఎస్ఆయేషా మేహక్ 424 మార్కులు, ఒకేషనల్ విభాగంలో బి అనూష 449/500, మార్కులు సాధించారు.. ఫలితాలలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను ద ృశ్యాలతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకాబ ృందం అభినందనలు తెలిపారు.

# కుప్పం జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

చిత్తూరు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ఏప్రిల్ 12 : కుప్పం జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ తెలిపారు. ఇంటర్ పరీక్ష ఫలితాలు శనివారం విడుదల చేసిన సందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులతో నియోజకవర్గంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీ సి లో ఎస్. గగన 985/1000, బైపీసీ లో ఎం. దీపక్ 982/1000, సి ఈ సి లో ఫైజా 947/1000, ఎంఈసిలో అనుతెంద్రల్ 911/1000, మార్కులతో విద్యార్థులతో ఉత్తీర?త సాధించారు. అలాగే మొదటి సంవత్సరంలో ఎంపీసీ నందు రోషి, నిత్యానందిని 462/470, చిత్ర 432/440, ఎం ఈ సి నందు నయనశ్రీ 488/500, సీఈసీ నందు గీతాంజలి 476/500 మార్కులతో విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు, అధ్యాపక బ ృందానికి కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజ్ అభినందించారు.







# వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా సంఘాల నాయకులు.

పాములపాడు ఏప్రిల్ 12 పల్లె వెలుగు ):-పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో జరిగిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు(స్వాములు) కుమారుడు ఎల్.రవితేజ, వర్షిణి ల వివాహ వేడుకలో నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, టిడిపి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం.వెంకట రమేష్, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు- ఎస్.షరాద్దీన్ అలి, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, కొత్తపల్లి ఎంఎస్పి మండల అధ్యక్షుడు కే.నాగన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మద్దూరు వెంకటస్వామి, మాండ్లెం మండ్లెం గ్రామ మాజీ సర్పంచ్ రమణ, తదితర ప్రముఖులు పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించడం జరిగింది.



# ఇంటర్ ఫలితాల్లో అత్యధిక శాతంఫలితాలు సాధించిన పాములపాడు మోడల్ స్కూల్ విద్యార్థులు




పాములపాడు ఏప్రిల్ 12పల్లె వెలుగు - :మండల కేంద్రమైన పాములపాడు లో గల ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధించి నా విద్యార్థులను ప్రిన్సిపల్ నాగరావీంద్ర అభినందించారు శనివారం అయినా మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్న 63 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 59 మంది 94 శాతంపాసైనట్లు తెలిపారు జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 92 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 89 మంది 87% ఉత్తీర?త సాధించినట్లు తెలిపారు రెండో సంవత్సరం ఫలితాల్లో సుమిత్ర అనే బాలిక ఎంపీసీలో 1000కి 969 మార్కుల సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు రెండవ స్థానంలో మంజుల బైపిసి 1000కి 968 మూడవవ స్థానంలో శ ృతి చేసి 883 మార్కుల సాధించినట్లు తెలిపారు జూనియర్ ఇంటర్ ఫలితాల్లో షాహిద్ అనే బాలిక సీఈసీలు 500 కు 458 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారని అన్నారు స్థానంలో కవిత ఎంపీసీ 450 రెండవ స్థానం రమ్య బైపిసి 420 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ నాగ రవీంద్ర అభినందనలు తెలిపారు

# తెలుగు భాషను నిర్లక్ష్యం చెయ్యొద్దు కొప్పుల ప్రసాద్



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 12 పల్లె వెలుగు ):శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సంస్కృతంతో సమానంగా తెలుగులో కూడా అత్యధిక మంది విద్యార్థులకు 99మార్కులు రావడం నిజంగా గర్వకారణం అని పేర్కొన్నారు.తెలుగును ఇంటర్మీడియట్ బోర్డు వారు తెలుగును ఐచ్చిక సబ్జెక్టుగా చేశారని తెలుగు భాష మరుగున పడకుండా విద్యార్థులు తీసుకోవాలని అందుకు తల్లిదండ్రులు, కళాశాల వారు ప్రోత్సహించాలని రచయిత కొప్పుల ప్రసాద్ తెలియజేశారు. మార్కుల పేరుతో కార్పోరేట్ కళాశాలలో సంస్కృతానికి ప్రాధాన్యతనిస్తూ తెలుగు భాషను నిర్లక్ష్యం చేస్తున్నారు. నేడు వెలవడిన ఇంటర్ పరీక్షలు ఉత్తీర?త తో తెలుగు మార్కులే ప్రథమ ఫలితాలను సాధించినట్లు వారు తెలిపారు. కాబట్టి విద్యార్థులను తెలుగు భాష చదివేటట్లు ప్రోత్సహించాలి, కళాశాల స్థాయిలో కూడా తెలుగు భాషను తప్పనిసరిగా కొనసాగించాలని, విద్యార్థులకు తెలుగు భాషను దూరం చేయకుండా చూడాలని ప్రకటనలో పేర్కొన్నారు..

# ఈ స్టోర్ ఎప్పుడు తెరుచ్చారు సారు ?

## బద్వేల్ మున్సిపాలిటీ సురేంద్ర నగర్ లో తాళాలు వేసిన 1111019 నెంబర్ గల రేషన్ షాప్...




బద్వేల్ పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 12 బద్వేల్ మున్సిపాలిటీ సురేంద్ర నగర్ లో వాస్తవానికి ఈ షాప్ కు డీలర్ ను నియమించలేదు అధికారులు,కావున గుంతపల్లె విఆర్ఏ దీన్ని నడిపించాల్సి ఉంది,కాని ప్రైవేట్ వ్యక్తుల ద్వారా నడిపిస్తున్నారు రెవెన్యూ యంత్రాంగం... సంబంధిత రేషన్ షాప్ నందు కొప్పర్తి రాధ కృష?య్య అనే వ్యక్తి తానే డీలర్ అంటూ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఫోటోలు మరియు సత్యమేవ జయతే అనే రాజ ముద్రతొ సహా దర్జాగా తన పేరు ఫోటోతొ ముద్రించిన బ్యానర్ దర్శనం ఇస్తున్న పరిస్థితి... అంతేకాకుండా 1 తేదీ నుండి 4 తేదీ వరకు మాత్రమే రేషన్ ఇవ్వబడును అని బ్యానర్ పై వ్రాయడం విడ్డురంగా ఉంది,ఎవరైనా కార్డు దారులు 5 తేదీ తర్వాత వెళితే షాప్ మూసివేసి ఉంటుందని లబ్ధిదారులు వాపోతున్నారు... రేషన్ కార్డు లోని లబ్ధిదారులు ఎంత మంది వున్నా అందరు ఇకెవైసీ చేపించుకోవాలి అని ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసిన సంగతి తెలిసిందే,అందుకు ఈ నెల 30 వరకు గడువు ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు.కార్డు దారులు ఇకెవైసీ కొరకు రెషన్ షాప్ కు ఎప్పుడు వెళ్లిన తాళాలు వేసి ఉంటుంది అంటూ లబ్దిదారులు చెప్పుకొస్తున్నారు... మరి ఇంత జరుగుతుంటే రెవెన్యూ అధికారులకు తెలియకుండా వుంటుంది అంటారా.....? లేక....?

# వక్ఫ్‌చట్టాన్ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోం: మమతా బెనర్జీ

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ేచట్టాన్ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. వక్ేచట్టం మంగళవారం నుంచి అమలులోకి వచ్చిన నేపథ్యంలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ ప్రాంతాలలో నిరసనకారులు ఆందోళనలు నిర్వహించి రోడ్లను దిగ్బంధించారు. వారిని నిలువరించేందుకు ప్రయత్నించిన పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ స్పందిస్తూ, ప్రతి జీవితం ఎంతో విలువైనదని, రాజకీయాల కోసం అల్లర్లకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అల్లర్లకు పాల్పడేవారు సమాజానికి ప్రమాదకారులని, వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి ప్రవర్తనను ఉపేక్షించేది లేదని ఆమె తేల్చి చెప్పారు. కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం మతాన్ని దుర్వినియోగం చేసే ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి చర్యలకు లొంగవద్దని సూచించారు.

# వైభవంగా కర్రీ వీరభద్ర స్వామి మహా రథోత్సవం

**మంత్రాలయం, న్యూస్** : మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో వెలసిన కర్రీ వీరభద్ర స్వామి మహారథోత్సవం గ్రామ పెద్దలు రాఘవరెడ్డి , కల్లుదేవకుంట మాజీ సహకార సొసైటీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి , సర్పంచ్ రవీంద్రనాథ్ రెడ్డి , ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా కర్రీ వీరభద్ర స్వామి ప్రతిమకు అర్చకులు తెల్లవారుజాము నుంచే వివిధ అభిషేకాలు , పుష్పాలు తో ప్రత్యేక పూజలు చేసి ,మంగళహారతి ఇచ్చారు. గ్రామస్తులు కర్రి వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాల సమర్పించి, మొక్కలు తీర్చుకున్నారు. సాయంత్రం ప్రత్యేక మహరథోత్సవంలో కర్రి వీరభద్ర స్వామి ప్రతిమను ఉంచి ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతి ఇచ్చి భక్తులు ,గ్రామ ప్రజలు గోవింద నామస్మరణంతో మహారథోత్సవాన్ని పుర విధుల గుండా ఊరేగించారు.. ఈ మహా రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే కర్రి వీరభద్ర స్వామి ని దర్శించుకున్నారు.

లికర్రీ వీరభద్ర స్వామిని దర్శించుకున్న వైఎస్సార్ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి లి :- కల్లుదేవకుంట గ్రామంలో వెలసిన కర్రీ వీరభద్ర స్వామి మహారథోత్సవాన్ని పురస్కరించుకొని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు యువ నాయకులు , వై. ప్రదీప్ రెడ్డి , టీడీపీ పెద్దకడుబూరు మండల నాయకులునరవ రమాకాంత్ రెడ్డి వేరువేరు సమయాల్లో కర్రీ వీరభద్ర స్వామి కి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. సాయంత్రం మహారథోత్సవంలో పెద్దకడుబూరు టీడీపీ మండల నాయకులు పాల్గొన్నారు. ఈ



రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం సిఐ రామానుజులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సింధు ప్రియా, వైకాపా నాయకులు విఖ్యాత రెడ్డి , మల్లికార్జున రెడ్డి , శివారెడ్డి , గ్రామ నాయకులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో ఇంటర్ రాష్ట్ర స్థాయి ర్యాంకులు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 12** కుప్పం పట్టణంలో ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని వృత్తి విద్య కళాశాల సీనియర్ అధ్యాపకులు జగదీష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్ ఒకేషనల్ గ్రూపుకు చెందిన అనూష 497/500, అభినయశ్రీ 495/500, భవ్య శ్రీ 494/500 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో తమ సత్తాను చాటారని ఒకేషనల్ సీనియర్ అధ్యాపకులు జగదీష్ బాబు తెలిపారు. అలాగే రెండో సంవత్సరం ఇంటర్ ఫలితాలలో వి. సుష్మిత, 976/1000, తపసం 969/1000, సుస్మిత 968/1000, మార్కులు సాధించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి సయ్యద్ మౌలా, కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి స్వరణ్, సీనియర్ ఒకేషనల్ గ్రూప్ అధ్యాపకులు జగదీష్ బాబు విద్యార్థులను సన్మానించి అభినందించారు.

# తోపుడు బండ్లను సైతం వదలని కూటమి ప్రభుత్వం




### బండ్లకు అధిక జకాత్ ను తగ్గించాలని ధర్నా

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11** కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రజలపై భారాలపై భారాలు వేస్తుందని, చివరకు తోపుడు బండ్లను సైతం వదలడం లేదని, శనివారం రోజున వీధి విక్రయదారుల సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో తోపుడుబండ్ల కు అధికంగా జకాత్ వసూలు చేస్తున్నారని, తక్షణమే తగ్గించాలని కోరుతూ తోపుడు బండ్ల వారిని కలుపుకుని సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ విక్రయదారుల సంఘం (ఏఐటీయూసీ) పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శేఖర్,పెద్దయ్య, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్,తిమ్మ గురుడు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తోపుడుబండ్లకు జకాత్ రూ 20 రూపాయలు వసూలు చేసే వాళ్ళని, కాలి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నేతలు జకాత్ వేలంపాటను దక్కించుకున్న తర్వాత తోపుడుబండ్లకు రూ 30 రూపాయలు వసూలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. చిన్న బతుకులైన తోపుడు బండ్ల వారి నుండి అధికంగా వసూలు చేస్తున్నారని, తోపుడు బండ్ల వారు ఉదయం నుండి సాయంకాలం వరకు సరుకును అమ్మితే వారికి అంతా పోగా కేవలం 200 రూపాయలు మిగులుతుందని, ఒక్కొక్కసారి సరుకు మిగిలి అప్పుల పాలవుతున్నారని వారి జీవితల గడవక దుతరేమైన జీవితాలు గడుపుతూ చాలీచాలని వచ్చే డబ్బులతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారని వాడు తెలిపారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే ప్రజలపై ఎటువంటి భారాలు వేయమని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు,పాల ధరలు, నిత్యవసర ధరలు,డీజిల్, పెట్రోల్ ధరలు,మందుల ధరలు, గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని వార్తలు తెలిపారు. కాబట్టి చిన్న బతుకులైన తోపుడు బండ్ల వారి నుండి అధికంగా వసూలు చేసే జకాత్ తగ్గించడానికి నియోజకవర్గం శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారు చొరవ తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ విక్రదారుల సంఘం నాయకులు శేఖర్, విజయ్, ఇసాక్, రవి, శారద, రమేష్, వీరేష్, రమేష్, పరమేష్, సురేష్, పాల్గొన్నారు

# రసాయన ఎరువులు వాడకం వల్ల భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 12** మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా నందవరం మండలంలోని నందవరం, పూలచింత గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ-22.18.2

## రండి, కదలిరండి, అంబేద్కర్ జయంతికి తరలిరండి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 12** ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి పురస్కరించుకొని రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలను వేలాది మందితో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జి ఆనంద్ చైతన్య మాదిగలు తెలిపారు. వారు శనివారం ఎమ్మిగనూరు మండల పరిధిలో శోధనూరు కలుగొట్ల గ్రామాలలో విస్త ృతంగా ప్రచారం నిర్వహించారు. కలుగొట్ల గ్రామంలో బేడ,బుడగ జంగాలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ యస్. దేవ సహాయం, చైర్మన్ పరెగెల భాస్కర్ ల అధ్యక్షతన జరుగు ఉత్సవాలకు దళిత, గిరిజనులు వేలాది మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 14న ఉదయం 9:30 గంటలకు పట్టణంలోని ఎంబి చర్చి దగ్గర నుండి సభా స్థలం వరకు భారీ ర్యాలీ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ర్యాలీ దళిత గిరిజనుల ఐక్యతను ప్రదర్శించేలా ఉంటుందని, దళితుల సాంస్కృతిక, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో 100 డప్పులతో దరువు, కర్ర సాము విన్యాసాలు, కోలాటాలు, ప్రజానాట్యమండలి వారిచే న ృత్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుండి దళితులు పార్టీలకతీతంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సోగనూరు ఆనందరావు, సపోగు తిమ్మన్న, పాల్ రాజు, బుడగ జంగం కలుగొట్ల రామరాజు, మాల ముని తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ప్రక్రియలో తీవ్ర ఇబ్బందులు




నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు ప్రక్రియలో పలు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. సర్వర్ లోపాలు తలెత్తడంతో దరఖాస్తు ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇంటర్నెట్ సెంటర్లు, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. దరఖాస్తు చివరి దశకు చేరుకున్న సమయంలో సర్వర్ మొరాయించడంతో ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా, సాంకేతిక సమస్యల కారణంగా ఇదివరకే దరఖాస్తు చేసుకున్నట్లుగా చూపిస్తోందని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. దరఖాస్తు సమర్పించిన అనంతరం ఫారం డౌన్‌లోడ్ కావడానికి సైతం అధిక సమయం పడుతోంది. దీంతో దరఖాస్తుదారులు పదే పదే మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు ఈ నెల 14న ముగియనుంది. స్వంత వ్యాపారాలు ప్రారంభించాలనుకునే యువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు అందించనుంది.

## శ్రీ హనుమాన్ జయంతి శుభవేళ..

### శ్రీ వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రెడ్య కుటుంబం..



**చెన్నూరు మండలం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11** శ్రీ హనుమాన్ జయంతి శుభవేళ శనివారం సాయంకాలం చెన్నూరు మండలం, బుడ్డాయపల్లె వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామికి వైఎస్ఆర్సిపి నేత ,ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్య%శీ% వెంకటసుబ్బారెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రెడ్య%శీ% లక్ష్మీ ప్రసన్న, కుమారుడు రెడ్య%శీ% వెంకట సాయి ప్రత్యూష్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని... రైతాంగ పాడిపంటలతో., పసిడి రాశులతో కళకళలాడాలని రెడ్య%శీ% దంపతులు ప్రార్థించారు..

# పైప్లైన్ నిర్మాణ పనుల ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం.

### సిపిఎం,సిపిఐ, టిడిపి నాయకులు నిరసన.

**నందికొట్కూరు ఏప్రిల్ 12( పల్లె వెలుగు** ముచ్చుమర్రి నుండి ఓర్వకల్ మండల కేంద్రంలోనీ స్టీల్ ప్లాంట్ నీటి అవసరాల నిమిత్తం తీసుకెళ్లే పైపుల నిర్మాణ పనులు ప్రజలకు వ్యాపార సముదాయాలకి ఇబ్బందికరంగా మారాయని, చేపట్టే నిర్మాణ పనులు ఆపకపోతే అడ్డుకొని ఆందోళన ఉధ ృతం చేస్తామని సిపిఐ, సిపిఎం, టిడిపి మరియు వివిధ సంఘాల నాయకులు వి రఘురామమూర్తి, నాగేశ్వరరావు, టిడిపి కౌన్సిలర్ చాంద్ బాషా, రావు ఫ్, లాలు, షేక్ నాయబ్ లు హెచ్చరించారు. శనివారం నందికొట్కూరు పట్టణ సమీపంలోని బ్రహ్మంగారి మఠం వద్ద జరిగే పైపుల నిర్మాణ పనులను వామపక్ష మరియు టిడిపి పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు అడ్డుకున్నారు. పట్టణ రహదారి వెంట నిర్మించే పైప్లైన్ పనుల వల్ల ప్రజల నివసించే సముదాయాలకు మరియు వ్యాపార సముదాయాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారని వివిధ పార్టీలకు చెందినటువంటి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 8 అడుగుల వెడల్పుతో పైప్ లైన్ పనులు పట్టణంలో చేపట్టడం వల్ల పాత బస్టాండ్ వరకు రెండు కిలోమీటర్లు వరకున్న వ్యాపార సముదాయాలు ప్రజల నివాసాలకు, ప్రజల తమ అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న పైప్లైన్లు మరియు, గ ృహాలు బీటలు వాడడం తదితర ఇబ్బందులు ఏర్పడతాయని అందులో భాగంగానే పైప్లైన్ నిర్మాణ పనులను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రజల నివాసలకు వ్యాపార సముదాలకు ఇబ్బంది కలగకుండా వేరే మార్గంలో పైప్లైన్ తీసుకెళ్లాలని వారు సూచించారు. పైప్ లైన్ నిర్మాణ పనులు ఆపకుండా అలాగే కొనసాగిస్తే నిర్మాణ పనులు అడ్డుకుంటూ ఆందోళన ఉధ ృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిరాణం



అసోసియేషన్ నాయకులు మన్సూర్ భాష, డాక్టర్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ రమేష్, మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకులు రంగయ్య, ప్రజా సంఘాల నాయకులు గోపాలక ృష?, ఉస్మాన్ భాష, రజితమ్మ, పట్టణానికి చెందిన వ్యాపార సముదాయ ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మద్యపానం కు బానిసలు కావద్దండి.

### ఎక్సైజ్ సిఐ రామాంజనేయ నాయక్.



**నందికొట్కూరు ఏప్రిల్ 12( పల్లె వెలుగు )** మద్యపానం సేవించడం అలవాటుగా మారి వ్యసనంగా మలుచుకుంటే వ్యక్తిత్వనం జీవితాన్ని నాశనం చేసుకుంటే కుటుంబ పై ప్రభావం చూపుతోందని మద్యపానానికి బానిసలు కావద్దని ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు నాయక్ అన్నారు. శనివారం ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ కార్యాలయం నందు సీఐ రామాంజనేయ నాయక్, నంద్యాల అసిస్టెంట్ ఎక్సేంజ్ సూపరిండెడ్ వి రాముడు అధ్యక్షతన వైద్య సిబ్బందితో కలిసి మద్యపానం వ్యసన విముక్తి కేంద్రం ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవిస్తూ బానిసలు కావడం వల్ల వ్యక్తి ఆరోగ్యంతో పాటుగా, కుటుంబ కలహాలు కుటుంబం గొడవలు జరుగుతాయని మద్యమును వ్యసనంగా మార్చుకోకూడదని వారు సూచించారు. మద్యానికి బానిసలైన వారు వైద్యుల సలహాలు తీసుకొని తగు జాగ్రత్తలు పాటిస్తే మద్యం సేవించడం ఆపడం కష్ట సాధ్యం కాదని, మద్యం సేవించడం వల్ల కలిగే అనర్థాలపై డాక్టర్ కే రాజశేఖర్ జనరల్ ఫిజీషియన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు జఫ్రూల్లా, భాష్యం శ్రీనివాసులు, మరియు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# సి బెళగల్ ఇంటర్ లో మెరుగైన ఫలితాలు

**సి బెళగల్ పల్లె వెలుగు** సి బెలగల్ మండలంలోని ఇంటర్ ఫలితాల్లో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 60 శాతం మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో 61 శాతం మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర?త ఫలితాలు సాదించారని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వంశీ మోహన్ రావు తెలిపారు సీనియర్ ఎంపీసీ విభాగంలో బుద్ధ ఈశ్వరుడు 629.జి శివ 531.బైపిసి విభాగంలో విజయలక్ష్మి 964.నస్రీనా 928.మనికంట 883. సీఈసీ విభాగంలో క ృష?వేణి 954.మహేశ్వరి 827.శిరీష 771.మార్కులు సాధించారు అదేవిధంగా జూనియర్ ఎంపీసీ విభాగంలో రోహిణి 459.సరస్వతి 456.సరళ 442. బైపిసి విభాగంలో ఎస్తేరు రాని 433. సువర? 412.అనిత 408.మార్కులు సాధించగా సిఇసి విభాగం నందు దుర్గ భవాని 430. జోష్న 421. పుష్పవతి 416. సాధించారని ప్రిన్సిపాల్ వంశీ మోహన్ రావు తెలిపారు అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల లో విద్యార్థినిలు బైపీసీలో సెకండ్ ఇయర్ విభాగంలో 90 శాతం ఉత్తీర?త సాధించారని ఫస్ట్ ఇయర్ 68% ఉత్తీర?త సాధించారని కస్తూర్బా గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు బైపీసీ విభాగంలో టీ భారతి 910.యు అరుణ 909. ఎం కమల 873 మార్కులు సాధించారు ఫస్ట్ ఇయర్ విభాగంలో టీ భారతి 378. సి ఎస్ మల్లేశ్వరి 367.రోజా రాణి 349.మార్కులు సాధించారని ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల లో సెకండ్ ఇయర్ 97.05% ఫస్ట్ ఇయర్ 68% ఉత్తీర?త సాధించారని గురుకుల కళాశాల ప్రిన్సిపల్ బలరాం తెలిపారు జూనియర్ విభాగం బైపిసి లో సంధ్య పోగు జస్వంత్ 432.సావాలా సురేష్ 422. సుగాలి మహేష్ 408.మార్పులు సాధించారని అదేవిధంగా ఎంపీసీ విభాగంలో నత్తి రమణ 411.ఇలాడి షాలేమ్ 396.గుండి పోగుల సురేష్ 395.మార్కులు సాధించారు ఉప్పరి అభిరామ్ 922.ఆవుల జాన్ వెస్లీ 915 అంజి నాయక్ 887.మార్పులు సాధించారు బైపీసీ విభాగంలో మల్లెపూవు ప్రదీప్ కుమార్ 955.గుండు పోగుల ప్రదీప్ 931. సంధ్య పోగు దిలీప్ 930. మార్కులు సాధించారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు

## చౌడేశ్వరి అమ్మవారికి పౌర్ణమి పూజలు

**బనగానపల్లె ఏప్రిల్ 12 పల్లె వెలుగు** నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శనివారం రోజు పౌర?మిని పురస్కరించుకొని ఉదయం అమ్మవారి మూల మూర్తికి విశేష పూజ నిర్వహించి అనంతరం యాగశాల నందు చండీహెూమం నిర్వహించినారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తి కి విశేష అల%శీ%కరణ చేసి పల్లకీ సేవ మరియు సహస్ర దీపాలంకరణ సేవ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది.ఇందులో అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ మరియు అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



## కోన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు



**సి బెళగల్ పల్లె వెలుగు** సి బెలగల్ మండల పరిధిలోని క ృష? దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుజామున 4.30 నిమిషాల సమయంలో ప్రబోత్సవం నేత్ర శోభితంగా అంగరంగ వైభవంగా జరిగింది రథంపై స్వామివారిని కొలువు తీర్చి అర్చకులు పూజలు నిర్వహించారు భక్త జనం మధ్య వీధుల్లో కనుల పండుగగా జరిగింది

## కేటీఆర్ కు డీకే అరుణ సవాల్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో వేడి పుట్టిస్తోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓ బీజేపీ ఎంపీకి కూడా ఈ వ్యవహారంతో సంబంధం ఉందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ విమర్శలు గుప్పించారు. విజయవాడలో డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్ కు దమ్ముంటే ఆ బీజేపీ ఎంపీ పేరు చెప్పాలని సవాల్ విసిరారు. ఆ ఎంపీ ఎవరో చెప్పకుండా... ఓ ఎంపీ అంటూ గాలి మాటలు మాట్లాడితే సరిపోదని అన్నారు. దక్షిణాదిపై బీజేపీ ఫోకస్ పెట్టిందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో ఎనిమిది మంది ఎంపీలు గెలిచామని చెప్పారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో కే.జి.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**బనగానపల్లె ఏప్రిల్ 12 పల్లె వెలుగు** 2025 సంవత్సరం మార్చి నెలలో జరిగిన ఇంటర్మీడియట్ ఫలితాలలో బనగానపల్లె కే జి ఆర్ విద్యార్థుల విజయ దంకా మోగించా రని కళాశాల కరస్పాండెంట్ శ్రీ కే రామచంద్రారెడ్డి తెలిపారు.

**మొదటి సంవత్సర విభాగంలో**

ఎంపీసీ ఇంగ్లీష్ గ్రూపు నందు ఆర్.జమీల ఇల్లూరు కొత్తపేట హాల్ టికెట్ నెంబర్ 2522122164 470 మార్కులు గాను 460 మార్కులు. బైపిసి ఇంగ్లీష్ మీడియం నందు ఎస్.సుభానా హుసేనాపురం 2522122147 హాల్ టికెట్ నెంబర్ 440కి 401 మార్కులు . సిఈసీ ఇంగ్లీష్ మీడియం నందు ఎస్. సమీరా నందివర్గం 2522122134 500 మార్కులకు గాను 430 మార్కులు.

**రెండవ సంవత్సర విభాగంలో**

ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం నందు బివి.నిహారిక గోనవరం 2522220206 1000 కి 969 మార్కులు. బైపిసి ఇంగ్లీష్ మీడియం నందు పి.ఆయేషా గోనవరం 2522220190 1000 మార్కులు గాను 958 మార్కులు సిఈసీ ఇంగ్లీష్ గ్రూపు నందు పి.లతీఫా తబసూమ్ బనగానపల్లె హాల్ టికెట్ నెంబర్ 2522220238 1000కి 938 మార్కులు. సాధించి

అత్యుత్తమ ప్రతిభ కనపరిచినట్లు కరస్పాండెంట్స్ కే రామచంద్రారెడ్డి తెలిపారు.ఇంతటి విజయానికి కృషిచేసిన మా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి కళాశాల ప్రిన్సిపాల్ టీవీ సదాశివమూర్తి ని అభినందించారు మాపై నమ్మకం ఉంచి వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం మా కళాశాలలో తమ పిల్లలను చేర్పించిన ప్రతి తల్లిదండ్రులకు ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలను ప్రిన్సిపాల్ టీవీ సదాశివమూర్తి తెలిపారు.

# వెలుగోడులో ఐదు కోట్ల స్కామ్ ఫేక్ : సి.ఐ సురేష్ కుమార్ రెడ్డి..

## క్రెడిట్ కార్డు బాధితులు బంధువులే..


**పల్లె వెలుగు వెలుగోడు :** వెలుగోడులో ఐదు కోట్ల క్రెడిట్ కార్డు స్కామ్ జరిగినట్టు సోషల్ మీడియాలో వస్తున్న వదంతులపై ఆత్మకూరు సిఐ సురేష్ కుమార్ రెడ్డి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. శనివారం ఆయన మాట్లాడుతూ వెలుగోడు పట్టణానికి చెందిన తన్వీర్ జె సి బి ( ప్రోక్లైన్ ) ఆపరేటర్ అని తెలిపారు. షేక్ మొహమ్మద్ తన్వీర్ ప్రస్తుతం మొబైల్ దుకాణం నడుపు తున్నాడని అన్నారు. తన బంధువులకు తెలిసే వారి దగ్గర నుండి క్రెడిట్ కార్డులు తీసుకొని సుమారు 12లక్షల వరకు లోన్లు తీసుకున్నాడని అన్నారు. తీసుకున్న క్రెడిట్ కార్డు లోన్లు ఒక నెల చెల్లించక పోవడం . సంబంధిత బ్యాంకు అధికారులు క్రెడిట్ కార్డు వినియోగదారులకు సమాచారం అందించారని తెలిపారు. క్రెడిట్ కార్డుల లోన్ల విషయం సోషల్ మీడియాలో బాగా ప్రచారం అవుతూ కోట్లలో అప్పు ఉన్నట్టు, బాధితులు వందల మంది ఉన్నారని తమ దృష్టికి వచ్చిందని అయితే భాదితులు వందల సంఖ్యలో లేరని అన్నారు. వచ్చిన బాధితులు కూడా అతని బంధువులే అని అన్నారు. షేక్ మొహమ్మద్ తన్వీర్ అనే వ్యక్తి ఎవరిని మోసం చేయలేదని బంధువులు స్నేహితుల సహకారంతో క్రెడిట్ కార్డు లోన్ తీసుకొని లావాదేవీలు జరుపుకున్నట్లు తెలిపారు. నేను ఎవరిని మోసం చేయాలని ఉద్దేశం తో తీసుకోలేదని, నేను ఎక్కడికి పారిపోలేదని, తీసుకున్న క్రెడిట్ కార్డు లోన్లు బకాయిలు చెల్లిస్తున్నాన్ని, పెండింగ్ ఉన్న బకాయిలు కూడా చెల్లిస్తానని పోలీసుల ముందు ఒప్పుకోవడంతో బాధితులు అంగీకరించి వెళ్లిపోయారు. షేక్ మొహమ్మద్ తన్వీర్ : వాయిస్ : తండ్రి షేక్ మహబూబ్ బాషా తాపి మేస్త్రి పని చేస్తాడని, తల్లి షేక్ షరూనే గృహిణి, తన సోదరుడు షేక్ గౌస్ మొహిద్దిన్ వికలాంగుడు ఉన్నాడని, సోదరి, భార్య, తన పిల్లలు అందరూ ఇక్కడే ఉన్నారని నేను ఎవరికి మోసం చేయలేదని నేను మంచి గానే క్రెడిట్ కార్డులు తీసుకున్నాననీ వాపోయాడు...



# క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

**-టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు**

**-ఎస్. యానాంలో జర్నలిస్ట్స్ బీచ్ వాలీబాల్ పోటీలు ప్రారంభం**








**అమలాపురం(ఉప్పలగుప్తం), చీఫ్ బ్యూరోపల్లె వెలుగు ఏప్రిల్ 12:** క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం పరిరక్షించబడుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల వెంకటరమణ (రమణబాబు) అన్నారు. ఎస్. యానాం బీచ్ లో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ ను శనివారం సాయంత్రం రమణబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన 11జట్ల సభ్యులను పరిచయం చేసుకున్నారు. విధి నిర్వహణలో నిత్యం వత్తిడికి గురయ్యే జర్నలిస్టులకు ఇటువంటి పోటీలు ఒక ఆటవిడుపు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఇలా ఒక వేదిక మీదకు వచ్చి వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తుండడం ప్రశంసనీయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఇలా జర్నలిస్టులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు(సోంబాబు), బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దాపురం నియోజకవర్గం టిడిపి పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, టిడిపి నాయకులు అయితాబత్తుల రాజశేఖర్, జనసేన నాయకులు పలచోళ్ళ పద్మనాభం, అమలాపురం పట్టణ తెలుగుయువత అధ్యక్షులు నల్లా మల్లిబాబు, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, వివిధ జిల్లాల జర్నలిస్టులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటి నివాళులర్పించిన ఉపాధ్యాయులు.



**కేసముద్రం, ఏప్రిల్ 12(పల్లె వెలుగు :**శనివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన వనజీవి పద్మశ్రీ రామయ్య మృతికి సంతాపంగా జడ్పిహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య, ఉపాధ్యాయ బృందం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాంనర్సయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వాస్తవ్యుడైన దరిపల్లి రామయ్య పర్యావరణం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, అడవులను పెంచాలన్న ఉద్దేశ్యంతో మూడు కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యాన్ని ఏర్పరచుకొని సుమారు కోటి మొక్కలు నాటారని కొనియాడారు. రామయ్య సేవను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2017 లో పద్మశ్రీ అవార్డును ప్రధానం చేసిందన్నారు. ప్రతి మనిషి వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటితే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి లింగమూర్తి, ఎస్ సుధాకర్, సిహెచ్ శరత్, ఫిజికల్ డైరెక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి.




**కేసముద్రం, ఏప్రిల్ 12(పల్లె వెలుగు** భవన నిర్మాణ కార్మిక సంఘంలో పని చేస్తున్న కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్ అన్నారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామంలో ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పడుతుందన్నారు. కార్మికులకు రావలసిన నష్టపరిహారం సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికుల వల్ల స్థానికంగా పెయింటింగ్ వృత్తినే నమ్ముకుని ఉన్న కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. కార్మికులకు రావలసిన నష్టపరిహారాన్ని సకాలంలో అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, శాశ్వత అంగవైకల్యానికి రూ.6లక్షలు ఇవ్వాలని, సహజ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్, అధ్యక్షులు చొప్పరి శేఖర్ యూనియన్ సభ్యులు, దల్వాయి శ్రీను, కిషన్ రావు, కట్కూరి శ్రావణ్, లైసెట్టి భాస్కర్, దండు యాకయ్య, జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్




వెల్దండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పిల్లి శీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ గారు శనివారం పిల్లి శ్రీను ని పరామర్శించడం జరిగింది అదేవిధంగా ఆర్థిక సహాయం 5000 రూపాయలను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజిత రెడ్డి మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోగయ్య పార్టీ యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి సిర్సనగండ్ల శేఖర్ పోలే అశోక్ తిరుమల రావు హనుమంతు నాయక్ ఈదులపల్లి శ్రీనివాసులు బిట్టి సైదులు కొప్పు నరసింహ సురేష్ శివరాజ్ శివ తదితరులు పాల్గొన్నారు

# పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం

## అందించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ..



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 పల్లె వెలుగు** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబానికి చెందిన ఎరకట్ల కృష? గారి కుమార్తె ఎరకట్ల రాజేశ్వరి గారి పెళ్లి కుదరడం జరిగింది... కానీ ఎరకట్ల కృష? నిరుపేద కుటుంబం అని గ్రామ పెద్దలు లక్ష్మణ్ బాబు గారికి తెలుపగా వారి వంతు గా. 10.000 రూపాయలు ఈరోజు ఏటూర్ నాగారం బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా గారి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి , తాడూరి రఘు, బాస పుల్లయ్య, కాకులమర్రి భాస్కర్ బాబు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, మెరుగు వెంకటేశ్వర్లు, కాళ్ల రామకృష?, ఎ స్ కె ఖలీల్, ఎండి ముస్తఫా, బట్టు రమేష్, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరాములు, పర్వతాల ఎల్లయ్య, వావిలాల కిషోర్, వావిలాల కొమురయ్య, కటుకూరి రాఖీ, భాస రవి, శ్రీను, పాలకుర్తి ప్రేమ్ , మంతెన సతీష్, మంతిని అన్వేష్, తదితరులు పాల్గొనడం జరిగింది




# పంట నష్టపరిహారం చెల్లిస్తాం.

## ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం. మంత్రి సీతక్క ..

**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 పల్లె వెలుగు** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం లో వడగళ్ల వాన అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు, వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని, ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు. వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ, కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రి తో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆర్డిఓ వెంకటేష్, మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# కుల మతాలకు అతీతంగా హనుమాన్ జైత్రయాత్ర : ఏఈ నాగరాజ్ గౌడ్



**డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 12** కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా డోన్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాషా హిందూ ముస్లిం క్రైస్తవ కులాలకు ఆదర్శంగా సర్వ మతాలు సమానము అనే విధంగా హనుమాన్ జైత్రయాత్ర కార్యక్రమం నందు ముస్లిం అయినా కూడా కాషాయం హనుమాన్ కండువా ధరించి సింధూరం పెట్టుకుని యాత్రలో విధి నిర్వహణను నిర్వహించారు.ఇంతవరకు పార్టీలకతీతంగా కుల మతాలకు అతీతంగా సేవలు అందిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాష ప్రశంసనీయుడు ఏ పార్టీ వారు తప్పు చేసినా అధికార పార్టీ వారు తప్పు చేసినా వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకొని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాషా పౌరులకు మహిళలకు మంచి రక్షణ కల్పిస్తున్న అధికారి నంద్యాల జిల్లా కర్నూలు జిల్లాకే ఆదర్శం అని ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజ్ గౌడ్ అభినందనలు తెలియజేశారు. హనుమాన్ జయంతి యాత్ర కార్యక్రమంలోరిటైర్డ్ మిలటరీ ఆఫీసర్ వాల్మీకి రామయ్య భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నాయకులు హేమ సుందర్ రెడ్డి, వీరబ్రహ్మేంద్రస్వామి,ధర్మకర్తల మండలి చైర్మన్ వీరనారాయణ ఆచారి, విశ్వహిందూ పరిషత్ కెంచె శ్రీరామ్ బందీక్ రామకృష?వడ్డే మహారాజ్ ఒంటెద్దు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఫలితాలు సాధించిన ఏపీ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు




**బనగానపల్లె ఏప్రిల్ 12 పల్లె వెలుగు** ఇంటర్మీడియట్ ఫలితాల్లో బనగానపల్లె ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులతో ఉత్తీరు?లైనట్టు ఆయా కళాశాలల ప్రిన్సిపల్ తెలియజేశారు మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విడుదల చేసినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామలక్ష్మి తెలియజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లా డుతూ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 61 మందికి గాను 45 మంది ఉత్తీర?త సాధించారని అం దులో 453 మార్కులతో రాఘవి అనే అమ్మాయి టాపర్గా నిలిచిందని అలాగే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులు 16 మందికి గాను 14 మంది ఉత్తీర?త సాధించారని అందులో మాధవ అనే విద్యార్థి 1000 కిగాను 957 మార్కులు సాధించాడని తెలియజేశారు ఉత్తమ ఫలి తాలు సాధించిన విద్యార్థులందరినీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామలక్ష్మి అభినందించారు . ఈ కార్యక్రమంలోకళాశాలఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు

# అల్వాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**వెల్దండ ఏప్రిల్ 12** ( జనంసాక్షి ) వెల్దండ మండల కేంద్రానికి చెందిన చీమ్ముల అల్వాల్ రెడ్డి ఆరోగ్యంతో గురువారం మృతి చెందారు విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి శనివారం వెల్దండ మండల కేంద్రంలోని అల్వాల్ రెడ్డి ఇంటి దగ్గరకి వెళ్లి అల్వాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శించి తండ్రితిరుపతి రెడ్డిని ఓదార్చారు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మిర్యాల శ్రీనివాస్ రెడ్డి పంతు నాయక్ చంద్రశేఖర్ శ్రీను నాయక్ కొండల్ యాదవ్ రమేష్ నాయక్ దేవిలాల్ లక్ష్మణ్ జయరాం తదితరులు పాల్గొన్నారు

# సైద్ధాంతిక సారథి-సాంస్కృతిక వారధి మాకినేని

**ప్రజల పక్షపాతి మాకినేని బసవపున్నయ్య**

**బి, మఠం మండలం నంది పత్రిక ప్రతినిధి ఏప్రిల్ 12**

పీడిత ప్రజల విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు మాకినేని బసవపున్నయ్య గారి వర్ధంతి వేడుకలను బ్రహ్మంగారి మఠం మండలంలోని సుందరయ్య భవనంలో శనివారం వారి చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందరరేగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ... మాకినేని బసవపున్నయ్య (1914-1992) భారత కమ్యూనిస్టు ఉద్యమ అత్యున్నత నేతల్లో ముఖ్యులు. ఉద్యమం వివిధ దశల్లో మార్గదర్శకత్వం వహించడమేగాక సైద్ధాంతికంగా కీలక భూమిక పోషించిన మేథా సంపన్నుడని వారు అన్నారు. తన శక్తియుక్తులన్నిటినీ ప్రజల కోసం ప్రజా ఉద్యమాల కోసమే అంకితం చేసి ఆఖరు వరకూ పోరాడిన అచంచల యోధుడు. ప్రథమ సోషలిస్టు దేశమైన సోవియట్ యూనియన్ విఛిన్నమైన కొద్ది మాసాల్లోనే సిపిఐ(ఎం) అఖిల భారత మహాసభలలో అరుణ పతాకావిష్కరణ చేసి కమ్యూనిజం అజేయమనే ఆత్మ విశ్వాసం వెలిబుచ్చిన ధీశాలి. మానవ చరిత్ర గమనాన్నే మార్చిన కమ్యూనిస్టు భావాలను వారి అపార త్యాగాలనూ ఎవరు అపహాస్యం చేయాలనుకున్నా చెల్లుబాటు కాబోదని హెచ్చరించిన సాహసి. ఉద్యమం ఎప్పుడు విధాన పరమైన అంశాలలో నిర?యాలు తీసుకోవలసి వచ్చినా సైద్ధాంతిక సంక్షోభాలు ఎదురైనా సమగ్ర అధ్యయనం చేసి దిశానిర్దేశం అందించిన ధీమంతుడని, అలుపెరగని పోరాటాలు సూర్తిదాయకంగా నిలిచాడని



ఆయన సూర్తితో అలిపిరిని పోరాటాలు సిద్ధమవుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, పార్టీ నాయకులు ఆంజనేయులు, రాహుల్, భాస్కర్, గురయ్య, అరవింద్ లు పాల్గొన్నారు.

## మద్యం దురలవాట్లపై కార్మికులకు అవగాహన సదస్సు

బనగానపల్లె ఏప్రిల్ 12 పల్లె వెలుగు మద్యం పానం దురలవాట్లపై ఎక్సైజ్ సీఐ వర్ధనాదేవి ఆధ్వర్యంలో శనివారం ఎనకండ్ల గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు మద్యం సేవించడం వల్ల కలుగు అనారోగ్య సమస్యల పైన అవగాహన సదస్సు నిర్వహించారు జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు ఎక్సైజ్ జిల్లా అధికారి రవికుమార్ సూచనల మేరకు గ్రామాలలో మద్యం నాటు సారా సేవించడం వల్ల కలుగు అనర్థాల గురించి వివరించడం జరిగిందని సీఐ వర్ధనా దేవి ఎస్సై కమలాకర్ పేర్కొన్నారు. బనగానపల్లె ఎక్సైజ్ పరిధిలోని యనకండ్ల గ్రామం పరిధిలోని సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు, లారీ కార్మికులకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. అలాగే నాటు సారా అమ్మిన రవాణా చేసిన తమ దృష్టికి తీసుకురావాలని సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని వారు పేర్కొన్నారు. మద్యం సేవించి ఇంటి యజమాని అనారోగ్యానికి గురైయితే ఆ కుటుంబం వీధిన పడుతుందని, యువత మద్యానికి బానిసలు అయితే సమాజ అభివృద్ధి కుంటుపడుతుందని వీటిని దృష్టిలో పెట్టుకొని మద్యానికి దూరంగా ఉండాలని వారు చెప్పారు. -డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు:-మద్యానికి పూర్తిగా బానిసలు అయిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో డి అడిక్షన్ సెంటర్ అందుబాటులో ఉందని ప్రభుత్వ డాక్టర్, ఎక్సైజ్ సీఐ వర్ధనాదేవి, ఎస్ఐ కమలాకర్ లు తెలిపారు. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యానికి పూర్తిగా బానిసలైన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో డి అడిషన్ సెంటర్లో చికిత్స పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో లారీ కార్మికులు సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు గ్రామ ప్రజలు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ఏపీ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ ఫలితాల్లో అమరాపురం ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులతో ఉత్తీరు?లైనట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపల్ ఓబులప్ప తెలియజేశారు. మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విడుదల చేసినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ సందరరేగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 83 మందికి గాను 75 మంది ఉత్తీర?త సాధించారని అందులో ఎంపీసీ లో టీ రష్మిక 442/470, బైపిసి నందు ఎన్ గంగోత్రి 436/440, సిఇసి నందు డి రేఖ 438/500, ఎంఈసి నందు యస్ భీరేంద్ర 386/500 గా ఉత్తమ మార్కులతో టాపర్గా నిలిచారు. అలాగే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులు 90 మందికి గాను 82 మంది ఉత్తీర?త సాధించారని అందులో బైపీసీ నందు టి సింధు 974/1000, ఎంపీసీ నందు ఆర్ అనిక్తా 949/1000, సిఈసి నందు ఎం మౌనిక 929/1000 మార్కులు సాధించారని తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరినీ కళాశాల ప్రిన్సిపల్ ఓబులప్ప అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

## తిండిలో తేడా వద్దనే సన్న బియ్యం పంపిణీ

**ప్రతి ఒక్కరు సన్న బియ్యం తీసుకోవాలి... మంత్రి సీతక్క**



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 పల్లె వెలుగు ములుగు: ధనికుడు పేదవాడు ఒకే రకమైన బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం తాడ్వాయి మండలం మండల తోగు గుత్తి కోయగూడెంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి గుత్తి గూడెం లో పాఠశాలలో పిల్లలు, గుత్తి కోయ ప్రజలతో కలిసి సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని భుజించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సన్నం బియ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర?యం తీసుకున్నారని అన్నారు. రానున్న రోజులలో రేషన్ కార్డు లేని నిరుపేదలందరికీ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున రెండు లక్షల 57 వేల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఆదివాసి గుడాలలో ఏజెన్సీ గ్రామాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అర్హులైన వారందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మండల తోగు గూడెం వాసులతో కలసి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మాజీ ప్రజా ప్రతినిధులు భోజనం చేశారు.



## ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం



డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 12 : కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్ , ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఐపీఎస్ సూచనల మేరకు, డోన్ డీఎస్పీ పి.శ్రీనివాస్ పర్యవేక్షణ లో శనివారం డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష మరియు సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల లో ఇంటర్ మరియు స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హెల్మెట్ యొక్క ఆవశ్యకత, ట్రాఫిక్ రూల్స్, డ్రంకెన్ డ్రైవ్ , అతి వేగం తదితర ముఖ్యమైన విషయాల గురించి వివరంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 12 స్థానిక : ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ నందు గుర్తుతెలియని వ్యక్తి ఎర్రగుంట్ల పరిదిలో రైలు ప్రమాదంలో మరణించగా మృతదేహాన్ని ఉంచగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు బందువులు ఎవరు లేకపోవడంతో ఎర్రగుంట్ల రైల్వే పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు సాయంత్రం 05:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,అహమద్ హుస్సేన్, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ, సుమన్ బాబు,శ్రీరామ్,ప్రసన్న కుమార్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.. 82972 53484, 9182244150.

## వివాహ మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి.భగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్ .**



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 పల్లె వెలుగు ములుగు నియోజకవర్గం వెంకటాపూర్ మండలం, నర్సాపూర్ గ్రామం. తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు ,సంక్షేమశాఖ మంత్రివర్యులు-శ్రీమతి. డాక్టర్,,దనసరి. అనసూయ(సీతక్క)గారి ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల. అశోక్ గారి సూచనలమేరకు,,ఈరోజు ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్(రామప్ప)మండలంలోని నర్సాపూర్ గ్రామంలో మాజీ %వీూజ%-శ్రీ,,శే,,కూన. రాజయ్య గారి కుమారుడు వివాహమహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు-బైరెడ్డి. భగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి. శ్రీనివాస్ గార్లు. ఈ కార్యక్రమంలో భాగంగా వారితోపాటు-గ్రామకమిటి అధ్యక్షులు-బొచ్చు. అశోక్,జిల్లా కార్యదర్శి-చక్రపు. రాజు,సీనియర్ నాయకులు-పటేటి. రమణారెడ్డి,బొచ్చు. శంకర్,%ూూజూ% చైర్మన్-మాదుగుల. రమేష్,మాజీ %వీూజ%-గోపు. స్వప్న-వాసుదేవరెడ్డి,కుమారస్వామి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నల్ల రవికిరణ్ ను పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

**10 వేల రూపాయల ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందజేత**



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 పల్లె వెలుగు హనుమకొండ: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవి కిరణ్ తండ్రి నల్ల రవీందర్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పరామర్శించారు. స్వర్గీయ నల్ల రవీందర్ చిత్రపటానికి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. నల్ల రవికిరణ్ ను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పదివేల రూపాయల ఆర్థిక సాయం 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాంచాలక్క, గ్రేటర్ వరంగల్ కమిటీ అధ్యక్షులు ఉచత శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గూడూరు నరేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అధికార ప్రతినిధి వేల్పుల మణెమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్, రామ్మూర్తి, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి సురేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు ఆవునూరి కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి నర్మెట్ట యాదగిరి, కె. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## భక్తులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు





హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈరోజు... కల్వకుర్తి పట్టణం కైలాసగుట్ట హనుమాన్ దేవాలయం మరియు హనుమాన్ నగర్ లోని హనుమాన్ దేవాలయాలలో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలకు హాజరైన.. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్%ు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు... ఈ సందరరేగా... భక్తులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ... పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి,స్వామి ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని,తనను పూజా కార్యక్రమాలకు ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు... ఈ కార్యక్రమాల్లో... మాజీ మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం గారు, ఆలయ కమిటీ చైర్మన్ చింతల వెంకట్ రెడ్డి,గౌరవ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్ రెడ్డి, కార్యదర్శి శ్రీశైలం (మాజీ మున్సిపల్ చైర్మన్),సభ్యులు తలసాని జనార్దన్ రెడ్డి(%జూఖఎం% చైర్మన్),పురం శేఖర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,సైదులు యాదవ్,మల్లేష్ యాదవ్,చందు ముదిరాజ్,బృంగి వివేకానంద,బొట్టు రాజు,భగత్ సింగ్,రామచందర్ సింగ్,%జు౦% వెంకటయ్య, గణేష్,మహేష్ లతో పాటు పాల్గొన్నారు.

## పండ్ల తోట పెంపకానికి దరఖాస్తులు ఆహ్వానం: ఏపీవో జగదీష్

అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 12: మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పండ్ల తోట పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఏపీవో జగదీశ్వర్ ప్రకటనలో వారు మాట్లాడుతూ 2025-26 సం!! నికి సంబంధించి 5.00 ఎకరాలు లోపల గల రైతులు అందరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెట్ట భూములలో పండ్ల తోటల పెంపకం క్రింద నీటి వసతి కలిగిన లేక నీటి వసతి లేకపోయిన కూడా దాదాపు అన్ని రకాల పండ్ల తోటల పెంపకం కింద చింత, అల్లనేరేడు, మామిడి, జామ, సపోటా, దానిమ్మ, చీని, మల్లె, గులాబీ, అంజూర, డ్రాగన్ ఫ్రూట్, మునగ వంటి పంటలు 100% సబ్సిడీతో ఇస్తున్నారు. కనుక ఆసక్తి కలిగిన రైతులు అందరు ఉపాధి హామీ జాబ్ కార్డు, ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం,1-బి అడంగల్, చిన్న సన్నకారు రైతు సర్టిఫికెట్ మరియు ఒక ఫోటో, జిరాక్స్ కాపీలు తీసుకొని మీ గ్రామం కల ఫీల్డ్ అసిస్టెంట్ లేదా గ్రామ సచివాలయం మరియు మండల ఎంపీడీవో కార్యాలయం నందు అప్లికేషన్ ఇచ్చిన ఎడల మీకు కావాల్సిన పంటకు సంబంధించి పండ్లతోటలు మంజూరు చేయదురు. కనుక మండలంలోని రైతు సోదరులు అందరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఏపీవో జగదీష్ కోరారు.



## జగిత్యాలలో భారీ అగ్ని ప్రమాదం

జగిత్యాల జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 2 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ శివారులోని మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో శనివారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో సుమారు 5 వేల క్వింటాళ్ల వరి ధాన్యం, 85 వేల గోనె సంచులు కాలి బూడిదైనట్లు మిల్లు యజమాని గంగారెడ్డి తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా దాదాపు రూ. 2 కోట్ల విలువైన ఆస్తి నష్టపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి







## ఇప్ప చెట్లను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## అంగన్వాడి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం. మంత్రి సీతక్క

ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 పల్లె వెలుగు ములుగు: అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పోషణ పక్షం కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ములుగు మండలం రాయిని గూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రం, కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి కార్యక్రమాన్ని పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలోని ఇప్పపువ్వు చెట్లను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇప్పప్పుతో చేసిన లడ్లు తిన్న ప్రతి ఒక్కరికి రక్తం పెరుగుతుందని, ఇలాంటి వ్యాధులు దరిశోకమని అన్నారు. అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న టీచర్లు చిన్నపిల్లలను తమ పిల్లలుగా భావించి మంచి ఆహారం అందజేయాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారి వేతనాలు పెంచడమే కాకుండా పదవీ విరమణ చేసే సమయంలో ఇచ్చే డబ్బులపై నిర?యం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరో వారం రోజులలోగా 14 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కల్తీ లేని ఆహారం తీసుకొని ఆరోగ్యకరంగా ఉండాలని అన్నారు.

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్** ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గరిణే మహిళలకు ఆశ వర్కర్లు ఆరోగ్యం పట్లతీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి తెలుపాలని అన్నారు. ఆశ వర్కర్లు గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి గరిణే స్త్రీలను గుర్తించి వారికి అందవలసిన పోషక పదార్థాలను అందించడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. గరిణే స్త్రీలకు మెనూ ప్రకారం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆశా వర్కర్లు క ృషి చేయాలని అన్నారు. అనంతరం వికలాంగులకు చెక్కులు పంపిణీ,తల్లిని తండ్రిని కోల్పోయిన పిల్లల పోషణ చూసేవారికి చెక్కులను, వికలాంగులకు సైకిళ్లను, కార్యక్రమంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు, చిన్నపిల్లలకు భోజనం తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు వికలాంగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు




అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ ఫలితాల్లో అమరాపురం ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులతో ఉత్తీరు?లైనట్లు ఆయా కళాశాల ప్రిన్సిపల్ రామక ృష? నాయక్ తెలియజేశారు. జూనియర్ కళాశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విడుదల చేసినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ సందరరేగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 104 మందికి గాను 75 మంది ఉత్తీర?త సాధించారని అందులో ఎంపీసీ లో జి ఎం కీర్తన 456/470, బైపిసి నందు ఆర్ సంధ్య 421/440, సిఇసి నందు పి జి సాయి నిఖిల్ 466/500, హెచ్ ఈ సి నందు హెచ్చి ప్రత్యూష 372/500 లు ఉత్తమ మార్కులతో టాపర్గా నిలిచారు. అలాగే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులు 70 మందికి గాను 63 మంది ఉత్తీర?త సాధించారని అందులో ఎంపీసీ పి సంగీత 966/1000, బైపీసీ నందు కె అక్షయ 966/1000, సిఈసి నందు కే మానస 927/1000, యచ్ ఇ సి నందు వి నాగమణి 799/1000 మార్కులు సాధించారని తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరినీ కళాశాల ప్రిన్సిపల్ ఓబులప్ప అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర బ ృందం పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ పంపావతి స్వామి రథోత్సవం

## మండల టిడిపి నాయకులు దేశాయ్ గురు రాజ్



నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 11 కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో నందవరంలో శ్రీ శ్రీ శ్రీ పంపాపతి స్వామి రథోత్సవానికి టిడిపి మండల నాయకులు దేశాయ్ గురురాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ శ్రీ పంపాపతి స్వామి వారు చాలా మహిమగల మహానుబావులు అని జాతర సందర్భంగా రథోత్సవానికి భక్తులందరికీ శ్రీ పంపాపతి స్వాములవారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్ , ఆశేష ,దేశాయ్ యూత్ సబ్యులు, టిడిపి నాయకులు, పోలీస్ బ ృందం , గ్రామ మహిళలు చిన్నారులు వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు



# పురుగుల మందు తాగి కౌలు రైతు ఆత్మహత్య

## అప్పులు అధికమై.. బతుకు భారమై..

## పురుగుల మందు తాగి బలవన్మరణం

గూడూరు పల్లె వెలుగు కర్నూల్ మండలం రేమట గ్రామానికి చెందిన కౌలురైతు కొమ్ము లక్ష్మన్న గురువారంఆత్మహత్య చేసుకున్నాడు. అప్పులబాధ తాళలేక గూడూరు మండలం నుండి రామటకు వెళ్లే దారిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు . ఇందుకు సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రేమట గ్రామానికి చెందిన కొమ్ము లక్ష్మన్న వయస్సు 39 సంవత్సరాలు ఇతను 3.28 ఎకరాలు భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు. సరైన దిగుబడులు లేక తీవ్ర నష్టాలు వచ్చాయి. ఏటా సాగు పెట్టుబడి కోసం అప్పు చేశారు లక్ష్మన్నకు సరైన దిగుబడి రాక వాటిని తీర్చలేకపోయారు. ఈ క్రమంలో వడ్డీలు అధికమై సుమారు ఆరు లక్షల 50 వేల రూపాయల మేర అప్పు పెరిగిపోయింది. దీంతో అధిక ఒత్తిడికి లోనై.. అప్పుల బాధ తాళలేక తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. గురువారం ఉదయం 5:30 నిమిషాల సమయంలో గూడూరుకు వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పిన కొమ్ము లక్ష్మన్న రాత్రి 6గంటలైనా ఇంటికి రాలేదు. దీంతో భార్య మహేశ్వరి ముగ్గురు కుమార్తెలు కుమారుడు ఆందోళన చెందారు. అంతలోనే లక్ష్మన్న తమ్ముడు అయినటువంటి రామ గిడ్డయ్య మ ృతుడు భార్యకు ఫోన్ చేసి మా అన్న గూడూరు నుండి రెమటకు వచ్చే దారిలో రేమటకు ఒక కిలోమీటర్ దూరంలో స్ప ృహ కోల్పోయి ఉన్నారని వదినకు సమాచారం అందించగా కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు అక్కనుండి చికిత్స నిమిత్తం కర్నూల్ హాస్పిటల్ కి తరలించగా హాస్పటల్లో కోలుకోలేక శనివారం మరణించినట్లు తెలిపారు మ ృతుడి భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు

# మహాలక్ష్మి శ్రీనివాస్ కు రాజకీయ అడ్వైజరి లో చోటు




అనంతపురం ఏప్రిల్ 12 పల్లె వెలుగు దినపత్రిక (రాజకీయ వెలుగు ) అనంత నగరానికి చెందిన వై సీ పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అహుడ మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ కు ఆ పార్టీ పొలిటికల్ అడ్వైజరి కమిటీలో చోటు దక్కింది. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైసీపీ సీనియర్ నేతలను నియమించారు. మొత్తం 33 మందికి గాను ఈ పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో మహాలక్ష్మి శ్రీనివాస్ చోటు దక్కింది.

# వైసీపీ పొలిటికల్ అడ్వైజరి కమిటీ లో మాజీ ఎంపీ తలారి రంగయ్య




అనంతపురం ఏప్రిల్ 12 పల్లె వెలుగు అనంతపురం జిల్లా వైసీపీ పొలిటికల్ అడ్వైజారి కమిటీ లో మాజీ ఎంపీ, కళ్యాణ దుర్గమ్ సమన్వయ కర్త తలారి రంగయ్య ను నియమిస్తూ.. వైసీపీ కేంద్ర పార్టీ కార్యక్రమం నుంచి వైసీపీ అధ్యక్షులు వైస్ జాగన్ శనివారం ఓ ప్రకటన లో ఉత్తర్వులు జారీ చేసారు. తలారి రంగయ్య కు పలువరు వైసిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



బినారాయణఖేడ్ ఏప్రిల్/12/ ( పల్లె వెలుగు నారాయణఖేడ్ మండల పరిధిలోని కొండాపూర్ ప్రసిద్ధి చెందిన ఆలయం లో హనుమాన్ జయంతి సందరరేగా ఈరోజు ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాదాలు స్వీకరించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అనంతరం కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజ్ వారిని శాలువాతో సన్మానించి ఆశీర్వదించడం జరిగింది అనంతరం వారు అక్కడ ఏర్పాటు చేసిన హెూమ యజ్ఞ పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం అన్న ప్రసాదాలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మాజీ పార్లమెంట్ ఎంపీ బిబి పాటిల్ , పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గ పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# తిండిలో తేడా వద్దనే సన్న బియ్యం పంపిణీ

## ప్రతి ఒక్కరు సన్న బియ్యం తీసుకోవాలి... మంత్రి సీతక్క





ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 12 ( పల్లె వెలుగు తాడ్వాయి మండలం మండల తోగు ( గుత్తి కోయగూడెం ) ధనికుడు పేదవాడు ఒకే రకమైన బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం తాడ్వాయి మండలం మండల తోగు గుత్తి కోయగూడెంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి గుత్తి గూడెం లో పాఠశాలలో పిల్లలు, గుత్తి కోయ ప్రజలతో కలిసి సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని భుజించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సన్నం బియ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర?యం తీసుకున్నారని అన్నారు. రానున్న రోజులలో రేషన్ కార్డు లేని నిరుపేదలందరికీ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున రెండు లక్షల 57 వేల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఆదివాసి గుడాలలో ఏజెన్సీ గ్రామాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అర్హులైన వారందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మండల తోగు గూడెం వాసులతో కలసి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మాజీ ప్రజా ప్రతినిధులు భోజనం చేశారు.



# మన జిల్లా కు 13వ స్థానం




అనంతపురం ఏప్రిల్ 12 పల్లె వెలుగు దినపత్రిక విద్యా వెలుగు పలితాలు అంటే కొంతమందికి సంతోషం, కొంతమందికి దుఃఖం మరి కొంతమందికి నిర్లక్ష్యం. న్యూస్ పేపర్ చూస్తే ఆత్మహత్యలు. ఇవి పరీక్ష ఫలితాల 'ఫలితాలు ' ఇంకా అసలు విషయానికి వస్తే ఇంటర్ ఫలితాల్లో అనంతపురం జిల్లా విద్యార్థులు సత్తాను చాటుకున్నారు రెండవ సంవత్సరంలో 19,541 మంది పరీక్షలు రాయగా 15,541 మంది పాసయ్యారు. 80% మంది పాస్ పర్సంటేజ్ తో అనంతపురం జిల్లా రాష్ట్రము లో నే 13వ స్థానం నిలిచింది. ఫస్ట్ ఇయర్ 22,824 మంది కి 14,439 మంది పాసయ్యారు. 63 శాతం పాస్ పెర్సెంటేజ్ తో రాష్ట్రము లో 17వ శాతం జిల్లా లో నిలిచింది.

# అనంత లో హనుమాన్ జయంతి సంబరాలు

అనంతపురం నగరశివారులోని సోములదొడ్డి లో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా.. జాతీయ రహదారి పక్కనే ఉన్న భారీ ఆంజనేయుల స్వామి విగ్రహం డ్రోన్ వీడియో అందరిని ఆకట్టుకుంది. హనుమాన్ జయంతి సందర్భంగా.. ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సోములదొడ్డి గ్రామ ప్రజలు, భక్తులు ఆంజనేయ స్వామి ని దర్శనం చేసుకొని, ఆలయ కమిటీ వారు అందజేసిన తీర్థం ప్రసాదాలు స్వీకరించరు.



# మాజీ ఉపసర్పంచ్ బొంతల రాజు మరణం పార్టీకి తీరని లోటు.

## బారాస పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్.

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 12(పల్లె వెలుగు

వెంకటాపూర్ ( రామప్ప)మండల కేంద్రంలో ని మాజీ ఉపసర్పంచ్ బొంతల రాజు మరణం బారాస పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు పార్టీకి పదవికి నమ్మిన బంటుగా పనిచేసే మండల కేంద్రము ప్రజలఆదరాభిమానాలు పొంది చిన్న వయసులోనే రెండు నెలలు మృత్యువుతో పోరాడి ఈరోజు మరణ వార్త వినడంతో మండల కేంద్రంలోని ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారని బాదాప్త హృదయంతో మదనపడ్డారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పార్థివదేహానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి పిల్లలకు వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెడబోయిన అశోక్ పిఏసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్ మాజీ ఎంపీటీసీ దగ్గు ప్రభాకర్ రావు మాజీ సర్పంచ్ జ్ఞానేందర్ నరేడ్ల విజేందర్ సీనియర్ నాయకులు చంటి భద్రయ్య మాజీ ఎంపిటిసి గాజుల శ్రీనివాస్ పి ఎస్ ఎస్ డైరెక్టర్ కొప్పుల అనిల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ జహీర్ పార్టీ నాయకులు సుధాకర్ రావు దగ్గు సత్యం కొప్పుల రవి .. మహేందర్ రావు . వీరమల్లు . మరియు వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# రాజీవ్ యువ వికాసం అప్లికేషన్స్ ఏప్రిల్ 20 వరకు పొడిగించాలి

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జన్ను రవి మాదిగ

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 12(పల్లె వెలుగు

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు పేద ప్రజల కు ఉపాధి కల్పించడం కోసం ఏర్పాటుచేసిన బృహత్తర పథకం రాజీవ్ యువ వికాసం ఈ పథకం గ్రామీణ ప్రజలు ఎస్సీ ఎస్టీ బీసీ మరియు ఈ బీసీ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేయడమైనది ఇట్టి పథకం అప్లై చేసుకోవడానికి కులము ఆదాయము నివాసము సర్టిఫికెట్లతోపాటు బ్యాంక్ అకౌంటు పాన్ కార్డు ఇతరత్రా సర్టిఫికెట్ల తో అప్లై చేయవలసిందిగా అధికారులు నిర?యించినారు కానీ గ్రామీణ ప్రజలకు ఈ విషయం సమాచారం తెలవడానికి ఆలస్యమైంది దానితోపాటు అప్లై చేసుకోవడానికి సమయం తక్కువ ఉన్నది కావున ఇప్పటికే సమయం అయిపోతున్నందున లిఏప్రిల్ 20 తేదీ వరకు పెంచాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి మాదిగ భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అలువాల రాజకుమార్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కనకం దేవదాసు కలిసి కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రాన్ని అధికారికి ఇవ్వడం జరిగింది.




# హనుమాన్ జయంతి శోభాయాత్ర లో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్





నారాయణఖేడ్ ఏప్రిల్/12/ పల్లె వెలుగు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో వీర హనుమాన్ జయంతి సందరరేగా శనివారం శోభాయాత్ర కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గ్జపు మచ్చేందర్ హాజరై హనుమంతుని ఆశీస్సులు అందుకున్నారు. ఈ శోభాయాత్రలో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు భజరంగదాల్ యువకులు పాల్గొన్నారు.ముఖ్యంగా,రజినీకాంత్ పత్తి రామకృష? , సాయిరాం,సతీష్ ,సంతోష్ ,రాజు, నవీన్, ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధాన్ రెడ్డి, పరశురాం రెడ్డి,అభి పవార్,తదితరులు భక్తులతో కలిసి హనుమంతుని నినాదాలతో ఊరంతా మార్మోగించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం నారాయణఖేడ్ పట్టణంలో భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్ హెచ్ఆర్ సి వరంగల్ జిల్లా అధ్యక్షుడినీ పరామర్శించిన

## తెలంగాణ ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య 10 వేల రూపాయల ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందజేత



హనుమకొండ: న్యూస్: ఏప్రిల్ 12( పల్లె వెలుగు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవి కిరణ్ తండ్రి నల్ల రవీందర్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పరామర్శించారు. స్వర్గీయ నల్ల రవీందర్ చిత్రపటానికి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. నల్ల రవికిరణ్ ను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పదివేల రూపాయల ఆర్థిక సాయం 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాంచాలక్క, గ్రేటర్ వరంగల్ కమిటీ అధ్యక్షులు ఉచత శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గూడూరు నరేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అధికార ప్రతినిధి వేల్పుల మణెమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్, రామ్మూర్తి, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి సురేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు ఆవునూరి కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి నర్మెట్ట యాదగిరి, కె. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## ఈనెల 16,వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో జరిగే భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలి , ఏఐటియుసి, జిల్లాప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 12(పల్లె వెలుగు ఈరోజు వెంకటాపూర్ మండల కేంద్రములో భవణ నిర్మాణ కార్మిక సంఘం కార్యకర్తల సమావేశం బండి నర్సయ్య అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ భవణ నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు, అనేక పోరాటాల ఫలితంగా భవనిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగినది అన్నారు, కానీ దాని ద్వారా కార్మికులకు లభిస్తున్న ఫలితాలు నామమాత్రంగా ఉన్నాయి అన్నారు, ఆస్పత్రిలో ప్రసూతికి,రూ,,30000/- ఆడపిల్ల పెళ్ళికి రూ,30000/-ఇస్తున్నారు దానిని రూ,,100000/-కు పెంచాలని అలాగే సహజ మరణానికి రూ,,1,30000/- ప్రమాధ మరణానికి రూ,,6,30000/- ఇస్తున్నారు,మరణం అనేది ఎలా జరిగినా మరణమే కాబట్టి రూ, 10,00000/- అందించాలని డిమాండ్ చేశారు కనుక ఈ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం అన్నారు, అందులో భాగంగా ఈనెల 16 వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవణములో జరిగే తెలంగాణ భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ద్వితీయ మహాసభలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, సంఘం జిల్లా కోశాధికారి కొక్కుల రాజేందర్, ఏఐటియుసి మండల నాయకులు తోట సంపత్, దేవేందర్, సురేష్, నారాయణ, శీలం శివకుమార్. విజయ్ మరియు భవన నిర్మాణం కార్మికులు పాల్గొన్నారు

# హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ ఏప్రిల్/12/ పల్లె వెలుగు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లో శనివారం హనుమాన్ జయంతి సందరరేగా పట్టణం లోని మంగల్ పేట్ లో గల భవాని అమ్మవారి ఆలయంలో నుండి హనుమాన్ శోభాయాత్ర భజరంగ్ దళ్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో పట్టణం లో ప్రధాన రహదారిలో నిర్వహించిన శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అంతరం వారు అక్కడికి విచ్చేసిన భక్తులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే స్వామివారికి హారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం బజరంగ్ దళ్ సభ్యులందరూ కలిసి ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్ సెట్,సంగన్న న్యాయవాది,శ్రీనివాస్ రెడ్డి,ఆకాష్ రావు పాటిల్,ప్రకాష్ రాథోడ్, నాగిరెడ్డి,దత్తు రెడ్డి,అర్జున్,మరియు బజరంగ్ దళ్ శాఖ సభ్యులు, యువకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ప్రభుత్వం హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం





## పేదల అభిప్రాయం మేరకే పలు పథకాల అమలు. 33 కోట్ల రూపాయలతో చేపట్టిన రోడ్ల పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 12 (పల్లె వెలుగు

మేము ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తాను ములుగు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని పేద ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రభుత్వం పలు పథకాలనుప్రవేశపెడుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి మండలంలోని జంగాలపల్లి గ్రామం నుండి జగ్గన్న గూడెం గ్రామం వరకు 33 కోట్ల రూపాయలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందరరేగా రాయిని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో

అనేక సంవత్సరాలుగా లోతట్టు ఏజెన్సీ గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం కల్పించాలని పాలకులకు మొరపెట్టుకున్నప్పటికీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, గ్రామాలలో రోడ్లు పనులే కాకుండా జంగాలపల్లి గ్రామం నుండి జగ్గనగూడెం గ్రామం వరకు చేపట్టిన ప్రధాన రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. జగ్గన్నగూడెం గ్రామం వద్ద గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో లోవల్ బ్రిడ్జి నిర్మించింది అని అయినప్పటికీ ఏజెన్సీ గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు రెండు పంటలు పండించుకోవడానికి కాల్వల ద్వారా గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని,

లక్నవరం సరస్సులో నిత్యం నీరు నిల్వ ఉండే విధంగా స్టోరీ చేయడం జరుగుతుందని వివరించారు. ఏజెన్సీ గ్రామాలలోని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారం లోగా చేపట్టడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెనుకబడిన ప్రజల కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నానని, రానున్న రోజులలో ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మార్వో విజయ భాస్కర్, పంచాయతీరాజ్ ఇ, ఇ, అజయ్ కుమార్, ఆయా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్..

తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్.. కార్యక్రమంలో భాగంగా దేవకీ గార్డెన్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమన్వయ సమావేశంలో



# శ్రీవరాహనరసింహ్మ స్వామి కోరల నుంచి పుట్టినది తుంగభద్రనది.

## -జీవరాసికి అమృత తుల్యమైన తాగు, సాగు నీరందించి జీవనాడిగా నిలిచింది.

మంత్రాలయం ఏప్రిల్ 12 (పల్లె వెలుగు ప్రతినిధి) కర్నాటక కదుర్ జిల్లాలోని వరాహపర్వతం గంగ మూలలో తుంగానది పురుడు పోసుకొంది. ఇక్కడి నుంచి వాయివ్యదిశగా ప్రవహించి మహావేగంతో శ్రీశారదాదేవి నిలయమైన శ్రీశృంగేరి క్షేత్రాన్ని దాటి షిమోగాకు సుమారు తొమ్మిది చదరపు మైళ్ళ దూరంలో ఉన్న 'కుడ్లి' అను ప్రదేశంలో భద్రనదితో కలిసి తుంగభద్రగా మారింది. పవిత్ర భారతదేశంలో ప్రవహించు మహాపుణ్య నదులలో తుంగభద్రనది ఒకటిగా వాసిగాంచింది. ఈనది సహ్యాద్రి పర్వతంపై వెలసిన వరాహస్వామి కోరల నుంచి పుట్టి ప్రవహిస్తున్నట్లు మన ఇతిహాసాలు, పురాణాలు పేర్కొంటున్నాయి. సాక్షాత్తు శ్రీమహావిష?వు అవతారమైన వరాహస్వామి కోరలనుంచి ఉదవించడం వల్ల ఈ నది నీరు అత్యంత తియ్యదనాన్ని సంతరించుకొందని పురాణాలు వివరిస్తున్నాయి. వరాహ స్వామి పాదాల నుంచి పుట్టిన గంగానది నీటిలో స్నానం చేయటం వల్ల పాపాలు సమసి పోతాయని, తుంగభద్ర నీటిని సేవించడం వల్ల సర్వరోగ నివారణ జరుగుతుందని ప్రతీతి. తుంగభద్రనది ఎంతో పవిత్రత, ప్రాముఖ్యత సంతరించుకొన్నదని చెప్పడానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఈనదీ తీరంలో పుణ్యక్షేత్రాలు ఎన్నో నెలకొన్నాయి. శృంగేరి చంద్రమౌళీశ్వరస్వామి, శారదాదేవి, (తుంగ, భద్ర నదులు కూడ్లి సంగమం స్థానంలో) శృంగేరి పీఠం, హరిహర క్షేత్రం, హంపీక్షేత్రం, మహిమాన్విత మంత్రాలయ క్షేత్రం, దక్షిణకాశిగా వాసి గాంచిన అలంపూర్ జోగులాంభ క్షేత్రం, తుంగభద్రమ్మ కృష?మ్మ ఒడిని చేరు స్థలంలో సంగమేశ్వరం, పాపనాశని క్షేత్రాలు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించాయి. తన తీరంలో వెలసిన పుణ్యక్షేత్రాల సంగమంతో తుంగభద్రమ్మ మరెంతో విశిష్టతను సంతరించు కొందంటే అది అతిశయోక్తి కాదని చెప్పవచ్చు. నాటి చరిత్రలో ఈనది బహుళార్థ సాదకతతో విస్తరించి జీవులకు అమృత తుల్యమైన జలాన్ని అందించి ప్రాణాలు నిలుపుతోంది. బీడు భూములకు సాగునీరు సరఫరా చేసి అన్నపూర?గా తీరగ్రామాల ప్రజలకు ప్రాణదాత అనటం సముచితమే మరి. అంతటి విశిష్టత తీరగ్రామాల ప్రజల వికృతచేష్టలవల్ల కలుషితమై దైన్యంతో విలవిలలాడుతోంది. సాక్షాత్తు శ్రీమహావిష?వు అవతారమైన వరాహమూర్తి కోరలనుంచి ఉదవించి తాను ముందుకు సాగినంత మేర భూమాతకు పచ్చదనం పంచింది. జీవరాశికి అమృతతుల్యమైన తాగు, సాగు నీరందించి జీవనాడిగా నిలిచింది.

# జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ ప్రకాష్




(పల్లె వెలుగు /జహీరాబాద్ : జహీరాబాద్ , కోహీర్ మండలం,సజ్జాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ జ్యోత్స్న దంపతుల కుమార్తె జన్మదిన వేడుకలలో రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ మరియు వారి బృందం అందరూ కలిసి పాల్గొని ఆ కుమార్తెను ఆశీర్వదించారు.ఇట్టి కార్యక్రమంలో రాజ్ కుమార్, కనకరాజ్,ప్రణీత్ , ప్రేమ్ కుమార్ , నర్సింలు , విజయ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# నేను ఒక విశ్వవిద్యాలయంలో పీజీ చదువుతున్నా

## -నాతోపాటు మా హాస్టల్ గదిలో ఏడుగురం ఉంటాం. -మనలను అర్థం చేసుకునే వారుంటే ఆనందం.




మంత్రాలయం ఏప్రిల్12 (పల్లె వెలుగు ప్రతినిధి) నామొహమాటమే నాకు శాపంగా మారింది. నాఖర్చుల కోసం ఇంటినుంచి నెలనెలా మావాళ్లు కొద్ది మొత్తం డబ్బులు పంపిస్తుంటారు వాటిని జాగ్రత్తగా ఖర్చు పెడుతుంటా. కానీ నాకు ఇంటి నుంచి డబ్బులు రావడం ఆలస్యం. నా ఫ్రెండ్స్ ట్రీట్ అంటూ, పార్టీ అంటూ లాక్కెళ్లి మరీ ఖర్చు పెట్టిస్తున్నారు. ఈమధ్య ఇది మరీ ఎక్కువ అవుతోంది. నెలాఖరు అయ్యేసరికి ఒక్కోసారి నేను అప్పు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. వాళ్లకి 'నో' అని గట్టిగా చెప్పలేను. ఆరోగ్యం బాగా లేనప్పుడు, చదువు విషయంలోనూ చాలాసార్లు సాయం చేశారు. నా పరిస్థితి వాళ్లకు అర్థం అయ్యేదెలా? ప్రియాంక కయ్యానికైనా, వియ్యానికైనా సమానస్థాయి ఉండాలి అంటారు. స్నేహానికీ ఇది వర్తిస్తుంది. హోదాలు, స్థాయిలు, కులమతాల విషయం పక్కన పెడితే.. మనస్తత్వం, అభిరుచులు, మనల్ని అర్థం చేసుకునే విషయంలో మనకు తగ్గ స్నేహితులనే ఎంచుకోవాలి. లేదంటే ఇలాంటి చిక్కుల్లోనే పడిపోతాం. అన్నింటికన్నా ముఖ్యమైన విషయంఏంటంటే కొన్ని పరిస్థితుల్లో మనకు లేదని' చెప్పగలగడం రావాలి. వాళ్లు మీకు సాయం చేస్తే అవసరమైన సందరాల్లో మీరూ చేయండి. అంతేగానీ మీ స్థాయికి మించి, మీరు ఇబ్బందుల్లో పడేలా ఆసాయం ఉండకూడదు. చదువుకునే వయసులో పార్టీలు, జల్సాలు అన్నదే ఎవరూ హర్షించని విషయం. వాళ్లకి బహుశా మీ ఆర్థిక పరిస్థితి తెలియక పోయి ఉండొచ్చు లేదా మీ గురించి ఆలోచించే పరిస్థితిలో వారు లేరేమో! ముందు మీఇబ్బంది వాళ్లకి అర్థమయ్యేలాచెప్పండి. మీరు ఎంతవరకు ఖర్చు చేయగలరో స్పష్టం చేయండి. వారు సాయం చేసే గుణం ఉన్నవాళ్లంటున్నారు కాబట్టి మీ సమస్యని తప్పకుండా అర్థం చేసుకుంటారు. చెప్పినా తీరు మారలేదంటే ఆస్నేహానికి దూరంగా ఉండటమే మంచిది.

# పితృదేవతలకు ఆహార నైవేద్యం ఇవ్వడంలోఆంతర్యం

మంత్రాలయం ఏప్రిల్ 12 (పల్లె వెలుగు ప్రతినిధి) శివునికి రుద్రాభిషేకం చేయించడం ద్వారా పితృ దోషం తగ్గుతుందని నమ్ముతారు. గంగానదిలో తర్పణం చేయడం లేదా పితృల పేరు మీద ఆహారదానం చేయడం. జీవన విధానం మరియు ఇతర సూచనలు: కుటుంబంలో పెద్దవారి మాటలు గౌరవించడం మరియు వారికి సేవ చేయడం.తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందడం. పూర్వీకుల పేరున మంచి పనులు చేయడం, విద్యార్థులకు సహాయం చేయడం. ప్రతిరోజూ గాయత్రీ మంత్రం జపించడం. పితృదోషం అనేది జ్యోతిష్య మరియు సంప్రదాయ నమ్మకాలపై ఆధారపడినది. మీరు ఈ సమస్యలకు సంబంధించి మరింత స్పష్టమైన పరిష్కారాలు కోరుకుంటే,అనుభవజ్ఞులైన జ్యోతిష్యులు లేదా పండితులను సంప్రదించవచ్చు.

# శంబల నగరం విశిష్టత






మంత్రాలయం ఏప్రిల్ 12 (పల్లె వెలుగు ప్రతినిధి) శంబాలా అన్న నగరం పేరు కాలచక్ర తంత్ర అనే బౌద్ధ మతగ్రంథంలో ఉందని చెబుతారు. ఇది మహాయానానికి చెందిన బౌద్ధుల సిద్ధాంత గ్రంథం. శంబాలా అన్నది ఒక భౌగోళిక ప్రదేశంగా కాక చేరవలసిన ఒక ఆధ్యాత్మిక గమ్యంగా మొదటిలో భావించడం జరిగింది. ఈ కాలచక్ర విధానంలో జీవితకాలం అంతా వెచ్చించకుండా కొద్దీ సంవత్సరాల సాధన తోనే నిర్యాణం పొందవచ్చని వీరి నమ్మకం. ఈ కాలచక్ర కథల ప్రకారం హిమాలయాలు దాటినా తరువాత సంభళ అనే రాజ్యం ఉన్నదని, దానిని పాలించే సుచంద్రుడనే రాజు శాక్యముని బుద్ధుని దగ్గర కాలచక్ర సిద్ధాంతాన్ని అభ్యసించాడని చెబుతారు. శంబాలా రాజ్యంలో ప్రజలంతా బుద్ధుడి ధర్మాలకు అనుగుణంగా నడుచుకునే వారే. యుద్ధం , శోకం, అన్నవి అక్కడ వినపడవు. అంటే భూమి మీద సంతోషం వెల్లివిరిసే ప్రదేశం అన్నమాట. ప్రపంచమంతా దుర్మార్గం పెచ్చు పెరిగినప్పుడు శంబాలారాజు దుష్టసంహారం చేసి భూమి మీద శాంతి స్థాపిస్తాడని వీరి భవిష్యవాణి. ఇక శాంగ్రిలా నగరం గురించి. జేమ్స్ హిల్టన్ అనే నవలాకారుడు. 'ఆకాశం నుండి వేరుచేసే స్పష్టమైన వక్రరేఖ హారిజోన్'(ఆకాశం నుండి వేరుచేసే స్పష్టమైన వక్రరేఖ హారిజోన్)అనే పుస్తకంలో మొట్టమొదటిసారి షాంగ్రిలా అనే నగరం గురించి వరి?ంచాడు. ఇది మరీ ప్రాచీనమయిన పుస్తకం కూడా కాదు. 1933 లో వ్రాసిన నవల. టిబెటన్ లామాస్ గురించి రాసిన ఈ కదా షాంగ్రిల నగరంలో జరుగు తుంది. టిబెట్లో ఈపుస్తకం బహుళ ఆదరణ పొందడంతో షాంగ్రిలా అనేది ఒక మిథికల్ టౌన్ గా అవతరించింది. దీనిని ఒక మిధ్య భూతల స్వర్గంగా భావించి ఆ పేరు ప్రపంచ వ్యాప్తమయ్యింది. అమెరికన్ ప్రెసిడెంట్ విశ్రాంతి తీసుకునే ప్రదేశం , ఇప్పుడు క్యాంపు డేవిడ్ గ పిలవబడేది. అప్పట్లో షాంగ్రిలా అని పిలిచేవారట. అయితే రచయత షాంగ్రిలా అని భావించిన ప్రదేశం ఫలానా, ఫలానా అని భావించి అవన్నీ పర్యాటక విశేషాలు అయినా, నిజమయినా షాంగ్రిల మిధ్యానగరమే. శంబాలాకి శాంగ్రిలాకి ఏమిటి సంబంధం? అక్బర్ పాదుషా సమయంలో ఆదర్బారులో అనేక మతాలకు సంబంధించిన వ్యక్తుల చర్చలు జరుగుతూ ఉండేవి. ఆసందరరేలో ఈసంభళ విషయం మొట్టమొదట బయటపడింది. ఆ కధల ఆధారంగా ఒక పాశ్చాత్త మత గురువు ఒక మ్యాప్ తయారు చేసి , మానససరోవరానికి కొద్దీ దూరంలో ఏఈ ప్రాంతాన్ని గుర్తించాడట. ఆంటోనియో అనే ఒక పోర్చుగీసు సాహసి ఆమ్యాప్ ఆధారంగా అష్టకష్టాలు పడి ఆ ప్రదేశానికి వెళ్ళాడట. అతని అనుభవాలను 'డిస్కవరీ అఫ్ టిబెట్' అన్నపృతో ప్రచురించాడు. దీన్ని హిల్టన్ అనుసరించి షాంగ్రిలా అనే మిథ్య నగరాన్ని ఒకటి సృష్టించారని అంటారు. అందువల్ల ఈరెండు మిథ్య నగరాలకు సంబంధం ఏర్పడింది, వీటిమీద చాల వీడియోలు దొరుకుతాయి. ఆసక్తి ఉన్నవారు చూడవచ్చు.

# నువ్వు మాత్రమే చూడు. బంధించబడని ఏకైక పక్షి.



మంత్రాలయం ఏప్రిల్ 12 (పల్లె వెలుగు ప్రతినిధి) అసలు నిజమైన ఆనందం ఎవరిదంటే నీదే కాకి. నువ్వుఎక్కడికైనా వెళ్లవచ్చు, ఎవరికీ దాసుడివి కావు. మన జీవిత సత్యం కాకికి ఒక్కసారిగా నిజం అర్థమైంది! నేను ఇతరులని చూసి అసంతృప్తిగా ఉన్నాను. కానీ వాళు నన్ను చూసి అసలైన సంతోషం నీదే అంటున్నారు! మనజీవితంలో కూడా ఇదే జరుగుతుంది మనకున్నది గుర్తించకుండా, ఇతరుల్ని చూసి అసంతృప్తి చెందుతాం. ప్రతిదీ మెరుగ్గా కనిపిస్తుందే గానీ, దాని వెనక ఉన్న బాధలు మనం చూడం. నిజమైన ఆనందం పోలికలలో కాదు మనకి ఉన్నదాన్ని ఆనందించటంలోనే ఉంది. ఇతరులతో పోల్చుకోవడం అనే వ్యాధి మన ఆనందాన్ని హరించేస్తుంది. మనకున్నది చూసి ఆనందించటం నేర్చుకుంటేనే నిజమైన సంతోషం దొరుకుతుంది.

# ఇంటర్ ఫలితాల్లో నారాయణ రికార్డు

ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థలు రికార్డుల మోత మోగించాయని నారాయణ గ్రూప్ డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. జూనియర్ ఎంపీసీలో స్టేట్ ఫస్ట్ మార్కులు 468తో ఒకరు, 467 మార్కులు ఆపైన 8మంది, 466 మారులు ఆప్కైన 55మంది, 465మార్కులు ఆపైన 293 మంది, 460 మార్కులు ఆపైన 2,761 మంది, జూనియర్ బైపీసీలో నలుగురు 436మార్కులు, 27మంది 435 మార్కులు, సీనియర్ ఇంటర్లో ముగ్గురు 992 మార్కులు, 39 మంది 990 మార్కులు, 93 మంది 989 మార్కులు, 181మంది 988 మార్కులు, 278 మంది 987 మార్కులు సాధించినట్టు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

# ఇంటర్‌లో భారీగా పెరిగిన ఉత్తీర్ణత



ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఈ ఏడాది ఉత్తీర?త శాతం గణనీయంగా పెరిగింది. రెండో సంవత్సరం 83శాతం, మొదటి సంవత్సరం 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర?త సాధించారు. ఈ ఫలితాలను మంత్రి లోకేశ్ శనివారం ఉదయం 11గంటలకు విడుదల చేశారు. గత పదేళ్లలో ఎప్పుడూ లేనివిధంగా అత్యధిక ఉత్తీర?త శాతం ఈ ఏడాదే నమోదైంది. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. రెండు సంవత్సరాల్లోనూ బాలుర కంటే బాలికలే అత్యధికంగా ఉత్తీర?త సాధించి సత్తా చాటుకున్నారు. ద్వితీయ సంవత్సరంలో 80శాతం మంది బాలురు, బాలికలు 84శాతం, ప్రథమ సంవత్సరంలో బాలురు 66శాతం, బాలికలు 75శాతం మంది ఉత్తీరు?లయ్యారు. గ్రూపుల వారీగానూ ఈసారి ఉత్తమ ఫలితాలే వచ్చాయి. జిల్లాల వారీగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 93శాతం ఉత్తీర?తతో కృషా?జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. గుంటూరు (91్స), ఎన్టీఆర్ (89%) జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక మొదటి సంవత్సరం ఫలితాల్లో కూడా తొలి మూడుస్థానాల్లో వరుసగా కృషా?, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలే ఉండటం విశేషం. ఇక సెకండ్ ఇయర్‌లో 73శాతంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, ఫస్ట్ ఇయర్‌లో 54 శాతంతో చిత్తూరు జిల్లా అట్టడుగు స్థానాల్లో నిలిచాయి. ఇంటర్ ఒకేషనల్ ఫస్ట్ ఇయర్‌లో 62శాతం, సెకండ్ ఇయర్‌లో అత్యధికంగా 77శాతం ఉత్తీర?త నమోదైంది. మొత్తంగా అన్ని యాజమాన్యాల కాలేజీల్లోనూ గతేడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర?త శాతం భారీగా పెరిగింది.

**విద్యార్థులకు సీఎం అభినందనలు** ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర?త సాధించిన విద్యార్థులకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గత దశాబ్ద కాలంలో ఉత్తీర?తలో అదుతేమైన మెరుగుదల కనిపించడం ఆనందంగా ఉందన్నారు. తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, కేర్‌టేకర్ సిస్టమ్ వంటి గేమ్ ఛేంజింగ్ సంస్కరణలను విద్యారంగంలో తీసుకురావడం వల్లే విద్యార్థులు అద్భుతాలు ఫలితాలు సాధించారని చంద్రబాబు పేర్కొన్నారు.

**మే 12 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు** ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను మే 12 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు తెలిపింది. అలాగే అవే తేదీల్లో విద్యార్థులు ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు కూడా హాజరుకావచ్చని పేర్కొంది. ఈ నెల 15 నుంచి 22లోగా సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడానికి గడువుగా పేర్కొది. అలాగే ఈ నెల 13 నుంచి 22 వరకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించింది.

**ప్రభుత్వ జూనియర్ కాలేజీల సత్తా** ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు వచ్చాయి. గత దశాబ్దకాలంలో ఎన్నడూలేని విధంగా ఉత్తమ గణాంకాలు నమోదయ్యాయి. ఫస్టియర్ పరీక్షలకు 50,314 మంది హాజరవగా 23,799 మంది(47్స) పాస్ అయ్యారు. అలాగే రెండో సంవత్సరంలో 39,783 మందికి గాను 27,276 మంది(69%) ఉత్తీరు?లయ్యారు. 2014 నుంచి పరిశీలిస్తే ప్రభుత్వ కాలేజీలకు ఇవే అత్యుత్తమ గణాంకాలు. 2024లో ఫస్టియర్‌లో కేవలం 38శాతం మంది, సెకండియర్‌లో 58శాతం మంది మాత్రమే ఉత్తీర?త సాధించారు.

# శ్రీచైతన్య స్టేట్ టాప్ మార్కులు

ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు స్టేట్ టాప్ మార్కులు సాధించారని శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ తెలిపారు. జూనియర్ ఎంపీసీలో బుక్కే యశ్వంత్ నాయక్, ముంద్రు వినూతన స్టేట్ టాప్ మార్కులు 467తోపాటు, 48 మంది 466 ఆపైన, 291 మంది 465 ఆపైన, 2,628 మంది 460 ఆపైన మార్కులు సాధించారని పేర్కొన్నారు. జూనియర్ బైపీసీలో చల్లా లేఖన స్టేట్ ఫస్ట్ మార్కులు 437తోపాటు 16 మంది 436 ఆపైన, 109 మంది 435 ఆపైన, 834 మంది 430 ఆపైన, సీనియర్ ఎంపీసీలో కాంచన మానస, గంగవరం లహరి, కూర్మదాసు శ్రీజ స్టేట్ ఫస్ట్ మార్కులు 992, సీనియర్ బైపీసీలో షేక్ అఫీఫా తబస్సుం స్టేట్ టాప్ మార్కులు 992 సాధించినట్టు తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 992 ఆపైన నలుగురు, 991 ఆపైన 17 మంది, 990 ఆపైన 45 మంది, 985 ఆపైన 625 మంది, 980 ఆపైన 1,800 మంది, 900 ఆపైన 24,331 మంది సాధించినట్టు పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com